# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

*Twenty First day of the First Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 30th June,. 1967

The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

### ORAL ANSWRES TO QUESTIONS

#### MISAPPROPRIATION OF FUNDS BY THE EX-PRESIDENT OF MANDAVALLI PANCHAYAT SAMITHI IN KRISHNA DISTRICT

141—

* 747 Q.—Sri M. Veeraraghava Rao (Prathipadu) :—Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) whether it is a fact that Sri Gudivada Ramachandra Rao, Ex-President of Mandavalli Village Panchayat, Kaikalur taluk, Krishna district has misappropriated the funds of the said Panchayat and that the Assistant Examiner of Local Fund Accounts, Vijayawada has issued surcharge certificates for nearly Rs. 8,000 for the recovery of the said funds; and

(b) if so, the action taken by the Government in the matter?

The Minister for Panchayat Raj (Sri T. Ramaswamy :—(a) No, Sir, but on account of the negligence of Sri Ramachandra Rao, in collecting amounts due to Panchayats the Gram Panchayat Mandavalli sustained loss and the Assistant Examiner of Local Fund Accounts, Vijayawada has so far issued 15 surcharge certificates for an amount of Rs. 6,500.97 against him.

(b) The District Panchayat Officer,Krishna, is taking necessary action for railisation of the surcharged amounts.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :—ఈ సర్చార్జి సర్టిఫికెట్స్ ఇచ్చిన తరువాత వసూలు చేయడానికి ఇప్పుడున్న ప్రొసీజర్ ప్రకారం చాలా కష్టంగా వుంది. కోర్టులో దావాలు వేసే పరిస్థితులూ వున్నాయి. కనుక ఆ ప్రొసీజర్ మార్చి ఈ.పి.గా మార్చి వసూలు చేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

శ్రీ టి. రామస్వామి :—గౌరవ సభ్యులు చెప్పింది నిజమే. ఇప్పుడున్న యాక్టు ప్రకారం ఈ.పి.గా అమలు జరపటానికి వీలులేదు. కోర్టులో దావా వేయాలి.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) :—పంచాయితీ అధ్యక్షులు వసూలు చేయాలంటే చాలా ఇబ్బంది వుంది. ఈ రభస లేకుండా మన రాష్ట్రంలో ఎక్కువగా వున్న వి.ఎల్. డబ్లియూస్‌ను ఈ వోస్‌గా చేస్తే పని లేనివారికి పని చూపినట్లు అవుతుంది, పంచాయితి అధ్యక్షులకు సర్‌చార్జి లేకుండా చేసినట్లు అవుతుంది కనుక ప్రభుత్వం అలా చేయడానికి ఆలోచిస్తుందా ?

శ్రీ టి. రామస్వామి :—ఆ ఆలోచన ప్రభుత్వానికి వుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు మనకు ఎసిస్టెన్స్ ఇస్తే 50 పర్సంటు వస్తుంది. కాని వారు తరువాత చెబుతామన్నారు. వారి శాంక్షన్ వచ్చిన తరువాత చూస్తాము.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :—ఈ సందర్భంలో గవర్నమెంటు యాక్షన్ తీసుకొంటుందని మంత్రిగారు చెప్పారు. ఎప్పుడు యాక్షన్ తీసుకోవాలని నిర్ణయం తీసుకొన్నారు ? ఇప్పుడది ఏ దశలో వున్నదో చెప్పగలరా ?

శ్రీ టి. రామస్వామి :—కృష్ణాజిల్లా కలెక్టరుకు త్వరగా యాక్షన్ తీసుకోమని మేము వ్రాశాము. వారు దానికి డి. పి. ం. కృష్ణాను వారి ఇంటికి పంపి మూవబుల్స్‌ను ఎటాచ్ చేయడానికి ప్రయత్నిస్తామని లేకపోతే దావా వేస్తామని చెప్పారు.

Sri G. Sivayya (Puttur) :—Will the Government director the village officers to collect all the arrears of Panchayat revenues to avoid surcharges etc., as a policy ?

శ్రీ టి. రామస్వామి :—అటువంటి ఆలోచన ఇప్పుడు లేదు. పంచాయితీ బోర్డులే కలెక్టు చేయాలి.

శ్రీ బి. నిరంజనరావు :—ఇప్పుడున్న ప్రొసీజర్ ప్రకారం ఇబ్బంది కలుగుతున్నది కనుక చట్టమును సవరించటానికి ఆలోచిస్తారా ?

శ్రీ టి. రామస్వామి :—యాక్టు ఎమెండ్ చేయాలి; వారు చెప్పిన సజెషన్ ప్రకారం చేయాలంటే, ఇప్పుడున్న యాక్టు ప్రకారం దానిని ఎగ్జిక్యూట్ చేయటానికి అవకాశం లేదు. యాక్టు ఎమెండ్ చేయడానికి ఆలోచిస్తున్నాము.

శ్రీ ఎ. వాసుదేవరావు (హుజూర్‌నగర్) :—తెలంగాణా ప్రాంతంలో చాలా మంది సర్‌పంచ్‌లు చదువురానివారు వున్నారు. వారిని గైడ్ చేయడానికి ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ లేరు. ఆ కారణంగా ఎక్కడైనా మిస్‌ఎప్రొప్రియేషన్ జరిగితే తీర్మానం లేకుండా అధికారులు హెరాస్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్, పంచాయితీ డివిజనల్ ఆఫీసర్స్ వారిని కరెక్టు మార్గంలో పెట్టి రెక్టిఫై చేయటానికి ప్రభుత్వం ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తుందా ?

శ్రీ టి. రామస్వామి :—అవసరం అయినచోట్ల సలహాలు ఇస్తూవుంటారు. వారు కలెక్టు చేయకుండా విడిచిపెట్టినందువల్ల వచ్చిన నష్టాన్ని సర్చార్జి చేశారు.

శ్రీ జి. తిమ్మారెడ్డి (ఆళ్ళగడ్డ) :—సమితులలో వి.ఎల్. డబ్లియుస్‌కు పని లేదని బి.డి.వొ. రిపోర్టు చేశారు. పది పర్యంటు కట్‌లో మాత్రం వారి విషయం పెండింగ్‌రో వుంచారు. ఒక ప్రక్క బి.డి.వొ. అవసరం లేదని వ్రాస్తే ప్రభుత్వం పెండింగ్‌లో వుంచడం మంచిది కాదు కనుక వారిని తగ్గించడానికి ఆలోచిస్తారా ?

శ్రీ టి. రామస్వామి :—ఏ బి.డి.వొ. కూడ అటువంటి రిపోర్టు ఇచ్చినట్లు నా దృష్టికి రాలేదు. వి.ఎల్. డబ్లియూస్‌కు పని వుందనే ప్రభుత్వ ఉద్దేశం.

శ్రీ జి. సి. వెంకన్న :—విలేజ్ ఆఫీసర్స్‌కు ప్రస్తుత చట్టం ప్రకారం వసూలు చేసే అధికారం వుంది. అయినా వారు ఒప్పుకోవడం లేదు కనుక విలేజ్ ఆఫీసర్స్ కంపల్సరిగా వసూలు చేయాలనే పద్ధతి ప్రవేశపెడుతారా ? పంచాయితీలపై ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌కు ఇంతవరకు ఇన్స్‌పెక్షన్ అథారిటీగా వుండేవారు. పంచాయితి సమితులు వచ్చాయి. వారికి ప్రమోషన్ సమితుల ఇన్స్‌పెక్షన్ బాధ్యత, కలెక్షన్ బాధ్యత రెండూ అప్పగిస్తే వసూలు చేయటానికి అవకాశం వుంటుంది కాబట్టి అలా చేస్తారా ?

శ్రీ టి. రామస్వామి :—30, 40 గ్రామాలకు సంబంధించిన ఎక్స్‌టెన్షన్ ఆఫీసరుపై కలెక్షన్ బాధ్యత పెట్టడం సాధ్యమైన విషయం కాదు.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :—డివిజినల్ పంచాయితీ ఆఫీసర్స్ 15 రోజుల కొకమాటు ఎక్కడెక్కడ మిస్‌ఎప్రొప్రియేషన్ జరిగిందో లెక్కలు చూడాలని ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తారా ?

శ్రీ టి. రామస్వామి :—డిస్ట్రిక్ట్ పంచాయితి ఆఫీసర్, డివిజినల్ పంచాయితి ఆఫీసర్‌లపై తనిఖీ చేయవలసిన బాధ్యత వుంది. కాని 15 రోజుల కొకసారి చేయడం సాధ్యం కాదనుకొంటాను.

ఒక గౌ. సభ్యుడు :—సర్చార్జి వసూలు కానప్పుడు గ్రామాధికారులకు సహాయ పడాలని ఉత్తర్వు జారి చేస్తారా ?

శ్రీ టి. రామస్వామి :—పంచాయితీ బోర్డులకు రావలసిన డబ్బు వసూలు చేసే బాధ్యత పంచాయితీ బోర్డు అధ్యక్షుల మీద వుంది. వారిపై వీరిపై కలిపి పెట్టడం మంచి పద్ధతి కాదు.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) :—ఆడిట్ సందర్భంలో మాజీ సర్‌పంచ్‌లు రికార్డులు ఇవ్వకపోవడం వల్ల వారు సరిగా సమాధానం చెప్పలేదనే ఉద్దేశంలో సర్చార్జి సర్టిఫికెట్స్ వస్తున్నాయి, కనుక రికార్డులు తప్పకుండా పరిశీలన చేయటానికి ప్రభుత్వం ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తుందా? రికార్డ్సు పరిశీలించేంతవరకు సర్చార్జి సర్టిఫికెట్ అమలు జరుగకుండా చూస్తారా ?

శ్రీ టి. రామస్వామి :—ఈ సర్చార్జి విషయంలో మాకు రికార్డు చూపించాలని ఎక్స్‌ప్రెసిడెంట్ ఈ కలెక్టరు ఆర్డరు వేయడం జరిగింది. రికార్డు చూపించిన తరువాత అతను ఎక్స్‌ప్లెనేషన్ ఇచ్చిన తరువాత దానిని డిసిమిస్ చేయడం జరిగింది.

శ్రీ ఎమ్. వీరరాఘవరావు :—కృష్ణాజిల్లా కలెక్టరుకు వ్రాయవచ్చు. కాని ఆ ప్రెసిడెంటు మంత్రిగారిని కలుసుకొని ఇన్‌ఫ్లూయన్స్ చేస్తే లోపాయికారీ సలహాలు ఇవ్వడం జరిగిందా ?

శ్రీ టి. రామస్వామి :—ప్రభుత్వం ఆర్డర్ ఇచ్చినప్పుడు ఆర్డరే వుంటుంది కాని లోపాయికారీ సలహాలు ఇవ్వడం జరగదు.

శ్రీ బి. హెచ్. విజయకుమారరాజు (భీమవరం) :—డిస్ట్రిక్ట్ పంచాయితీ ఆఫీసర్స్, డివిజినల్ పంచాయితీ ఆఫీసర్స్‌కు ఇన్‌స్పెక్షన్‌కు వెళ్లినప్పుడు లంచాలు పోగుచేసుకొంటున్నారు తప్ప అక్కడ నిజంగా ఇన్‌స్పెక్షన్ జరగడం లేదు. నేను అది రుజువు కూడ చేయగలను. రుజువు చేయలేకపోతే రాజీనామా ఇస్తాను. 90 పర్శంటు మిస్‌ఎప్రొప్రియేషన్ కేసెస్ వుంటున్నాయి. అయినా ఎలాటి యాక్షన్ తీసుకోవడం లేదు.

శ్రీ టి. రామస్వామి :—మా దృష్టికి తీసుకువస్తే యాక్షన్ తీసుకొంటాము.

మిస్టర్ స్పీకర్ :—రుజువు కాకపోయినా మీరు రాజీనామా ఇవ్వవలసిన పని లేదు. (నవ్వు).

శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు):— Extension Officers జీతాలు తీసుకుంటున్నారు. బాధ్యతలు తక్కువగా ఉంటున్నాయి. అందుచేత ఈ surcharge వసూలుచేస్తే బాధ్యత పంచాయతీ ప్రెసిడెంట్ల నుంచి తీసివేసి, పంచాయతీ ఆఫీసర్లకు అప్పగిస్తారా?

శ్రీ టి. రామస్వామి:—30, 40 పంచాయతీలు ఉంటాయి అందుచేత ఈ వసూళ్లు చేయుట కష్టం.

TEACHERS' TRANNSFER

142—

* 577 Q.—Sarvasri S. Jaganadham (Narasannapeta), Dh. Narasimham (Udayagiri) K. Govinda Rao (Anakapalli) :—Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) whether it is a fact that the transfer power of the Chairmen, Zilla Parishads in respect of teachers working in schools under their management have been removed and the Secretaries of Zilla Parishads have been given more powers;

(b) if so, the reasons therefor ; and

(c) whether the Deputy Secretary (Education) has to be consulted in the matter of such transfers ?

Sri T. Ramaswamy :—(a) Yes, Sir.

(b) The Estimates Committee recommended that the powers to transfer teachers be transferred to the executive authorities of the local bodies, viz., the Block Development Officers and the Secretaries of Zilla Parishads. The Government accepted the recomendation of the Estimates Committee and issued orders in G. O. Ms. No. 24, Panchayati Raj, dated 7-1-1967.

(c) The Secretary, Zilla Parishad has to cousult the Deputy Secretary (Education) in the Zilla Farishad in the matters relating to transfers of teachers from one Panchayat Samithi to another within the district, only when the transfers are not mutual transfers.

Where both the teachers actually agree in writing, the Block Development Officer can transfer in consultation with the Block Development Officer coencerned where the teacher is proposed to be transferred.

శ్రీ యస్. జగన్నాథం:—మరల ఈ మధ్య పత్రికలలో వార్తలు వచ్చాయి. చైర్మన్లకే ఆ అధికారాలు యిచ్చినట్లుగా, దానికి కారణాలు మంత్రిగారు తెలవిస్తారా?

శ్రీ టి. రామస్వామి:—మొదట G. O. issue చేయడం జరిగింది. 6-5-67 మరియు 7-5-67 తేదీలలో జిల్లా పరిషత్తుల చైర్మన్ల సమావేశం జరిగింది. అందులో ఏకగ్రీవంగా ఈ transfers అధికారాలు chairman లకే యివ్వాలని తీర్మానించడం జరిగింది. ప్రభుత్వం దానికి అంగీకరించింది.

Sri G. Sivayya:—What is the principle governing the transfer of teachers?

శ్రీ టి. రామస్వామి:—పాలసీ ఏమీలేదు.

Sri G. Sivayya:—Has the Government laid down any principles and basis on which the teachers can be transferred?

శ్రీ టి. రామస్వామి:—సాధారణంగా సంవత్సరం మధ్యలో transfer చేయకూడదు. మూడు సంవత్సరాలకు ఒకసారి transfer చేస్తూ ఉంటారు. ఏదైనా administrative grounds ఉన్నట్లయితే, ఈ లోపుగానే చేయడం జరుగుతుంది.

శ్రీ ఎ. మాధవరావు:—జిల్లా పరిషత్తులలో రెండు వర్గాలు ఉన్నాయి. చైర్మన్లకు అధికారాలు యిచ్చినట్లయితే రెండవ వర్గంవారిని అదే పని transfers చేయడం జరుగుతోంది. మూడు నెలలకు ఒకసారి transfers చేయడం జరుగుతోంది. దీని గురించి మంత్రిగారు ఆలోచిస్తారా?

శ్రీ టి. రామస్వామి:—ఇదివరలో ఆరు సంవత్సరాలు అట్టి అధికారాలను చెలాయించారు. అప్పుడు ఏమీ పెద్దగా లోపాలు ఏమి జరగలేదు.

ఒక గౌరవ సభ్యుడు:—మూడు సంవత్సరాల లోపలే transfer చేయకూడదని ఉన్నప్పటికిని, పిల్లల చదువుకు అంతరాయం కలిగేటట్లు transfers జరుగుతున్నాయి. భార్యను ఒకచోట, భర్తను మరొకచోట transfer చేస్తున్నారు. దీని గురించి instructions యిస్తారా?

శ్రీ టి. రామస్వామి;—పదే పదే instructions యివ్వడం జరిగింది.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూరు):—ఎన్నికలముందు పంచాయతీ సమితులలోను, జిల్లా పరిషత్తులలోను ఎక్కువగా transfers జరిగినవి. వీరికి T. A లు చాలా అయినవి. పొదుపు దృష్ట్యాకూడ అదిమంచిదికాదు. Willingness యిచ్చిన వారినే transfer చేసేటట్లు చూస్తారా?

శ్రీ టి. రామస్వామి:— రెండుమూడు కేసులు మా దృష్టికి వచ్చినవి. వాటిని అబయెన్సులో పెట్టడం జరిగింది.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం):—టీచర్సు దగ్గర బహుమతులు పొంది ఈ B. D. O లు, పంచాయతీ సమితి అధ్యక్షులు వారిని transfer చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. వాటిపై ఎట్టి చర్య తీసుకొంటున్నారు.

శ్రీ టి. రామస్వామి:— బహుమతులు అంటే లంచం క్రిందకు వస్తుంది. అది offence.

డాక్టర్ టి. యస్. మూర్తి (వరంగల్లు):—అరు సంవత్సరాలు పదవులు అధికారాలు చెలాయించారు. ఏవిధమైన లోపాలు జరుగలేదు అన్నారు. అటువంటప్పుడు శక్రటరీస్‌కు అప్పగించాలనే అభిప్రాయం ఎందుకు వచ్చింది?

శ్రీ టి. రామస్వామి:—ఏమీ జరగలేదని కాదు. పెద్ద ప్రమాదాలు జరుగలేదు. జిల్లా పరిషత్తు అధ్యక్షుల సమావేశంలో చేసిన నిర్ణయం ప్రకారమే వారికి తిరిగి అధికారాలు యివ్వడం జరుగుతోంది.

ఒక గౌరవ సభ్యుడు;— టీచర్సును బదిలీచేసే అధికారాలు పంచాయతీ సమితి అధ్యక్షులకు యిస్తారా?

శ్రీ టి. రామస్వామి:— లేదు.

ఒక గౌరవ సభ్యుడు:— పంచాయతీసమితి అధ్యక్షులకు అధికారం యివ్వము అని అంటున్నారు. జిల్లాపరిషత్తు అధ్యక్షులంటే మీకు భయమా? సమితి అధ్యక్షులంటే భయము లేదా?

శ్రీ టి. రామస్వామి:— భయము లేదు. ఇప్పుడు B. D. O. లే చేస్తున్నారు.

శ్రీ జి.సి. వెంకన్న:— ఇప్పుడుSecrataryకు అధికారాలు యిచ్చినా, B.D.O లకు అధికారాలు యిచ్చినా, Chairman గారు చెప్పినట్లే చేస్తున్నారు, కాబట్టి ఇంటర్‌ఫియరెన్సు లేకుండా జరిగేటట్లు ప్రభుత్వం ఏమైనా చేస్తుందా? అట్లు చేయడానికి ప్రభుత్వానికి అధికారం ఉందా?

శ్రీ టి. రామస్వామి:— ప్రభుత్వానికి అధికారం ఉంది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల): — తిరిగి అధికారాలు పరిషత్తు అధ్యక్షులకు యిస్తున్నారు. Estimates Committee reports వచ్చిన తరువాత ప్రభుత్వ విధానం మార్చుకోవడానికి కారణం ఏమిటి?

శ్రీ టి. రామస్వామి:— పంచయతీరాజ్ పంక్షనరీస్ కాన్ఫరెన్సు జరిగింది. జిల్లాపరిషత్తు అధ్యక్షులు, సర్‌పంచులు కొందరు కలెక్టర్లతో ఆ కాన్ఫరెన్సు జరిగింది. ఆ సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయం చేయడం జరిగింది. దానినే అమలు పరచాము.

శ్రీ ఆర్. బుచ్చిరామశేషయ్య శ్రేష్టి (జగ్గయ్యపేట):— అధ్యక్షా: పంచాయతీ సమితులలో B.D.O.లకు ట్రాన్సఫరు చేసేఅధికారాలువున్నాయని చెప్పారు మంత్రిగారు.

ఈ అధికారం సమితి ప్రెసిడెంటుగారికి B.D.O. ల కంటే విద్యాశాఖా అధికారులకు ఈ transfer అధికారం యిచ్చే విషయాన్ని గురించి ఆలోచిస్తారా?

శ్రీ టి. రామస్వామి:— ఇటువంటి ఆలోచన ఏమీ లేదండీ.

శ్రీ వై. వెంకటరావు:—అధ్యక్షా: పంచాయితీ సమితిక్రింద teachers చాలామంది ఏ గ్రామవాసులు ఆ గ్రామంలో వుంటున్నారు. 7, 8, 10 సంవత్సరాలుకూడా పని చేస్తున్నవారున్నారు. వారు రాజకీయాలలో పాల్గొని అధికారపక్షంవైపు మొగ్గు చూపుతున్నారు. 7, 8 సంవత్సరాలు వుంచడానికి G. O. ఉందా అని అడుగుతున్నాను?

శ్రీ టి. రామస్వామి:— ఇన్ని సంవత్సరాలకు transfer చెయ్యాలని ఎక్కడా లేదు. 3 సంవత్సరాల లోపున చెయ్యకూడదు అని prohibition వుంది. రాజకీయాలలో పాల్గొంటే తప్పక transfer చేస్తారు.

శ్రీ జి. తిమ్మారెడ్డి:— పంచాయితీరాజ్ conference జరిగిందని చెప్పారు. పరిషత్ Chairman సమితి Presidents, Collectors meeting లో 10% cut అని, సమితులలో యిష్టంవచ్చిన Department లో యిష్టంవచ్చినట్లు తీసివేస్తున్నారు. అది లేకుండా ఒక patternలో తీసివెయ్యాలనే తీర్మానాలు జరిగినాయా? ఒక సమితిలో ఆయాలను, ఒక సమితిలో Health visitors, మరొక సమితిలో Maternity Assistants ను తీసివేస్తున్నారు. ఇంకొక సమితిలో Managers ను తీసివేస్తున్నారు. వీటివల్ల కొన్ని చిక్కులు ఏర్పడుతున్నాయి. ఒక pattern పైన ఏ Department తీసివేస్తుందని instructions యివ్వడంగానీ, తీర్మానం చెయ్యడంగాని జరిగిందా అని అడుగుతున్నాను?

శ్రీ టి. రామస్వామి:— ఈ ప్రశ్నకు దీనికి సంబంధం లేదు అధ్యక్షా.

శ్రీ సి. జగన్నాధరావు:— (నర్సాపూర్) అధ్యక్షా. B.D.O. కు పంచాయితీ సమితి అధ్యక్షులకు ఏవో కారణాలు చూపుతూ వినలేదనో, Lady teachers ను transfer చెయ్యడానికి ప్రయత్నిస్తారు. ఆ విధంగా lady teacher ను ఒకసారి appoint చేసిన తరువాత వారి request లేనిదే transfer చెయ్యకుండా చేస్తారా? Wife and husband ఒకేదగ్గర పనిచేసిన తరువాత వారినికూడా separate చేస్తున్నారు. అలాగ జరుగకుండా చెయ్యడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

శ్రీ టి. రామస్వామి:— సాధారణంగా భార్యా భర్తను ఒకేచోట వుంచమని గవర్నమెంటు instructions యివ్వడం జరిగింది. ఏదైనా instance వుంటే మా దృష్టికి తెస్తే తగు చర్యలు తీసుకుంటాం.

శ్రీ సి. మల్లిఖార్జునరావు:—(ఎల్లవరం) V L Ws కు Mrs. వున్నప్పుడు V L W ఒక బ్లాకులోను ఆMrs. కు మరొక Block లోను పని చేస్తున్నారు. పంచాయితీ విధానంలో ఆ Mrs. ను తీసుకవచ్చి V.L.Ws area లో వెయ్యడానికి అవకాశాన్ని ఏర్పాటు చేస్తారా?

శ్రీ టి. రామస్వామి:—అటువంటి petition పెట్టుకుంటే భార్యాభర్తలను ఒకే చోట వెయ్యడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ ఆర్. మహానంద:— నేను 8 సంవత్సరాలు సమితి president గా చేశాను నా అనుభవంలో చెపుతాను. Panchayat Board President interference వల్ల teachers transfers ఎక్కువగా జరుగుతున్నాయి. కాబట్టి పంచాయితీ సమితులు గానీ, జిల్లాపరిషత్తులుగానీ Teachers 3 సంవత్సరాల లోపల transfer చెయ్య కూడదని, చేసేటప్పుడు D E O సలహాలు పాటించాలనే విషయాన్ని గురించి ప్రభుత్వం ఉత్తర్వులు ఇస్తుందా?

శ్రీ టి. రామస్వామి:— ఉత్తర్వులు ఉన్నాయి. 3 సంవత్సరాలలోపల సాధారణంగా transfer చెయ్యకూడదని ఉత్తర్వులు ఉన్నాయి. D·E·O· ను consult చెయ్యాలనిలేదు.

Sri P. Rajagopala Reddy (Lakkireddipalli):—Most of the teachers are interfering in the elections, and this fact has been brought to the notice of the hon. Minister Will the Government see that persons in one taluk are kept in another taluk so that all these things could be avoided?

శ్రీ టి. రామస్వామి: — అటువంటి ఆలోచన ఇప్పుడు ప్రభుత్వానికి లేదు. ఒక తాలూకానుంచి యింకొకతాలూకాకు transfer విషయం.

శ్రీ ఎం. వీరరాఘవరావు:—అధ్యక్షా! పంచాయతీరాజ్ మంత్రిగారు politics లో interfere అయిన teachers ను transfer ఎప్పుడైనా చెయ్యడానికి వీలువుంటుందని సంవత్సరంలోగాగానీ, 3 సంవత్సరాలలోపుగాని teachers ఒకేచోటు వుంచాలని, transfer చేయడానికి వీలులేదని సలహాయిచ్చారా? ఈ మంత్రిగారు తూర్పుగోదావరిజిల్లా పరిషత్తు యాజమాన్యంలోవున్న కిర్లంపూడి High School లో వున్న గత 7 మాసాల క్రితం ట్రాన్సుఫర్ అయిన Head Master ను May నెలాఖరులో political agitator అని వారిమీద పెట్టి transfer చేశారు. యితర teachers ను transfer చేశారు. దీన్నిగురించి ఆలోచిస్తారా?

శ్రీ ఆర్. మహానంద:—3 సంవత్సరాలలోపల చెయ్యకూడదు అన్నారుగాని, అట్లాచెయ్యడానికి వీలులేదని ఖచ్చితంగా వుత్తర్వులు పంపిస్తారా? D.E.O. గారి కలవులేనిదే?

శ్రీ టి. రామస్వామి:—చెయ్యకూడదు అని ఉత్తర్వులు పంపించడానికి అవకాశంలేదు. Administrative grounds మీదకూడా transfer చెయ్యాలి.

శ్రీ పి. వెంగయ్య (మార్కాపూరు):—అధికారవికేంద్రీకరణ సిద్ధాంతంమీద సమితులు, పరిషత్తులు ఏర్పడ్డాయి. అధికారాలు సమితి అధ్యక్షులకు జిల్లాపరిషత్తు Chairman కు యిచ్చారు. ఇప్పుడు వాటిని మళ్ళీ తిరిగి B.D.O. లకు, Secretary కి Dy. Secretary కి యిస్తే మొదట ఏసిద్ధాంతంపైన ఏర్పడ్డాయో దానికి వ్యతిరేకంగా జరిగినట్లు అవుతుంది కాబట్టి G.O. 24 ను cancel చెయ్యడానికి యధాతథంగా

పంచాయతీ సమితులకు పరిషత్తుల Chairmen కు అధికారాలు వుంచడానికి ప్రభుత్వం పూనుకుంటుందా? ఎంతత్వరలో G.O. cancel చేస్తారు?

శ్రీ టి. రామస్వామి:—ఆ నిర్ణయం తీసుకున్నాం. త్వరలో ఆ G.O. ను cancel చేస్తాం.

శ్రీ బి. హెచ్. విజయకుమారరాజు:—అధ్యక్షా! నేను గతంలో సమితి President గా వున్నాను. బాధలు నాకు చాలాతెలుసును. సమితి President గా సమితికి transfer అధికారాలు ఉండాలి. జిల్లాపరిషత్తు అధ్యక్షులు transfer చెయ్యాలన్నప్పుడు జిల్లాపరిషత్తు members వత్తిడిచెయ్యడం జరుగుతుంది. సమితి president కోసం తానుకూడా సమితినుంచి సమితికి transfer చెయ్యడం జరుగుతుంది. ఈ పరిస్థితులలో Secretary కి అధికారాలుఉంటే ఎన్ని transfers జరిగాయి. గతంలో Chairman కి ఉన్నప్పుడు ఎన్ని transfers జరిగాయి అనేది statistics తీసుకుని ఉపాధ్యాయులు transfers ను Secretary చేసేటప్పుడు ఉన్నటువంటి protection non-official చేసేటప్పుడు ఉందా లేదా అనేటటువంటి విషయాలు జాగ్రత్తగా ఆలోచించి కష్టసుఖాలు దృష్టిలోపెట్టుకొని అటువంటివి Secretary కి B.D.O. లకు ఉండటం సబబుఅనే నాభావం. దీన్ని మంత్రిగారు పునః పరిశీలిస్తారని కోరుతున్నాను.

శ్రీ టి. రామస్వామి:—వారు కోరుతున్నారండి.

మిస్టర్ స్పీకర్:—ఏదోకోరుతున్నారు. ఈవిషయాన్ని consider చేస్తానని చెప్పండి. తప్పకుండా ఆలోచిస్తానని చెప్పండి. అయిపోతుంది.

శ్రీ జి. వి. చంద్రశేఖరరెడ్డి (పైలేరు):—అధ్యక్షా! ఇదివరకు మంత్రిగారు ఒక విషయం చెప్పారు. జిల్లాపరిషత్తు Chairman లకు మాత్రం అధికారాలు యివ్వబడుతున్నాయని, పంచాయతీసమితి అధ్యక్షులకు లేవని. దానికి కారణంఏమిటి? కేవలం జిల్లాపరిషత్తులకు అధికారాలు యివ్వడం పంచాయితీసమితులకు యివ్వకపోవ డానికి కారణం ఏమిటి?

శ్రీ టి. రామస్వామి:—పంచాయితీసమితులకు యిదివరకుకూడా transfer అధికారాలు లేవండి. B.D.O. ల చేతులలో ఉన్నాయండి. జిల్లాపరిషత్తు Chairman కి ఉండేవండి. ఈ మధ్య మొన్న జనవరిలో వాటిని Secretary కి transfer చెయ్యడం జరిగింది. అది మార్పుచేస్తున్నాం.

శ్రీ కె. అంజనరెడ్డి:—అధ్యక్షా! transfer అనేటటువంటిది సంవత్సరం ప్రారంభంలో జరిగితే సబబుగా ఉంటుంది. అట్లాకాకుండా సంవత్సరం మధ్యను, పరీక్షల జరిపేటటువంటి కాలములోనుకూడా transfers జరుగుతున్నాయి. ఆరకంగా జరిగినదానివల్ల విద్యార్థాయి పడిపోవడానికి, సైకాలజీ అర్థంచేసుకొని పరీక్షలు నిర్వహించడానికి అవకాశాలు లేకుండా పోతోంది. ఆ విధంగా జరుగుతున్నటువంటి విషయాలు సమితులలో చాలావున్నాయి. వాటిపైన చర్య తీసుకుంటారా?

విద్యాశాఖ మంత్రి (శ్రీ టి. వి. రాఘవులు):—ఖచ్చితమైన instructions యివ్వడం జరిగింది. B.D.O. లందరికీ సంవత్సరం మధ్యన transfer చెయ్యకూడ దని, శలవులలోనే చెయ్యాలని instructions యివ్వడం జరిగింది.

Srimati B. Jayaprada (Vinukonda):—There is a G.O. dated 7-1-1967 that a Samithi President cannot transfer beyond the Samithi limit. But there is an instance On 30-3-1967 where a teacher was transferred beyond the Samithi limit to another Samithi. The teacher represented to me and I approached the Secretary and asked for reasons for this. What is the protection for such teachers when there is no guarantee that they will be retained there even inspite of the G. O. Sir.

శ్రీ టి. రామస్వామి:—G.O. కు వ్యతిరేకంగా transfer చేస్తే అది తప్పు. నాకు తెలియపరిస్తే విచారించి cancel చేస్తామండి.

శ్రీ వై. వెంకటరావు:—అధ్యక్షా, సమితుల్లో teachers pay లో నుంచి 5, 10 రూపాయల deduct చేస్తున్నారు, సమితి Presidents అవసరమైనప్పుడల్లా వారికి వచ్చేజీతాలే తక్కువ. ప్రతినెల యేదో cut చేస్తున్నారు. అటువంటి సమితులు చాలా ఉన్నాయి. ఆ విషయం మీదృష్టికి వచ్చిందా? ఏచర్యలు తీసుకున్నారు.

శ్రీ టి. రామస్వామి:—మాదృష్టికి రాలేదండి.

శ్రీ పి. గున్నయ్య:—పొదుపు సందర్భంలో జిల్లాలవారిగా 1, 2 సమితులు తగ్గిస్తామంటున్నారు అది నిజమేనా?

శ్రీ టి. రామస్వామి:—అటువంటిది ఏమీలేదండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):—G.O. యిచ్చిన తరువాత పాతతారీఖులువేసి సమితి ప్రెసిడెంట్లు transfer చేశారు. అది గవర్నమెంటు చేటీసుకు, జిల్లాపరిషత్తు notice కు తీసుకువచ్చారు. కాని అమలుజరుగుతున్నాయి. అంతకుముందే చేసామంటున్నారు. అవి ఏమైనా విచారణ చేసారా?

శ్రీ టి. రామస్వామి:—అటువంటి cases మీదృష్టికి తెస్తే తప్పకుండా విచారణ చేస్తామండి.

శ్రీ టి. రామారావు (చీపురుపల్లి):—ఈ గ్రామ సేవకుల సిబ్బంది మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా అనవసరం అని నా అభిప్రాయం. Biggest State అయిన U.P. లోనే ఈ సిబ్బందిని విలిపివేసినట్లు మొన్న మొన్ననే papersలో వచ్చింది. మన ప్రభుత్వంకూడా అటువంటి ఆలోచన చేస్తుందా?

శ్రీ టి. రామస్వామి:—అటువంటి ఆలోచనలేదండి. వాళ్ళకుకూడా పనులు వున్నాయి.

శ్రీ పి. వి. కె. రావు:—అధ్యక్షా, Teachers transfers విషయంలో చాలా అక్రమాలు, పక్షపాతదృష్టి ప్రదర్శితం అవుతున్నదని లోకవిదితమైన విషయం. అందువల్ల ఒక Evaluation Committee ని వేసి ఆ సమితిల్లో ఎక్కడెక్కడ అక్రమాలు జరుగుతున్నవో పరిశోధించి కొన్నినిర్ణయాలు, నియమాలు గవర్నమెంటు చేస్తుందా?

శ్రీ టి. రామస్వామి:—Evaluation Committee అవసరం అని నాకు తోచడం లేదు.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు (విజయవాడ—ఈస్ట్) :—పిచ్చిక మీద బ్రహ్మ అస్త్రంలాగ తాలూకా Boards కాలంనుంచి teachers transfer దీర్ఘ వ్యాధి సమస్య అయిపోయింది. శెలవలకాలంలో తప్పితే middle of the term లో transfer చేయకూడదని చెప్పారు. అది యదార్థమేగాని, ఆచరణలో చాలా చోట్ల ఉల్లంఘిస్తున్నారు. దీనికి యేదైనా penal provision తయారుచేసి Middle of the term లో other than extraordinary reasons-transfer చేస్తే ఆ ఖర్చులన్నీ వారికి surcharge చేసి అలా issue చేసియైనా దీనిని present చేయడానికి మంత్రిగారు ఆలోచిస్తారా ?

శ్రీ టి. రామస్వామి :—ఆలోచిస్తామండి.

ఒక గౌరవ సభ్యుడు:—పొదుపు క్రింద ఈ సమితుల్లో E.O s Education ను తీసివేసారు. ఉపాధ్యాయుల జీతాలు, leave salary విషయాలుచూడడానికి యిప్పుడు ఎవరులేరు దానిగురించి మరల ప్రభుత్వం E. O. Eduction యేర్పాటుచేసే ఆలోచన చేస్తారా ?

శ్రీ టి. రామస్వామి :—E. O. s Eduction ను మరల తీసుకుంటున్నామండి.

శ్రీ టి. సి. రాజన్ (పలమనేరు):—ఈ సమితిల్లో, జిల్లా పరిషత్తుల్లో పగతీర్చుకొనడానికి teachers ను transfer చేయడం జరుగుతున్నది. అది Education depatment కు సంబంధించినది కాబట్టి teachers యొక్క transfers D. E. O s చూచేట్లు ఉత్తర్వులు జారీచేస్తే బాగుంటుంది కనుక అది ఆలోచిస్తారా ?

శ్రీ టి. రామస్వామి :— Transfers చేయకూడదని order Pass చేయడం సమంజసం కాదు. కాని దానిని తగ్గించడానికి. బాధకలగకుండా చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. మునుస్వామి (సత్యవీడు):—ఈ teachers విషయం transfers విషయం వారి బాగోగులనుచూసే అధికారం D. E. O. కు యివ్వకపోవడం ప్రభుత్వానికిగల నిర్బంధం ఏమిటండి ?

శ్రీ టి. రామస్వామి :—వారు చేయరని నమ్మకం ఏమిటండి ?

శ్రీ కె. మునుస్వామి :—పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు రాజకీయాలకు సంబంధంవుంది. ప్రతి సమితిలోను, జిల్లా పరిషత్తులోను రెండు పార్టీలు వుంటాయి. సమితులోవుండే teachers సమితి President రాజకీయాలకు అనుగుణంగా వుంటేనే అతనికి బ్రతుకు జిల్లా పరిషత్తుల్లోకూడా అంతే. నెల్లూరు జిల్లాలో దర్శితాలూకాలోవున్న 20, 30 మంది teachers ను, మద్రాసు border లో వున్న సూళూరుపేటకు transfer చేయడంవల్ల 5 సంవత్సరాలనుంచి వా నా అవస్థలు పడుతున్నారు. ఎంత represent చేసినా న్యాయం జరగడంలేదు. Education Department వున్నది. Gazetted Officers వున్నారు, Inspectors వున్నారు. అలాంటప్పుడు వారి బాగోగులను చూడడానికి department కు వారి administration ను attach చేయడానికి అభ్యంతరం ఏమిటి ?

మిస్టర్ స్పీకర్ :—వారు స్వానుభవం మీద చెబుతున్నారు. Personal experience.

శ్రీ టి. రామస్వామి :—అటువంటివి మా దృష్టికి తీసుకువస్తే తప్పక విచారిస్తామండి. B. D. O. కూడా ఉద్యోగస్తుడే.

శ్రీ టి. నాగిరెడ్డి (అనంతపురం) :—దృష్టికితెచ్చినాఎవరు తీసుకోవడం జరగలేదని వారి బాధ.

శ్రీ టి. రామస్వామి :—మా దృష్టికి వారుతేలేదు.

ఒక గౌరవ సభ్యుడు:—Teachers ను transfer చేసే అధికారం మొదట Sectetariat కు యిచ్చారు. ఆ తరువాత Chairman కు యిచ్చారు. అందువల్ల సంవత్సరానికి 6 మాసాలు Secretaries కు, 6 మాసాలు Chairman కు యిస్తే గవర్నమెంటుకు యిబ్బంది వుండదు కనుక ఆలోచిస్తారా ?

శ్రీ టి. రామస్వామి :—అటువంటిది ఆలోచించడం లేదండి.

శ్రీ జి. తిమ్మారెడ్డి :—జిల్లా పరిషత్తుల్లో ఉపాధ్యాయులకు appoint చేసే అధికారం జిల్లా పరిషత్తు Chairman కు వుంటుంది. కాని temporary vacancies వస్తే కొంతమంది, appoint చేస్తున్నారు. 2, 3 సంవత్సరాలు service వున్నా Selection Committee meet అయి వారిని తీసివేయడం జరుగుతున్నది. ఈ Sclection committee meet అయ్యి వారిని తీసివేయడం జరుగుతున్నది. ఈ Select Committeeవుండడంవల్ల అటువంటి ప్రమాదం జరుగుతున్నది. కాబట్టి Select Committee రద్దుచేసి, Chairman కు compitent అధికారాలు యిస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. 2, 3 సంవత్సరాలు service వుండి, వయః పరిమితి అయిపోయిన తరువాత వారిని తీసివేస్తున్నారు. అందువల్ల Select Committees లేకుండా చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ టి. రామస్వామి:— అటువంటి ఆలోచన లేదండి. State కు Service Commission ఎట్లా వుందో అట్లా selection committee వుంటే మంచిదని మా అభిప్రాయం.

శ్రీ బి. హెచ్. విజయకుమారరాజు:—అధ్యక్షా! ఈమధ్య selection committee లు అప్పుచేయమని, retrenchment సందర్భంలో G.O. pass చేసి పంపారు. కాని మా జిల్లా పరిషత్తు chairman దానిని implement చేయకుండా, భిన్నంగా selection జరిపి lists prepare చేసి వున్నటువంటి ఉపాధ్యాయులను తొలగించి, ఆ select చేసినవాళ్ళను వేయాలనే దృష్టితో వున్నారు. Government Orders implement చేయకుండా వున్నప్పుడు వారిలాగ ప్రభుత్వం చర్య తీసుకోగలదా? మంత్రిగారికి ఆ chairman కు బంధుత్వంవుందని, అందుచేత ధైర్యంతో చేసారని అక్కడ ప్రజలు అనుకుంటున్నారు. మేముకూడా భావిస్తున్నాము. అందుచేత మంత్రిగారు తగుచర్య తీసుకోగలరా అని అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారికి కూడా petition పంపాను. ఆ సందర్భంలో ఎంతవరకు action తీసుకున్నారని అడుగుతున్నాను.

శ్రీ టి. రామస్వామి: —Retrench అయిన ఉపాధ్యాయులను absorb చేసే వరకు selection committee meet అవవద్దని, select చేయవద్దని మేము ఆదేశాలు పంపడం జరిగింది. ఏదైనా meet అయితే ఏమి చర్య తీసుకోవాలో ఆలోచిస్తాం.

Mr. Speaker:—The question need not be answered if it is not relevant to the subject. The Members may like to put so many questions and when the Ministers are prepared to answer, why should the Speaker come inthe way. The Members may like to cover the entire Panchayatraj administration.

ఒక గౌరవ సభ్యుడు. — ఒకసారి selection చేసిన తరువాత ఆ listలోవున్న వారికి appointment పూర్తి కాకుండానే, సంవత్సరం కాగానే తిరిగి selection కు పిలవడం జరుగుతున్నది. ఆ సందర్భంలో పాతగా select అయినవాళ్ళు కొత్త selection లో పోవడం జరుగుతున్నది. అందువల్ల పాత list పూర్తి అయ్యేవరకు తిరిగి selections కు పిలవకుండావుండే యేర్పాటులను ప్రభుత్వం ఆలోచిస్తుందా అని అడుగుతున్నాను.

శ్రీ టి. రామస్వామి:— వేరే ప్రశ్న వేస్తే చెబుతానండి.

Sri G. Sivayya:—After hearing the discussion on the subject will the Government be pleased to issue a fresh Government Order laying definite principles for the transfer of teachers relating to the Zilla Parishads and Samithis to avoid discomfort etc.?

శ్రీ టి. రామస్వామి: —యిదివరకే అటువంటి instructions వున్నాయండి.

Sri G Sivayya:—In addition to it, there are other difficulties. This everybody knows

శ్రీ టి. రామస్వామి:—ఏమైనా అటువంటి defects వుంటే ఆలోచిస్తామండి. ఆలోచించి instruction యిస్తాం.

ఒక గౌరవ సభ్యుడు:—జిల్లా పరిషత్తుల్లో 2,3 నెలల్లో పరీక్షలు వున్నాయనగా Headmaster ను కూడా transfer చేస్తున్నారు. అవిధంగా జరిగినందువల్ల school కు cent per cent results కోల్పోయే సంఘటన కూడా వుంది. పిల్లలు అసంతృప్తి వల్ల discipline కూడా maintain చేయలేకపోయి, జిల్లా పరిషత్తుకు విన్నవించుకోవడం జరిగింది. కాని దానిని ఖాతరు చేయకుండా December లో Head master ను transfer చేసారు. ఆ విధంగా school కు రావలసిన reward కోల్పోవలసి వచ్చింది. అటువంటి వాటిమీద మంత్రిగారు దర్యాప్తుచేసి చర్య తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు:—అదే స్కూలునో నాకు తెలియదు.

శ్రీ ఎ. రామిరెడ్డి: —గుంటూరు జిల్లా, దుగ్గిరాల నియోజకవర్గంలోని కొర్లిపర గ్రామం. ఈ విషయంలో పరిషత్తు చైర్మన్‌గారిని కలుసుకొంటే, నాకు అవకాశం లేదు; వత్తిడులొచ్చాయి కనుక అలాగ చేయడం జరిగిందన్నారు. ఈ బదిలీలు చేసే అధికారం మెవ్వరికున్నప్పటికీ, యిలాంటి విషయంలో ప్రభుత్వం యికముందైనా

చర్యలు తీసుకొంటుందా? చర్యలు తీసుకున్నచో—ఆర్డర్సు వున్నాయని చెప్పుటకు వీలుం టుంది. మరియు పెద్దవారికి కొంత సౌలభ్యం కలుగచేసినట్లవుతుందని మనవిచేస్తు న్నాను.

శ్రీ టి. వి. రాఘవులు:— అలాంటి instructions యిదివరకే వున్నాయి. ఇటువంటి వాటి విషయాలు ప్రభుత్వమునకు తెలియజేస్తే చర్యలు తీసుకొంటుంది.

శ్రీ సి హెచ్. మల్లికార్జున:—1966-67 సంవత్సరములో ఏజన్సీ ప్రాంతపు కొండ జాతులవారు చాలామంది Higher grade training చదువుతున్నారు. Teacher posts వారికి యివ్వకుండా Secondary grade వారికే యిస్తామంటున్నారు. అలాంటి పరిస్థితులలో వారిగతి యేమికావాలని అడుగుతున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు:—వేరే ప్రశ్న వేస్తే సమాధానం చెప్పగలను.

Sri C. V. K. Rao:—We are only in the second question, Sir.

Mr. Speaker:—I know. It is not as if I have forgotten.

ఒక గౌరవ సభ్యుడు :—ఈ మధ్య పరిషత్తులలో secondary grade, Higher grade వారిని selections కొరకు పిలిచివున్నారు. అలాంటివి 64 లో జరిగాయి. కాని యింతవరకు ఆ ఉద్యోగాల గురించి చాలా ఖర్చు చేస్తూ వారు పరిషత్తుల చుట్టూ తిరుగుతున్నారు. అలాంటివారికి posting orders ఇచ్చివున్నారా?

శ్రీ టి. వి. రాఘవులు:—వేరే ప్రశ్న వేస్తే సమాధానం చెప్పగలను.

ఒక గౌరవ సభ్యుడు:—ఇది కొంత రాజకీయంతో జరుగుతున్నాయనే ఆందోళన ప్రజలలో వున్నది. దానిని గుర్తించారా? Lady teachers ను బదలీ చేసేముందు సమితులలోని, పరిషత్తులలోని మహిళా సభ్యురాండ్ర సలహా తీసుకొని బదలీలు చేయడం జరుగుతుందా అని అడుగుతున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు:—ఈ ప్రశ్న ప్రథమ భాగానికి వేరే ప్రశ్న వేయాలని మనవిచేస్తున్నాను. అది Selection Committee కి సంబంధించినది.

శ్రీ పి. గున్నయ్య:—ప్రయివేటు చదువుకొన్న విద్యార్థులే pass అవుతున్నారు. కనుక ప్రయివేటు చెప్పే ఉపాధ్యాయులపై గట్టి చర్యలు తీసుకొని విద్యాభివృద్ధికి తోడ్పడగలరా?

శ్రీ టి. వి. రాఘవులు :—వేరే ప్రశ్న వేస్తే సమాధానం చెప్పగలను.

శ్రీ కె. అంజనరెడ్డి:—ఉపాధ్యాయుల బదలీల విషయం విద్యాశాఖకు వొప్పగించడంలో గల అభ్యంతరమేమిటో మంత్రిగారు చెప్పగలరా?

శ్రీ టి.వి. రాఘవులు:—అలాంటి ఆలోచన ప్రభుత్వానికి లేదండి. Blocks లో B. D. Os. transfers చేస్తున్నారు. వారుకూడా ఉద్యోగస్తులే.

శ్రీ పి. జంగారెడ్డి (పర్కాల):—ఉపాధ్యాయుల బదలీల విషయంలో ఒక్కొక్కరిని సంవత్సరములో 5, 6 సార్లు బదలీలు చేస్తున్నట్లు మంత్రిగారి దృష్టికి యేదయినా వచ్చిందా? వచ్చినయెడల, తీసుకొన్న చర్యలేమి?

శ్రీ టి. వి. రాఘవులు:—అటువంటిది నా దృష్టికి ఒకటి వచ్చింది. చర్యలు తీసుకొంటున్నాము.

శ్రీ ఆర్. రామసుబ్బారెడ్డి (ప్రొద్దుటూరు):—అధ్యక్షా, ప్రతి బ్లాకులో 2, 3 Backward schools పెట్టారు. అలాంటివాటిని మూసివేయడం జరిగింది, దానికిగల కారణ మేమిటి?

శ్రీ టి. వి. రాఘవులు:—వేరే ప్రశ్న వేయండి.

శ్రీ సి. జంగారెడ్డి:—B. D. O. గురించి కాదు. పరిషత్తు అధ్యక్షులు అలాంటి వాటిని అనేకం చేసివున్నారు. ప్రత్యేకంగా వరంగల్లు పరిషత్తువారు అలా చేసినట్లు ప్రభుత్వదృష్టికి తీసుకురాబడినదా? రాలేదని మంత్రిగారు అంటున్నారు కనుక దానిని గురించికూడా పునరాలోచించాలని కోరుతున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు:—వరంగల్లు జిల్లాపరిషత్తుఅధ్యక్షులు చేసినట్లు నాదృష్టికి రాలేదు. వచ్చినచో పరిశీలన చేస్తామని చెబుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట):—ప్రతి ప్రశ్నకూ ½ గంట టైము అవుతున్నది. మిగిలిన ప్రశ్నలకు సమాధానాలు రావడంలేదు కనుక 1, 2 ఉప ప్రశ్నలకంటె ఎక్కువ లేకుండా వుండేట్లుచేస్తే బాగుంటుందని నా మనవి. లేనిచో మా ప్రశ్నలకు సమాధానములు రావడంలేదు

మిస్టర్ స్పీకర్:— మీరు అడిగిన సప్లిమెంటరీ ప్రశ్నలకు సమాధానం రావడం లేదనా మీ అభిప్రాయం. When Members get up one after another, I am trying to give opportunity once to every member to put a supplementary, ఏదో విధంగా మీరే సరుకుపోవాలికాని ఒకరిని allow చేసి మరొకరి చేయనిచో వారు వెంటనే అడుగగలరు. Naturally I am trying to give an opportunity to every Member at least once.

శ్రీ జి. లచ్చన్న:—మీరు అవకాశం యిస్తుంటే అడగాలని వుంటుంది. కనుక అడుగుతూవే వుంటారు.

మిస్టర్ స్పీకర్:—నేనెవరికీ చెప్పదలచుకోలేదు. వారంతట వారు తెలుసుకొని ప్రశ్నలు వేస్తే బాగుంటుంది. కాని కొంత మంది ఉపన్యాసాలు చేస్తుంటారు. మరి కొంత మంది యిష్టం వచ్చినట్లు అడుగుతుంటారు. ప్రతి సభ్యునికీ ఒక్కసారైనా అవకాశ మివ్వాలి. ఒకరికిచ్చి మరొకరికివ్వకపోతే యెందుకివ్వలేదని ప్రశ్నిస్తారు.

The Minister for Revenue and Civil Suppllies (Sri V.B. Raju):—A supplementary should not be longer than the main question. This principle must be recognized.

Mr. Speaker :—It is for the Members to realize. I cannot tell them.

Sri C. V. K. Rao :—We thank you, Sir. But let the time be extended because a number of questions are not being covered.

Mr. Speaker :—I do not know whether it is in vogue in any democratic country.

Sri C. V. K. Rao:—It is in the discretion of the Speaker himself. I mean, not every day question-time. It is in the discretion of the Speaker to extend the time because some of the Members feel that some important questions are not being covered.

Mr. Speaker :—It will be an exception.

శ్రీ పి. గున్నయ్య:—అధ్యక్షా, తమ టైములో యిలాంటి రూలు పెట్టారు. ప్రశ్నలకాలం కొంత పొడిగిస్తే సభ్యులందరకూ ఆనందంగా వుంటుంది. తమ టైములోనే యిలాంటి అవకాశం యిప్పించాలి.

మిస్టర్ స్పీకర్:—మీరుకూడా Panel of Chairmen ల list లో వున్నారు. మీరు కూర్చున్నప్పుడు ఆ పని చేయవచ్చు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మా attitude మీద సత్యాగ్రహం చేస్తే మాకు కష్టం.

Mr. Speaker:—I do'nt want to tell anything to any Member. It is for them to realise and to put supplementary questions, ప్రశ్నలు వేస్తూంటే, అవకాశం యిస్తూ పోతుంటాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మీరు ఆపాలి. లేకపోతే ఎలా?

మిస్టర్ స్పీకర్ :— ప్రశ్నలు వేస్తుంటే, అవకాశమిస్తూ పోతుంటాను. I suppose there are no supplementaries to the questions.

శ్రీ జి. సి. వెంకన్న:—అధ్యక్షా, ఎవరైతే ఆపాలని కోరుతున్నారో, వారు మాత్రమే యెక్కువ ప్రశ్నలు వేస్తుంటారు. మేము మాత్రం 1, 2 వేస్తున్నాము.

Sri C. V. K. Rao :—I rise on a point of Order, Sir, on the Member casting aspersion on this side Now, it is left to the discretion of the Speaker to allow the time to anybody that he feels necessary. and could any Member from the other side point out that special facilities are being given to one set of people. That is my point of Order.

Mr. Speaker :—It is no point of Order and it does not amount to violation of any of the rules. There is no discretion given to the Speaker under the rules so far as extension of time is concerned.

Sri T. Nagi Reddy:—It is not a question of that type Sir. వెంకన్నగారు raise చేసింది, ఎవరైతే ప్రశ్నలు ఇంత దూరము ఎందుకు అడిగిస్తున్నారు, మీరు సత్యాగ్రహము చేస్తున్నారా మాకు అని గోపాలకృష్ణయ్యగారు వేసిన ప్రశ్నకు ఈ ప్రశ్న వేసినవాళ్ళే పదిసార్లు వేస్తూ వుంటారు ప్రశ్నలు వేయడానికి, వాళ్ళే ఎక్కువ time తీసుకుంటున్నారు అని ఒక aspersion ఆ వ్యక్తి మీద వేయడం అనేది, it is a thing which ought not to have been allowed! రెండవది, ప్రశ్నల కాలము అన్నప్పుడు, పదిమంది ప్రశ్నలు అడుగుతూవుంటారు ఆ ప్రశ్నకు తగిన సమాధానం వచ్చిందా లేదా అనేది నిర్ణయించి next ప్రశ్నకు పోవడం అనేది

స్పీకరుగారు నిర్ణయముచేయవలసిందేగాని, మెంబర్లు అందరూ 300 మంది ఒకచోట కూర్చొని మన ప్రశ్నలకు సమాధానాలు వచ్చినాయని మనము నిర్ణయించలేము కదా. కాబట్టి స్పీకరే అది నిర్ణయించి next question అంటె, అప్పుడు next question కు పోతాము. Important ప్రశ్నలు వుండవచ్చు. ఇది important question కాదని నేను అనను. ఎంత important question అయిన, ఇంత సేపు అయిన తరువాత, naturally questions raise అవుతున్నాయి.

Mr. Speaker :—The Member might cast aspersion against another Member. That does not amount to a point of Order. When does a point of Order arise ?

Sri T. Nagi Reddi :—When an aspersion is cast, should it not be shown? How can it otherwise be shown ?

Mr. Speaker :-It arises only when either the Member or the Speaker is not following the rules.

Sri T. Nagi Reddi :—A point of Order also arises when a Member casts aspersion on another Member and especially at a time when it need not have been done.

An hon. Member :—It comes under what rules ?

Sri T. Nagi Reddi :—It comes under common sense, decency and justice.

Mr. Speaker :—That is exactly what the hon. Member is not following.

Sri T. Nagi Reddi :—Yes, Sir. I did not want to rise even when Mr. Venkanna rose . .

Mr. Speaker :—The question of decency should be observed by all the sides, not only by one side but by him also. When he made serious allegations against Mr. Kotaiah, where was decency gone?

Sri T. Nagi Reddi :—Naturally, Sir. What I would like to know is, what was the necessity for Mr. Venkanna to get up and cast an aspersion ?

Mr. Speaker :—It is for everybody to observe rules of ordinary decency, etiquette and courtesy, not only for the other side.

Sri T. Nagi Reddi :—Mr. Vavilala Gopalakrishnayya is an important and old Member of this House.

The Chief Minister (Sri K. Brahmananda Reddy) :—I would request the hon. Members Mr. Nagi Reddi in particular, that when the Speaker speaks the Member should sit down. When the Speaker is speaking, he must sit down and then later again bring the matter to the notice of the Speaker. That should be the courtesy here. And what is the offence which hon. Member Mr. Venkanna has done, Sir? Members are asking more questions, it is a fact. Please takc the records of every day's question-hour. What is thc aspersion? Probably it is a creadit to the hon. Member indirectly, that he is putting more questions.

Mr. Speaker: --I would only ask Members who preach decency morals and courtesy, to practise all these things. Beyond that, I would not say anything.

Sri C. V. K. Rao :—Sir, my point of Order under Rule 217 is very clear. Under Rule 217 (ii), 'A Member shall not make a personal charge against a Member.' Here, the hon. Member is charging us that we are taking advantage and also he is charging against the Chair itself. Therefore, it is a reflection......

Mr. Speaker :—If any Member says that Mr. C. V. K. Rao is getting up too often and putting questions, it is a fact. Similarly if any Member says that Sri Vavilala Gopalakrishnayya is asking too many questions in this House, it is a fact. And if any Member says that Sri S. Jaganadham is putting questions, it is a fact. What is the insinuation involved?

Sri T. Nagi Reddi :—It is true, Sir. Sometimes facts also can be represented in a manner which is nawseating. Fact does not mean that each fact by itself is taken as a fact and is not looked in the manner in which it is asked and the time when it is asked.

Sri C. V. K. Rao : —That we are abusing the position, is that so? In that connection alone I am raising my point of Order.

Mr. Speaker :—I want the hon. Member to observe it himself. While putting questions he starts with an insisntuation against the Ministers first.

Sri C. V. K. Rao :—I have a right.

Mr. Speaker :—If he has got a right, the other Members also have got an equal right.

Sri C.V.K. Rao :—After all they are all elected Members. You can silence me.

Sri K. Brahmananda Reddy :—Hon. Member Mr. C.V.K. Rao in his heat has said something that he has a right to insinuate. That is very wrong.

Mr. Speaker :—He says he has got a right to insinuate.

Sri C.V.K. Rao :—It is a right to criticize. That cannot be called an insinuation. I have a right to criticize them and if every criticism is taken as insinuation what is the duty of mine as an elected Member in this House? You can silence me. I obey you. But at the same time, every criticism against a Minister cannot be called an insinuation. Otherwise, they go scot-free. That cannot be permitted, Sir, with due respect to the Chair, I submit.

Mr. Speaker :—The hon. Member has been attributing motives at every stage to the Ministers while putting questions. I will sort out about 20 to 30 questions wherein he started by imputing motives to Ministers.

Sri C.V.K. Rao :—Point out them and get them expunged. I am a public worker having 30 years' experience. You point out those cases to me and I will be the first person to agree, wherever I have levelled a charge unnecessarily against a Minister.

Sri K. Brahmananda Reddy :—Any hon. Member has a perfect right to criticize the doings of a Government or the actions of a particular gentleman.

Mr. Speaker :—They can criticize.

Sri K. Brahmananda Reddy :— But Mr. C. V. K. Rao should also appreciate that he should not insinuate or use any offensive language which may hurt any Member. Then, Sir, give question time on a pro-rata basis.

Mr. Speaker :—I am not prepared to do it.

Sri T. Nagi Reddy :—I do not know, Sir, where the Chief Minister learnt this pro-rata system of democracy. Democracy in a parliament is such that Opposition gets always greater chance of exposing the misdeeds than what the ruling party gets. Then alone it is democracy, otherwise not.

## HEALTH CENTRE AT KURUPAM

143—

* 832 Q.—Sri M. Venkatarami Naidu (Parvathipuram) :—Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) the reasons for not providing a Health Centre in Kurupam Panchayat Samithi area though it has been established in 1963; and

(b) the reasons for changing the resolution passed by the General Body at its meeting to establish a Primary Health Centre at Chinamerangi village of Kurupam Panchayat Samithi ?

Sri T. Ramaswamy :—(a) Orders for establishment of a Primary Health Centre at Kurupam village in Kurupam Panchayat Samithi of Srikakulam District have since been issued in G. O. Ms. No. 459. Panchayati Raj, dated 27-5-1967.

(b) The people's contributions were not forthcoming in respect of Chinamerangi village and it was difficult to establish a Primary Health Centre there.

శ్రీ జి. లచ్చన్న :—ఫలాని తేదీలోగా కట్టకపోతే పూర్వపు village కి change చేస్తున్నామని ప్రభుత్వం నోటీసు యిచ్చిందా ?

శ్రీ టి. రామస్వామి :—ప్రభుత్వం నోటీసు యివ్వలేదు. పంచాయితీ సమితి మొట్టమొదట 3-1-64న చినమేరంగి విల్లేజిలో పెట్టడానికి నిర్ణయించింది. తరువాత 26-11-64న, people's contribution రాలేదని ఆ resoulution cancel చేసి కురుపాంలో పెట్టడానికి ఏర్పాటు చేసింది.

శ్రీ పి. గున్నయ్య :—కురుపాంలో హాస్పిటల్ జిల్లాపరిషత్తు క్రింద ఉన్నది. తరువాత చినమేరంగిలో Health Centre పెట్టాలని తీర్మానించబడింది, చిన మేరంగిలో హాస్పిటల్ పెట్టడానికి ప్రభుత్వం అంగీకరించలేదు సరికదా కురుపాం హాస్పిటల్‌కు సరైన మందులుగాని, ఎస్టిమేట్ గాని సమితి యివ్వకుండ ఉన్నది.

శ్రీ టి. రామస్వామి :—కురుపాంలోని L. F. Dispensary చినమేరంగికి transfer చేయడానికి పంచాయితీ సమితి తీర్మానించింది.

శ్రీ యం. వెంకట్రామనాయుడు:-చినమేరంగిలో యీ సెంటరు గురించి కొంత సొమ్ము కట్టాము. నేను స్వయముగా వారికి 2 ఎకరాల భూమికూడ alienate చేసి దానపట్టా యివ్వడానికి ఏర్పాటు చేశాము. ఎందుచేత యిలా stop అయినదో కారణం తెలియకుండా ఉన్నది.

శ్రీ టి. రామస్వామి :—పంచాయితీ సమితి తీర్మానం—10 వేల రూపాయలు people's contribution రాలేదని - తీర్మానం చేసి కురుపాం transfer చేశామన్నారు.

శ్రీ జి. లచ్చన్న :—పంచాయితీ సమితి తీర్మానం చేసింది కాబట్టి సమితి తీర్మానం అక్షరాల గౌరవించామంటున్నారు. పంచాయితీ సమితుల తీర్మానాలు తిరస్కరించినవి ఎన్నో ఉన్నవి. కాని యీ సందర్భంలో కురుపాం డిస్పెన్సరీ చిరకాలంనుంచి పనిచేస్తుంటే చినమేరంగివారు డబ్బుకట్టి భూమి యిచ్చిన తరువాత కూడ ఏదో తీర్మానం ఆధారం చేసుకొని ట్రాన్స్‌ఫర్ చేయడం అసలు పంచాయితీ సమితులో Health Centre స్థాపించే రూల్సుకు, విధానాలకు యిది విరుద్ధము కాదని మంత్రిగారు సెలవిస్తారా ?

శ్రీ టి. రామస్వామి ;—ఏమీ విరుద్ధంకాదు, పంచాయితీ సమితి నిర్ణయించాలి. Act ప్రకారం పంచాయితీ సమితి చేసినది మార్పు చేయడానికి ప్రభుత్వానికి కూడ అధికారంలేదని సుప్రీంకోర్టు తీర్పుఉన్నది.

Mr. Speaker:—All the other questions will be laid on the Table of the House.

శ్రీ జి. లచ్చన్న :—అది మాకు యిబ్బందిగా ఉన్నది. ఆ ప్రకారం ఒక్క ప్రశ్నకు కూడ సమాధానం Table మీద పెట్టలేదు. ఈ సమావేశం అరంభమయి 13 రోజులయినా ఒక్కటి మా Table మీదకిరాలేదు.

మిస్టర్ స్పీకర్ :— మీ Table పైకిరావు. Secretary Table మీద గాని లేక they will be placed in the Library.

శ్రీ జి. లచ్చన్న :— Unstarred questions మాదిరి అవకాశం యిస్తే మంచిది. మెంబర్సు చూసుకుంటారు.

మిస్టర్ స్పీకర్ :—మెంబర్సు అందరూ కలసి నాకు అవకాశం యిస్తే నేను తప్పకుండ అవకాశం యిస్తాము—అన్ని ప్రశ్నలకు supplementaries వేయడానికి.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### PROTECTED WATER SUPPLY TO THE VILLAGS In ALUR TALUK

S. No. 160–A:

S. N. Q. No. 1483-H–Q:

Sri T C. Rajan :—Will the hon. Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that the Central Government has given grant for protected water supply to the villages in Alur Taluk, Kurnool District; and

(b) if so, when the work will be taken up?

Sri T. Ramaswamy :—(a) No, Sir.

(b) The scheme will be considered for sanction as and when adequate fi .cial assistance is made available by the Government of India.

శ్రీ టి. సి. రాజన్ :— ఇప్పుడేవారు త్రాగడానికి నీరులేక అవస్థపడుతున్నారు. మరి సెంట్రల్ గవర్నమెంటు నుంచి funds వచ్చినప్పుడు అంతే ఆ లోపల జరిగేది ఏమిటి ?

ప్రజలలోకూడ యీ నినాదం వస్తున్నది. ఈ నినాదం రాకుండా కాపాడే బాధ్యత ఎవరిమీద వుందో ఆలోచించాలి. కాంగ్రెసు నాయకులమీదనా, ఉద్యోగస్థులమీదనా— ఎవరిమీద యీ బాధ్యత వుంది? దీనిని గురించి సుదీర్ఘంగా ఆలోచించాలి. కాంగ్రెసు, కాంగ్రెసు, నాయకులు అంటే—అపోజిషన్ పార్టీకూడ వుంది. ఇక్కడ ఇప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం వుంది. లెఫ్టువారు, రైటువారు, జనసంఘమువారు, ఇండిపెండెంట్లు—ఏ పార్టీఅయినా ప్రభుత్వానికి రావచ్చు. వారిలోకూడ ఒకరికివస్తే యింకొకరికి అసూయ, వీరికివస్తే వారికి అసూయ వుంది. మాదాంట్లోకూడా నేను మంత్రికావాలి, నేను మంత్రి కావాలనే ఆశ వుంది. కాలేదని అసూయ వుంది. అపోజిషనులోకూడ ఒక పార్టీకివస్తే ఇంకొక పార్టీకి రావాలని వుంటుంది. కనుక, అందరూ కలిసి యీ లంచాలు లేకుండా చేయాలి. ఒక తహశీల్దారు తన ఆఫీసులో లంచాలు తినకుండా చేసే బాధ్యత తీసుకోవలసి వుంటుంది. విద్యావంతుడైన వానికి భగవంతుని కృపవల్ల అధికారంకూడ చేజిక్కినప్పుడు లంచాలు మున్నగునవి లేకుండా చూడాలి. విద్యగురించి బడ్జటులో 30 కోట్లు రూపాయలు వుంది. ఇప్పుడున్న విద్య విద్యగా ఉన్నదని అనుకోడానికి వీలులేదు. ఈ విద్యలో ఎంతో మార్పు రావలసి వుంది. ఇటువంటి అన్యాయాలు జరుగుతుంటే ఇటువంటి విద్యలో ఉత్తీర్ణు లయినా ఇది విద్యకాదు. పూర్వం భారత, భాగవతములలోకూడ యీ మాట చెప్పారు. భాగవతములో ప్రహ్లాదుడు పిల్లలనందరిని కూర్చోపెట్టి మనతో చదువుకొనే కుర్రవాడొకడు పాము కరవడంవల్ల చనిపోయాడు, కాబట్టి ఇది చదువుకాదు, మన పంతులుగారు చెప్పేది చదువుకాదు, పుట్టకుండా, చావకుండా వుండే విద్యే చదవాలి అని చెప్పాడు. భారతంలో ధర్మరాజుకూడ సత్యము పలుకుము అనే మాటలు మొదట చదివాడట. అందువల్ల, అబద్ధమాడకుండా వుండే చదువు రావాలి కాని, కేవలం అక్షరాలు అప్పజెప్పే చదువులు చదువులుకావు. ఈ కాలంలో ఇంత డబ్బు ఖర్చుపెట్టి ప్రభుత్వంమీద, తల్లిదండ్రులమీద తిరగబడే విద్య, అధికార సుఖాన్ని కోరుకునే విద్య విద్యకాదు. తిరిగి మంచి జన్మ కావాలనే విద్య నేర్చుకోవాలని ధర్మరాజు, ప్రహ్లాదుడు చెప్పారు. కృష్ణుడు, కుచేలుడు అటువంటి విద్య సాందీపుని దగ్గర నేర్చుకున్నారు. కాబట్టి పెద్దలంతా బాగా ఆలోచించి ఇప్పటి మన విద్యలో మార్పు తేవాలి. నేను విద్యగురించి చాలా చెప్పాలనుకున్నాను, కాని టైము లేదు కాబట్టి సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ టి. యస్. మూర్తి:—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు పంచవర్ష ప్రణాళికలద్వారా మొదటినుంచి కలలు కనే దేశాన్ని నిర్మించుకునే బడ్జెటా అని సందేహం కలుగక మానదు. డెవలప్‌మెంటు బడ్జెటు అన్నపుడు దేశం వృద్ధి చెందాలనుకున్నప్పుడు సంవత్సరం సంవత్సరానికి డెవలప్‌మెంటు ఎక్కువ అవుతూ పోవాలి. కాని ఈ విధమైన వెనుకకు నడుస్తున్న బడ్జెటు developing country కి సరిపోయే బడ్జెటు అని చెప్పడానికి వీలులేదు. అనేక వాగ్దానాలుచేసి 20 సంవత్స రాలుగా పరిపాలిస్తున్న కాంగ్రెసు పార్టీ ఈరోజున ఏదో అనావృష్టి వచ్చింది, 1962లో ఏదో వచ్చింది, 1965లో మరేదో వచ్చింది అనే సాకులతో ఈరోజున ఇటువంటి బడ్జెటును ప్రవేశపెట్టడం చాలా శోచనీయమని భావిస్తున్నాను. సోషలిజం, పోష

లిజం అంటూ నిన్న మొన్ననే మరల ఎ. ఐ. సి. సి లో మళ్లా చెప్పడం జరిగింది. ఆచరణలో చూస్తే సోషలిజం పూర్తిగా మృగ్యమైపోయిన పరిస్థితి ఉంది. ఇందులో ఏమాత్రం సందేహంలేదు. సోషలిజం, సోషలిజం అంటూ లోలోపల pragmatism అనే పేరుతో వారు చేసుకున్న రెజల్యూషనుకే విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని చెప్ప డానికి సందేహంలేదు. మధ్యలో వారిలో చీలికలు చూపించి సోషలిజం అని కొందరు pragmatism అని కొందరు చెబుతూ ప్రజలను మభ్యపెట్టడానికి చేస్తున్న ప్రయత్నంగా దీనిని ఆలోచించాలి తప్ప మరేమీకాదు. నిజంగా సోషలిజం అని చెప్పేవారిలో ఎంత వరకు నమ్మకం ఉన్నది అనే అనుమానం కలుగుతోంది. ఇటువంటి పరిస్థితులలో దీనివల్ల రాష్ట్రానికి పెద్ద మేలు చేకూరుతుందని అనుకోడం పొరపాటు. అందుచేతనే ఈరోజు ఎక్కడ చూచినా ఏరైలులో చూచినా ఏ కాఫీ హోటలులో చూచినా ఏ సినిమాకు వెళ్లినా కాంగ్రెసును తిట్టని వాడుంటే పాపం. ఇటువంటి పరిస్థితులలో ఎలక్షన్ అయివచ్చినా ఇంతవరకు కళ్లు తెరవకుండా పాత పంథాలోనే పోతూ పన్నులు వృద్ధి చేసే పరిస్థితిలో ఈ రాజ్యం నడుస్తూంటే దేశం ఏ పరిస్థితికి దారితీస్తుందో అనే ఆందో ళన కలుగుతుంది. పంచవర్ష ప్రణాళికలు అంటూ వచ్చారు. నాలుగవ పంచవర్ష ప్రణా ళిక పూర్తిగా సున్న చుట్టారు, రెండు సంవత్సరాలు జరుగుతోంది, ఇంతవరకు ప్రణా ళికా రచనయే లేదు. ఏ ఏడాదికాఏడాది అతుకుల బొంతగా తయారుచేసి ప్రజల ముందు ఉంచుతున్నారు. 74 కోట్లు ఖర్చు చేస్తామన్నారు, 55 కోట్లు కంటె హెచ్చు కనబడడం లేదని వ్రాసారు, రాబోయే పన్నులతో ఖర్చు చేస్తామనే ఆశతో మాముందు మొత్తాలను పెట్టి ఏదో అభివృద్ధి చేస్తామని అంటున్నారు. ఆ పన్నులు ఎంతవరకు వసూలు అవుతాయో, ఎంతవరకు కాన్సిల్ అవుతాయో, ఎంతవరకు బకాయి పడుతుందో ఈ విషయాలపై ఎవరికైనా అనుమానం కలుగక తప్పదు. ఇటువంటి పరిస్థితులను మనం meet అవుతున్నాము. ఆంధ్రప్రదేశ్ కేంద్ర ప్రభుత్వం నుంచి ఏమైనా సహాయం పొందుతున్నదా అంటే అది కూడా కనబడదు. ఎప్పటికప్పుడు ఏదో ఇస్తామని కేంద్రం వారు చెప్పడం. తరువాత ఇవ్వకపోవడం—ఇదే కేంద్రంనుంచి జరుగుతున్న సహాయం. నిన్ననే చర్చలలో ఎందరో సభ్యులు చెప్పారు. కేంద్రం నుంచి సహాయం అందించే పరిస్థితులు ఎక్కడాలేవు. ఆంధ్ర ప్రభుత్వం బలహీనతే కారణమని నేను గట్టిగా చెబుతున్నాను. ఇందులో మొగమాటం లేదు. మిగిలిన రాష్ట్రాలు ఎట్లాగో బెదిరించి కావలిసినవి సాధించుకుంటున్నారు, చరిత్రాత్మక కారణాల వల్ల మద్రాసు, బొంబాయి, కలకత్తా ప్రాముఖ్యం వహించి అవే ఇంతవరకు తీసుకుంటున్నాయి, అయితే backward regionsను ముందుకు తెస్తాం అని ప్లానింగ్ కమిషన్ చెప్పిన పేరాగ్రాఫ్ ఎక్కడకు పోయింది. కాంగ్రెసు రెజల్యూషన్సు మాదిరి అదికూడా కాగితంమీద వ్రాయడానికేనా, ఆచరణలో పెట్టడానికా అని అడుగుతున్నాను. ఆచరణలో పెట్టడానికే అయితే మొదట్లోనే వనరులుండి industries ఉన్న ప్రాంతాలకే మరల మరల ఇస్తూంటే ఎప్పటికి మిగిలిన రాష్ట్రాలు ముందుకు వస్తాయి? ఏ క్రొత్త ఇండస్ట్రీలు వచ్చినా వనరులు వారికే direct చేయడం జరుగుతోంది. నేషనల్ డెవలప్‌మెంటు కౌన్సిల్‌లో దీనిని గురించి చెప్పాము. కాబట్టి దానివల్ల ఏదో జరుగుతుంది అని ఏ రోజుకారోజు, ఏ నిముషానికానిముషము చెప్పుకోడం తప్ప మరేమీలేదు. షావుకారు దుకాణాలలో cash today; credit tomorrow అన్నట్లు ఈ ప్లాన్‌లో ఏమీలేదు. వచ్చే ప్లాన్‌లో

చూద్దాం అని ఒక రికార్డు పెట్టినట్లు చెప్పడమే కనిపిస్తోంది. నాగార్జున సాగర్ రెండవదశ శాంక్షన్ చేసారు. మొదటి దశ పూర్తి కాకుండానే మహారాష్ట్ర, మైసూరు వాళ్లు ఆందోళన చేస్తున్నారు, శాసనసభలో ఒక ప్రశ్నవేస్తే బెదిరిస్తూ జవాబు ఇచ్చారు. ఇంతవరకు మన ప్రభుత్వం మౌనంగా ఊరుకున్నది. Assert చేసినది లేదు. Nationalism అని integration అని పాఠాలు చెబుతూంటారు. అవి కావలసినవే; అందుకు పాటుపడవలసినదే. కాని ఒక్క ఆంధ్రరాష్ట్రానికేనా పట్టినది-మిగిలిన రాష్ట్రాలకు అక్కరలేదా? Integration చెడిపోతే మైసూరు, మహారాష్ట్రలు చెడిపోవా? వారికి లేనిదే మనకేనా బాధ్యత? కావలసినవాటికి వారు గట్టిగా వత్తిడి చేస్తూంటే ఆంధ్రప్రభుత్వం ఎందుకు మౌనంగా ఊరుకుంటారు? దీనికి ఏమైనా రాజకీయకారణాలున్నాయా? ఎవరైనా నొచ్చుకుంటారని భయమా? కేంద్రానికి వెళ్ళి సాధించుకుని వచ్చే శక్తి లేదు. రాష్ట్రానికి మొత్తంపై జరిగేది సున్న. ఈ బడ్జెటు ఉపన్యాసంలో ఎడ్యుకేషన్‌గురించి పబ్లిక్ హెల్తు గురించి ఒక్క మాట కూడా లేదు. Social services గురించి డెవలప్‌మెంటు ఎకానమీలో neglect చేసిన తరువాత-ముఖ్యంగా ఎడ్యుకేషను neglect చేసినతరువాత ఏవిధంగా సొసైటీముందుకు పోతుందో నాకు తెలియదు. ఇంత పెద్ద బడ్జెటు ఉపన్యాసంలో ఒక్క ముక్కకూడా ఎడ్యుకేషన్‌కోసం ఇది చేసాము, Public health కు ఇది చేసాము అనే మాటలు లేకుండా ఏవోచెబితే ఏ విధంగా ముందుకు వెడతారు? రైల్వేల విషయం తీసుకుందాం. ఇది Central subject అంటారు. అయినా వారికి రాష్ట్రప్రభుత్వం నచ్చచెప్పవలసిన బాధ్యత వుంది. ఎన్నాళ్ళో కొట్లాడగా South Central Zone అనేది ఇచ్చారు ఏదో ఒక వరం మాదిరి. తీరా చూస్తే సదరన్ రైల్వేకి ఒక బ్రాంచిమాదిరి పనిచేస్తున్నదా అని అనుమానంగా వుంది, staff pattern అట్లాగే వున్నది, నడిచే నడక అట్లాగే వున్నది. క్రొత్తగా రైళ్ళు వేసినవి లేవు, క్రొత్తగా ప్రపోజల్సు లేవు. జోన్ వచ్చిన తరువాత హైదరాబాదుకు వచ్చే trains అన్నీ late గా వస్తున్నాయి. మద్రాసు నుంచి హౌరా, మద్రాసునుంచి బొంబాయి ఒక దీలక్సు వేస్తే అది South Central Railway వారు వేసినట్లుగా గొప్పగాచెప్పుకున్నారు. అందులో రిజర్వేషనుకావాలంటే ఆంధ్రుడైనవాడికి ఒక్కటి దొరకదు, ఆ రైలును తామేవేసినట్లు చెప్పుకుంటున్నారంటే చేసినది ఏమీ లేక, మన కళ్ళ నీళ్లు తుడవడానికి ఆంధ్రులు వెర్రివాళ్లు అనుకున్నారేమో, ఈ విధంగా చెప్పుకున్నారనిపిస్తుంది. ఈ విషయంలో ఆంధ్రప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకుని ముందుకు వెళ్లకపోతే South Central Zone కు మునుపు ఉన్నదానికంటె అధ్వాన్నంగా పనిచేసే పరిస్థితివస్తుందని మనవిచేస్తున్నాను. Backward areas అన్నప్పుడు తెలంగాణానుగురించే కొంచెం చెప్పాలి. Backward areas ముందుకుపోవాలని నేషనల్ డెవలప్‌మెంటు కవున్సిల్లో కొట్లాడుతున్నామని ముఖ్యమంత్రిగారు అంటారు. ఈ రాష్ట్రంలో తెలంగాణా backwards area అన్నది అందరూ ఒప్పుకున్నదే. రాష్ట్రానికి ఉన్న బడ్జెటులో మిగవవంతు తెలంగాణాపై ఖర్చుపెట్టాలని gentle-ments agreement చేసుకున్నారు ఇదివరలో పెద్దలు. కాని ఇంతవరకు జరిగినది చూస్తే ప్రతి సంవత్సరం తెలంగాణాలో ఖర్చుపెట్టవలసిన దానిలో బకాయపడడమేకాని ఖర్చుచేసినదిలేదు. ఈ విధంగా ఖర్చుపెట్టకుండా ఉంచినది, అంతకుముందు నైజాం

సెక్యూరిటీస్ విషయంలో మిగిలింది 22 కోట్ల 70 లక్షలు తెలంగాణా జిల్లాలకు బాకీ పడి ఉన్నారు. ఎప్పటికప్పుడు తెలంగాణా నిధులకు జమకట్టడమేకాని ఖర్చుచేయడం లేదు. ఇదివరలో తెలంగాణాకు ⅓ ratio లో మంత్రిపదవులుండేవి. ఇపుడు సగానికి పెరిగాయి. మంత్రిపదవులు పెరిగాయి కాబట్టి తెలంగాణాకు డబ్బు ఇవ్వనక్కరలేదు అనుకుంటున్నారేమో నాకు తెలియదు. మంత్రి పదవిలో పెద్దలందరికి అప్పీలు చేస్తున్నాను తెలంగాణాకు ఖర్చుపెట్టడం విషయంలో ఒత్తిడి తేవలసిన బాధ్యత వారికి ఉందని జ్ఞాపకం చేస్తున్నాను ప్రతిసంవత్సరం యెన్ని కోట్లు ఖర్చుపెడుతున్నామని చెప్పడం, సంవత్సరం అయ్యే సరికి యింత ఖర్చు పెట్టలేక మిగిలిందని దానిని దేనికోసమో అర్జెంటుగా డైవర్టు చేశామని చెప్పడం జరుగుతున్నది. బడ్జెటుతీరా చర్చా రోజు రోజుకు దివాలా పద్ధతిలో పోతున్న దివాలా సాహుకారు వ్రాసినవో, పోటులకు యెంత విలువ ఉందో వాటికికూడా అంతే విలువ ఉందని ప్రజలకు అనుమానం కలగడంలో ఆశ్చర్యం లేదు. ఎప్పటికి ఖర్చుపెడతారు ? పోచంపాడు ప్రాజెక్టు గురించి చాలా చరిత్ర ఉన్నది. అప్పరు గోదావరి ప్రాజెక్టు అని తయారుచేశారు. తరువాత ఒకే నది మీద ఒకే ప్రాజెక్టు రామాపాదసాగరు ప్రాజెక్టు అని యెగనామం పెట్టినారు. ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టు కడతామని ప్రారంభించారు. దానికి శ్రీశైలం ప్రాజెక్టు అడ్డు వచ్చింది, సున్నచేశారు. మీడియము ప్రాజెక్టుగా పోచంపాడుప్రాజెక్టు అనుకున్నారు. 38 కోట్లు ఖర్చు అవుతుందని అన్నారు. రివైజ్డు యెస్టిమేటులో 43 కోట్లు. ఇంతవరకు యేమీకనిపించడంలేదు. క్రిందటి సంవత్సరం ఒకకోటి యెనభై లక్షలు ఖర్చుపెడతామన్నారు. 4వ ప్లానులో ఒకకోటి యెనభై లక్షలు ఖర్చు పెడతామని అన్నారు. ఈ విధంగా దీనిని ఒక కోటి యెనభై లక్షలు అనుకుంటూ పోతే 43 కోట్లలో అది యెన్నవభాగము ? ధరలు రోజురోజుకు పెరిగిపోతున్న ఈ రోజులలో అంచనాలు పెరిగిపోతూ ఉంటే పోచంపాడు యీ శతాబ్దంలో తయారవుతుందా అని అనుమానపడడంలో ఆశ్చర్యం ఉందా ? ఒకకోటి యెనభై లక్షలు ప్రతి సంవత్సరానికి కేటాయిస్తూపోతే అది 43 కోట్లలో యెక్కువ భాగం, యెన్ని సంవత్సరాలలో పూర్తవుతుందని తెలంగాణా మంత్రులు ఆలోచించాలి. డబ్బులేదు, డబ్బు లేదు అంటూ ఒకకోటి యెనభై లక్షలను 40 లక్షలు, 20 లక్షలు చేసి చివరకు దీనికి యేమీ లేకుండా పోతుందేమోనని తెలంగాణా ప్రజలు అనుమానపడడంలో ఆశ్చర్యం లేదు. పోచంపాడు తెలంగాణాకు ముఖ్యమైన ప్రాజెక్టు. చిన్న ప్రాజెక్టు కాదు. దీనిని కట్టకపోతే రాష్ట్రంలో వెనుకబడిన తెలంగాణా ప్రజలు యేవిధముగా ముందుకు వస్తారని ఆలోచించాలి యెలక్ట్రిసిటీ యెక్సుపెన్సను విషయం చూసినా అదే పద్ధతి, రోడ్ల డెవలప్మెంటు అదే పద్ధతి. పోచంపాడు ప్రాజెక్టుకు అదే పద్ధతి. దీని గురించి సరియైన పద్ధతిలోపల ఆలోచించి గవర్నమెంటు మీద ఒత్తిడి తీసుకు వచ్చి పోచంపాడు ప్రాజెక్టుకు ఎక్కువ ధనం కేటాయించడానికి తెలంగాణా మంత్రులు ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. వరంగల్లులో కాకతీయ యూనివర్సిటీ పెడతామని ప్రామిసు చేస్తూ పోయారు. ఈ సంవత్సరం బడ్జెటును గురించి పత్రికలవారు చమత్కరించారు. బడ్జెటులో డబ్బు లేదు, డబ్బు లేదు అని ఆకాశవాణిలోనుంచి వచ్చిన శబ్దంవలె వినిపించిందని అన్నారు. డబ్బు లేదని అన్నప్పుడు ఏమి చెప్పడానికి ఉత్సాహం లేదు, ఉత్సాహం లేదని చెప్పవలసి వస్తుంది. కాకతీయ యూని

వర్సిటీ పెడతామని చెప్పి డబ్బు లేదని అన్నారు. పోస్టు గ్రాడ్యుయేటు స్టడీసు పెడతామని చెప్పి స్థలం నిర్ణయించని యీ సంవత్సరం ప్రారంభిస్తామని అన్నారు. జూను నెల ఆఖరుకు వచ్చింది. ఇంతవరకు ప్రయత్నం జరగడం లేదు. అయితే ఈ పోస్టు గ్రాడ్యుయేటు కోర్సునైనా ఆఖరుకు పెట్టి యూనివర్సిటిని ముందు డెవలపు చేయడానికి ప్రయత్నం చేస్తారా ? యిక్కడ తెలంగాణా మంత్రులు తొందరగా ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను. పోస్టు గ్రాడ్యుయేటు కోర్సు పెడతామని స్థలం చూస్తే ఆ స్థలం బాగు లేదని ఎవరో ఖర్మంచాలక రిప్రజెంటేషను ఇచ్చారని ఆ వంక పెట్టి ఆలస్యం చేయడం భావ్యం కాదు. ఫలానాది మంచిది కాదంటే అది మంచిదని నచ్చచెప్పి ముందుకు పోవచ్చును కదా ? ఇది కాదని అన్నంత మాత్రాన పోతుందంటే మంచిది కాదని చెప్పి అధికారం అక్కడి ప్రజలకు లేదా ? ఆ విధముగా చెప్పినంత మాత్రాన ఆలస్యం చేస్తే ఆ పద్ధతిలో పోస్టుగ్రాడ్యుయేటు కోర్సు రాదేమోననే అనుమానం దీనిలో ఉద్భవించడంలో ఆశ్చర్యం లేదు. తొందరగా పెట్టి యూనివర్సిటీని తొందర తొందరగా ముందుకు తీసుకురావాలని కోరుతున్నాను. తెలంగాణా రీజియనలు కమిటీ క్రిందటి సంవత్సరం 8 లక్షల రూపాయలు కాకతీయ మెడికలు కాలేజీకి శాంక్షను చేశారు. దానిని అప్పటి ఆర్థిక మంత్రిగారు ఎండార్సు చేశారు. అయినప్పటికి కూడా ఇంతవరకు 8 లక్షల రూపాయలలో ఒక్క దమ్మిడి కూడా దానిలో రాలేదు. ముఖ్యమంత్రిగారి దగ్గరకు రాయబారం వెళ్ళాము. తప్పకుండా ఇస్తామని అన్నారు. కొంత భాగం ఇస్తాము డబ్బులేదని అన్నారు. ఇంతవరకు కాకతీయ మెడికలు కాలేజికి దమ్మిడి రాలేదు. కాకతీయ మెడికలు కాలేజి ప్రయివేటు మెడికలు కాలేజి. మంచి పేరు పొంది జాగ్రత్తగా డబ్బు వినియోగించి వృద్ధిలోనికి తీసుకురావాలని ప్రయత్నం........

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి:—అడ్మిషను ఫీజు పెంచారు కదా ?

శ్రీ టి. ఎస్. మూర్తి :—పెంచినప్పటికి ఒక విషయం గుర్తించాలి. గవర్నమెంటు మెడికలు కాలేజీల లోపల ఒక్కొక్క స్టూడెంటుకి 15 వేలు ఖర్చు పెడుతున్నారని లెక్క ఉంది. అడ్మిషను ఫీజు పెంచినప్పటికిని ఈ లెక్కన చూసుకుంటే వసూలు చేసిన 7 లక్షల రూపాయలు 150 స్టూడెంట్సుకి పంచినట్లయితే ఒక్కొక్క స్టూడెంటుకి ఎంత పడుతుందో ఆలోచించండి. మిగిలినది ఎక్కడినుంచి పెట్టుకోవాలనే విషయం ముఖ్యమంత్రి గారికి మనవిచేశాను. క్యాపిటలు ఎక్సపెండిచరు ఉండడంవల్ల అవసరం పడింది. బిల్డింగ్సు లేవాలి. 5-6 లక్షలు ఇస్తే బిల్డింగు కనుక పూర్తి అయితే మాకు వచ్చిన డబ్బుతో కాలేజి కాకుండా పోస్టుగ్రాడ్యుయేటు కోర్సు రన్ను చేయడానికి ఎక్విప్మెంటు పెట్టి రన్ను చేస్తాము. ప్రస్తుతం మట్టుకు గట్టు తీరడానికి 5-6 లక్షలు ఇప్పించవలసినదిగా ప్రార్థించాము. సానుభూతితో తప్పకుండా ఆలోచిస్తారని అనుకుంటాను. అందుచేత చాలా ముఖ్యమైన విషయము. లేకపోతే కాలేజీ పూర్తిగా వెనుకబడిపోయే ప్రమాదం ఉంది. డబ్బు లేదు. 6 వేల నుంచి 7 వేలకు పెంచినా ఇప్పటికే భారమనుకుంటున్నారు. 7 వేలు వసూలు చేస్తున్నారని మర్మార్పు బయలుదేరాయి. 7 వేలకు పెంచనప్పటికి సరిపోదని మనవి చేస్తున్నాను. 5-7 లక్షలు అధమ పక్షం ఉంటేనేగాని ఉన్న బిల్డింగు ప్రోగ్రాము

జరుగదు. మెడికలు బడ్జెటులో దానికోసం కేటాయించవలసినదిగా తిరిగి కోరుతున్నాను. అధ్యక్షా. ఇంక మిగిలినటువంటి విషయాలలో ధరలను గురించి చెప్పవలసి ఉన్నది. అది చెప్పి ముగిస్తాను. రోజురోజుకు ధరలు బ్రహ్మాండంగా పెరిగిపోతున్నాయి. చింతపండు ధర కిలో నాలుగున్నర రూపాయలు. అంటే తక్కెడ 7 రూపాయలు అవుతుంది, వెనుకరోజుల తూకం లెక్కచూస్తే రెండున్నర రూపాయలు కందిపప్పు రు. 2.75 పైసలు శనగపప్పు అని రోజూ రేడియోలో చెబుతున్న అంకెలే నేను కూడా చెబుతున్నాను. రెడియోలో ధరలు ఎందుకు చెబుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఈ రోజు రు. 2.75 పైసలుండి రేపు 3 రూపాయలు చేయండనా ప్రతిరోజూ రేడియోలో చెప్పడం? ధరలు ఎందుకు పెరుగుతాయంటే డిమాండు, సప్లయి అనే ఆర్థిక సూత్రాన్ని మా మీద పెడతారు. మనవద్ద మెటీరియలు లేదంటారు. 5 పర్సెంటు మాత్రమే ఆహార పదార్థాలలో లోటుందని లెక్కలు చెబుతున్నారు. మిలియను టన్నులు పై నుంచి తెచ్చుకుంటున్నప్పటికి 5 పర్సెంటు లోటును భర్తీ చేసుకొనలేక పోతున్నాము. ఎందుచేత? మన విదేశాంగ విధానాన్ని శాక్రిఫైసు చేసి గట్టిగా ఏమీ అనలేక చెమటలు పడుతూ అమెరికానుండి 10 మిలియను టన్నులు ఆహార పదార్థములను తెచ్చుకుంటూ కూడా 5 పర్సెంటు లోటు భర్తీ కాకపోవడానికి కారణం ఏమిటి? డిస్ట్రిబ్యూషనులో లోపం ఉందని ఒప్పుకోక తప్పదు. ఎక్కడయితే రోగం ఉందో అక్కడ మందు వేయకుండా సప్లయి తక్కువ అందుచేత స్కేర్సిటీ వచ్చిందనడం న్యాయం కాదు. సరియైన డిస్ట్రిబ్యూషను ఎందుచేత చేయలేకుండా ఉన్నారని ప్రశ్నిస్తున్నాను. మన రాష్ట్రం నుండి అనేక రాష్ట్రాలకు బియ్యం పంపిస్తున్నాము. పైనుండి S.O.S వస్తుంది. బెంగాలుకు బియ్యంని పంపించండి అని. ముఖ్యమంత్రిగారు ఉదార స్వభావంతో పంపిస్తారు. బీహారు క్షామనివారణ కోసం బజార్లలో బియ్యం వసూలు చేసి బియ్యం పంపిస్తున్నారు. కాని మనం అడిగిన గోధుమలను వారు పంపించడం లేదు. వరంగల్లు జిల్లాకు 4 వేల టన్నులను 2 వేలకు తగ్గించారు. మరి 200 తగ్గించే పరిస్థితి ఉన్నది. బియ్యం పోతున్నాయి. కాని గోధుమలు రావడంలేదు. వస్తాయని ప్రామిసు చేయడం జరుగుతున్నది గాని రావడం లేదు. గోధుమలు చాలా అవసరం. దానికోసం తహసీల్దారు దగ్గరికి, సివిలు సప్లయిసు ఆఫీసుక వెళ్లి ప్రతిరోజు అప్లికేషను పెట్టి 3 కిలోలకు 2 కిలోలకు శాంక్షను తెచ్చుకుంటున్నాను. ప్రతిరోజూ తెస్తున్నాము. కలెక్టరు గారితో మాట్లాడితే cards system ని పెట్టారు. ఆ cards పైన distribution ఒక రోజు యిచ్చిన తరువాత ఇంక సరుకు లేదు అంటారు. Civil Supplies Officer దగ్గరకు పోతే check చేస్తాను అంటారు. Check చేయడములో టైము జరిగిపోతోంది. కాని వచ్చిన గోధుమలను distribute చేయడానికి కావలసిన మెషీనరీలేదు. కోటా తక్కువ వస్తుంది. మనము బియ్యమును ఇతర రాష్ట్రాలకు పంపినా, మనము గోధుమలు తెచ్చుకో లేకపోవడానికి మనబలహీనతే కారణమని మనవిచేస్తున్నాను. గట్టిగా అడిగే పద్ధతి మనలో లోపించినది అనే అనుమానము కల్గుతున్నది ఎప్పుడు ఏది వచ్చినప్పటికి ఎవరో, ఏదో అనుకొంటారేమో అనే భయముతో కేంద్ర ప్రభుత్వాన్ని అడగడం జరగడము లేదు. ఆంధ్రకు గోధుమలు చేరిన నాడే బియ్యము ఇస్తాము అంటే మనకు గోధుమల కోటావస్తుంది.

లేకపోతే artificial famine ఆంధ్ర దేశములో create చేసే పరిస్థితి ఏర్పడుతుంది అని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, నాకు ఇదే బడ్జెటుపై మాట్లాడే మొదటి అవకాశము. సావకాశముగా మాట్లాడడానికి అవకాశము యిచ్చినందుకు అధ్యక్షుల వారికి కృతజ్ఞతలు తెల్పుతూ శలవు తీసుకొంటున్నాను.

Smt. B. Jayaprada Devi :—Mr. Speaker Sir, Supporting the Budget presented by the Hon'ble Chief Minister, I would like to make a few observations. This year's Budget is a unique one in so far as agriculture and power are given their top-ranking priority. Inspite of that Nagarjunasagar project, the only big project which we have, is not given sufficient quota of its share, for in the budget speech the Hon'ble Chief Minister himself had put it that Rs. 8.75 crores which has been alloted would just be sufficient to keep the work going on for another month or so. It is the state of affairs. But still inspite of all the obstacles, agriculture and power are given top priority and I would like to make a submission, if only we had some progressive taxation like taxes on the urban non-agricultural lands and sales-tax on the sale of luxury goods, I think, we would have bestowed some more attention on this mighty project which would give us more production and which is the means to control the prices. The other day, in his budget, the Hon'ble Chief Minister had himself put it that in a State like Andhra Pradesh where economy by and large depends on agricultural production, there is no justification for any slackening of effort on the part of the farmer. It is equally important that there should not be slackening of effort on the past of the Government also to increase the production if we think of controlling prices.

In addition to these mighty projects in the budget where top-ranking priority is given to agriculture and power, I think, minor irrigation should also occupy an important position, Sir. But as things stand, it may be because the backward areas are not given special provision or like the backward commu ity the backward areas also are not provided with special provision. The backward areas of Guntur District-take specially Vinukonda, there is not even a minor irrigation project to its credit Sir, except one on Konkeru at Pichambanda which is almost of not much value. There are many tanks there which are not given any importance and this slackening effort is due to the fact, I think Sir, with my limited knowledge, that the backward areas are not having any special position so far as the developmental activities are concerned.

Again there is a suggestion Sir, on almost a policy, that the Government is going to introduce post-graduate courses at Guntur in which case, it may be a Central scheme (that Agnigundala copper mines) but still I think, the State Government can make up its mind to start a Research Station in Minerals and Mining where there is copper and lead ore. But not a mention of it is made and all this I think is because the backward areas do not have a special provision, Sir.

In a Welfare State, the Departments grow and outgrow also in which case I think, there can be a little pruning of the departmental staff or departments which are not of much use. Instead of

having a flat rate of 10% retrenchment--some of the departments are almost not of much use. There are some most important departments in which retrenchment is effected whereas retrenchment is not touched in the un-important departments. If I may be permitted to say, public Relations and Information Department is one such department and there are also some of these Officers I think, whose work can be adjusted by the others like the Jaggery Development Officers and all those people. I think, if only we can minimise our expenditure on these lines and increase our taxes on urban non-agricultural lands and the sale of proceeds of the luxury goods, we can invest more on some of these irrigation schemes. To my surprise Sir, there are 60 water schemes sanctioned in this year and Vinukonda, of all the others, suffers from want of water almost in all the seasons and it is unfortunate for the people of Vinukonda that they did not find a place in this budget so far as the water works schemes are concerned. I request the Hon'ble Speaker, Sir, not to overlook the backward area like Vinukonda so far as these developmental schemes are concerned.

I think, it is the feature to congratulate ourselves when the other States where there are non-Congress Governments, they are presenting deficit budgets. I think, West Bengal has presented a deficit budget to the tune of Rs. 36 crores and all that. Ours is almost a balanced budget and in view of the amendment presented yesterday to increase the taxes on motor vehicles-non-transport vehicles. I think, we will not be in deficit budget. All these-increase in D. A.-- I think, may cause a little strain to the Budget. Inspite of that, I think, if we can spend a little more on the backward areas it will be of much use in a Welfare State. In a Welfare State Sir, of course, as it was rightly put, the State income should be not more from the taxes, but it should be more from the public undertakings Sir. On this point, I would like to just submit one more point. The people in Vinukonda beyond Gundlakamma become crippled at the age of 40 That is because, I believe, the opinion expsessed by the Orthopaedic Surgeons is that it is due to the defect in the drinking water. Probably this was not brought to the notice of the Government I just request the Government Sir through you, that necessary steps may be taken in conducting scientific investigation. It is an area where there is only dry cultivation and there is no wet cultivation inspite of the fact there is a perennial flow of Gundlakamma river because this water is not tapped for agricultural purposes. That is why, I would like to make a request to the Hon'ble Chief Minister through you Sir, that atleast lift irrigation schemes would help them to grow more and help themselves and in which case to implement lift irrigation schemes, rural electrification of that area is very importent. Hence I request that a backward area like Vinukonda should be given its due share to develop. With these few suggestions Sir, I would like to resume my seat.

Thanking you.

శ్రీ కె. అచ్యుతరెడ్డి (కొడంగల్):—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తూ కొన్ని అబ్జెక్షన్స్, కొన్ని సజెషన్స్ చేయదలచుకొన్నాను

ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి వారు చెప్పిన దానికంటె కొంచెం అధ్వాన్నంగా వుందేమోననిపిస్తున్నది ఇవాళ గవర్నమెంట్ ఎడ్మినిస్ట్రేటివ్ మెషినరి స్టాండ్ స్టిల్ పొజిషన్‌లో వుందేమోననిపిస్తున్నది. వసూలు చేసిన మొత్తం జీతభత్యాలకే సరిపోవడంలేదనిపిస్తున్నది. మన అనుభవం చూస్తే నాకు తెలిసినంత వరకు ఇర్రిగేషన్ డిపార్టుమెంటు, పంచాయితీరాజ్ డిపార్టుమెంటు ఇవన్నీ ఒక దమ్మిడి కూడ నేషనల్ బిల్డింగ్స్‌కు, డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌కు, రోజురోజు జరిగే రొటీన్ మెటర్స్‌కు ఖర్చు పెట్టే పరిస్థితిలో లేవు. పంచాయితిరాజ్ ఎడ్మినిస్ట్రేషన్ చాలా గొప్ప ఎడ్మినిస్ట్రేషన్ అని మనం పెంచుకొన్నాము. వారి జీత భత్యాలకు, జీప్స్‌లో తిరగటానికి వున్న రూల్స్ ప్రకారం అవధిలో మీటింగ్స్ పిలుచుకొంటూ టి.ఎ.,డి.ఎలు తీసుకోటానికి పనికివస్తున్నది. ఒక తీరు టాక్స్ పేయర్ ఓవర్ బర్డెన్ అవుతున్నాడంటున్నారు, రెండో వైపు మీరు ఇచ్చింది చాలడంలేదు, ఇంకా ఎక్కువ అవసరం అని అడుగుతున్నారు. మన మెన్నడైనా టాక్స్ పేయర్ జవాబుదారి మన మీద వున్నదని ఆలోచించామా అంటే లేదు. వారి జీతభత్యాలు, కరువు భత్యాలు సరిపోవడం లేదంటున్నారు. అన్ని ధరలు పెరుగుతున్నాయంటున్నారు. మిగిలినవారు చెప్పినారో లేదో కాని మేము ఎన్నికలలో చెప్పాము. ప్రజలు ఈ దేశానికి ప్రభువులు, మీరే యజమానులు, మీరు ఇచ్చిన ప్రతి పైసాకు లెక్క చెబుతాము. మీకు మేము గుమాస్తాలము అని చెప్పాము. కాని ఈ బడ్జెటు చూస్తే అలాంటి జవాబుదారి వున్నట్లు లేదు. చేసినంత ఖర్చు చేస్తున్నాము. అది చాలడంలేదు, టాక్సులు వేస్తాము అంటున్నారు. అయితే ఒక గుడ్ ఫీచర్ ఈ బడ్జెటులో వుంది, గత మూడు ప్లాన్స్‌లో కొన్ని పొరబాట్లు చేశాము, అన్ ప్రొడక్టివ్ స్కీముల మీద ఎక్కువ ఖర్చు పెట్టాము, అంత రెమ్యునరేటివ్ కాకపోవడం వల్ల మనం ఆశించిన లాభం కలుగలేదు కనుక ఇప్పటికైనా దానిని సరిదిద్దుకోవాలన్న దోరణిలో ముఖ్యమంత్రిగారు ఒక కరెక్ట్ స్టాండ్ తీసుకొన్నారు. దానికి ఆయనను అభినందించాలి. గురువుగారు ఏమి చేస్తున్నారంటే తప్పులు వ్రాసి, వ్రాసిన తప్పులు దిద్దుకొంటున్నారు అనే సామెత ప్రకారం ఇప్పటికైనా దిద్దుకొనే స్టేజికి వచ్చింది. ఆ స్టేజిలోకి రావడం మంచి లక్షణమనే అనుకొంటాను గవర్నమెంటు ఎడ్మినిస్ట్రేషన్ ఎలా వున్నదో చెప్పాలంటే మోట సామెతగా బండాలం లేని కోమటి బాట్లు బద్దించుకొన్నాడు అన్నట్లుంది. దాని ప్రకారమే జరుగుతున్నది తప్ప అంతకంటె ఏమీ లేదు. గత మూడు ప్లానుల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని వేస్ట్‌ఫుల్ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించుకొంటూ ఎవైలేబుల్ రిసోర్సెస్‌ను ప్రొడక్టివ్ మీన్స్ కొరకు ముఖ్యంగా ఎగ్రికల్చర్‌కు ఉపయోగించాలని దృష్టిలో పెట్టుకొని ముందుకు వచ్చిన ఈ బడ్జెటును అభినందించక తప్పదు. ఈ కరెక్ట్ స్టాండ్ తీసుకొన్నందుకు ముఖ్యమంత్రిగారిని కంగ్రాట్యులేట్ చేస్తున్నాను.

ఇక, తెలంగాణా గురించి మాట్లాడాలంటే 1960వ సంవత్సరం నుండి తెలంగాణా ప్రాంతం నుండి వచ్చిన ప్రతి ఎమ్. ఎల్. ఎ. కూడ రీజినల్ ఇంబాలెన్స్ గురించి ఖచ్చితంగా మాట్లాడుతున్నారు. తెలంగాణా బాక్‌వర్డ్ రీజియన్, ఈ ప్రాంతానికి ప్రయారిటీ ఇచ్చి రీజినల్ ఇంబాలెన్స్ తొలగించాలని అవకాశం వచ్చినప్పు

డల్లా చెబుతూనే వున్నాము. కాని అది అరణ్య రోదనంగా తయారైనది. ఎవరూ కూడా దీనిని లక్ష్యపెట్టటం లేదు. వాసుదేవరావుగారు చెప్పారు. తెలంగాణా ప్రాంతంలో 50 కోట్లు డెఫిషిట్‌గా ఖర్చు పెట్టారు. నేను తెలంగాణా రీజినల్ చైర్మన్‌గా వున్నప్పటి నుండి కోరుతూనే వున్నాము. మా సర్‌ప్లస్, మా సెక్యూరిటీస్ 22 కోట్లను ఖర్చు పెట్టండి అని కోరితే చాలా ప్రయాస మీద ఒప్పుకోవడం జరిగింది. ఫిక్త్ ప్రోగ్రాంలో నాలుగు సంవత్సరాలలో ఖర్చుపెడతామన్నారు. కుడి చేతిలో పెట్టి ఎడమ చేతితో తీసుకొన్నట్లు నాలుగు సంవత్సరాలలో 22 కోట్ల సర్‌ప్లస్, సెక్యూరిటీస్ పోయి 25 కోట్లు అయింది ప్రతి సంవత్సరం ఒక కోటి రెండు కోట్లు డెఫిసిట్‌లో పడుతున్నాము. దాని పరిస్థితి ఏమిటో తెలియదు. మా అదృష్టం అనండి, దురదృష్టం అనండి, తెలంగాణా రీజియన్ ఐరనీ ఆఫ్ ఫేట్ అనండి బాపట్ల పొలిటీషియన్ with his ever-changing theories he has got to guide the destinies of Telengana Region. It is the irony of fate for the Telengana Region, ఆ తీరుగా జరుగుతున్నది బడ్జెట్టులో అదనంగా తెలంగాణా రీజిన్‌కు పెట్టినట్లు లేదు, అందుచేత ముఖ్య మంత్రిగారిని మీ ద్వారా .......

శ్రీ వి. బి. రాజు :—ముఖ్యమంత్రిగారిని అడగండి.

శ్రీ కె. అచ్యుతరెడ్డి :—వారు తగినవారు కాబట్టి వారినే అడగాలి. కొరతను తగ్గించడానికి ఏదో పన్నులు వేస్తున్నాము అంటున్నారు. Unfortunately, Revenue Minister is not an agriculturist. He has not identified himself to be an agriculturist. His outlook was never an agricultural orient. He was out and out an industrialist. His outlook was industrial orient and he was to spread these industries at the cost of agriculture.

Mr. Deputy Speaker :—The hon. Member said the other day that he was an Engineer.

Sri K. Atchuta Reddy :—Yes. That is why, he is, of course, more akin to the industries than to agriculture.

Sri V. B. Raju :—Sir, I do not know what I am.

శ్రీ కె. అచ్యుతరెడ్డి :—అదనపు పన్నులు వేయడానికి discussion ఉంటుం దన్నారు. మాకు అవకాశం వస్తుందో లేదో, ఆ చర్చలలో పాల్గొనడానికి తెలియదు. After all, the highest legal authority has given the verdict. మనము దానిని honour చేయకుండా ఉంటే ప్రజల విశ్వాసం పోతుంది. ప్రజలు ఏమి అనుకొంటున్నారు. "ఈ ప్రభుత్వం మా రెస్క్యూ రాకపోయినా కోర్టులు వచ్చాయని" అనుకొంటున్నారు. దీనిని honour చేయకుండా twist చేయడం మంచిదికాదు. అలాగే రిట్రాస్పెక్టివ్ లెజిస్లేషన్ కూడ చేయడం మంచిదికాదు. (హర్షధ్వానాలు-ప్రతిపక్ష సభ్యుల నుంచి). తెలంగాణాలో ఎక్కు-జాగీర్లు ఉన్నాయి. రెగ్యులర్ తరహా క్రింద, వాటిని పట్టించుకొన్న వాళ్లు ఎవరూలేరు. అయితే Additional Assessment లో వాటికి కొంత relief వచ్చింది. నా own case లోనే 30 రూపాయలు pay చేస్తూఉండేవాడిని. అది maximum 21 రూపాయలకు వచ్చింది.

ఇప్పుడు దానిమీద 35% అంటే, ఇదివరకు ఉన్నదానికంటె ఎక్కువ అవుతుంది. ఎమోషనల్ ఇంటిగ్రేషన్ అని అంటున్నారు. Yesterday the Chief Minister said that we are politicians. Of course, we are in the process of integrating and dis-integrating, melting and of course, becoming solid, etc. మాకు ఏమీ rules regulations లేవు. Anything can happen when a senior becomes a junior or a junior becomes a senior or anything. ఇది కనుక services మీద reflect అయితే-అది రాష్ట్రానికే మంచిది కాదు. ఇంటిగ్రేటెడ్ సీనియారిటి లిష్టు సరిగాలేదు. కేంద్ర ప్రభుత్వం ఒకటి చెబుతోంది. మనకు తోచినట్లు మనం అమలు చేస్తున్నాము. ఈ మధ్యలో 10% cut వస్తోంది. మంత్రుల వెంట మంత్రులు వస్తూనేఉన్నారు కాని కొంతమంది ఉద్యోగస్తులను రిట్రెంచ్ చేస్తున్నారు. 16 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సును రివర్టుచేశారు. దురదృష్టవశాత్తు Chief Minister గారు ఇంటర్‌వీన్ కాలేదు. వారు కోర్టుకు పోయారు. When we thought of emotional integration and all those things, after all, these bickerings and bitterness should be avoided as early as possible. 1956 లో ఉన్న తెలంగాణా, ఆంధ్రా ఉద్యోగస్తుల రేషియోను పాటించడంలేదు. కొంతవరకు అయినా సరియైన న్యాయం జరుగుతుందని, నేను యిక్కడ చెబుతున్నాను. కొంతవరకు న్యాయపద్ధతిలో ఆలోచిస్తే దీనిని సర్దుకోవచ్చు. సాధ్యమైనంతవరకు ముఖ్యమంత్రిగారు personal interest తీసుకొంటే వీటిని సర్దుకోవచ్చు అని నా అభిప్రాయము.

శ్రీ ఎం వీరరాఘవరావు :—అధ్యక్షా ! ఈ నాల్గవ ప్రణాళికలో 562 కోట్లు ఖర్చు పెడుతున్నట్లుగా ముఖ్యమంత్రిగారు బడ్జెటులో చూపించారు. ఈ సంవత్సరం 94 కోట్లు ఖర్చు చూపించారు. నేను ఇప్పటికి 5 సంవత్సరాల నుంచి అసెంబ్లిలో వున్నాను. ఇప్పటికి 15 సంవత్సరాల క్రితము తూర్పు గోదావరి జిల్లాలో ఏలేరు రిజర్వాయరు అనే ఒక ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఎస్టిమేట్సు వేశారు. అప్పటి ధరవరలు ప్రకారం రెండు కోట్ల రూపాయలకు ఎస్టిమేట్సు వేశారు. తదుపరి రేట్లు పెరిగిపోయిన తరువాత, ఆ ఎస్టిమేట్లు 4 కోట్ల 40 లక్షలకు పెంచారు. గత 20 సంవత్సరాల నుంచి దేశాభివృద్ధి కార్యక్రమాలలో మన ప్రభుత్వం ఎన్నెన్నో రూపాలలో పాల్గొంటూ ఉన్నా, ఈ ఏలేరు రిజర్వాయరు పథకానికి, యింతవరకు ముక్తి రాలేదు. ఇంతవరకు ఆ పథకం అమలు చేయడానికి పూనుకోలేదు. ముఖ్య మంత్రి గారు అన్ని ప్రాంతాలను సమదృష్టితో చూచి అభివృద్ధి కార్యక్రమాలను చేబట్టడం వారిధర్మం, అని నేను భావిస్తున్నాను. ఏలేరు రిజర్వాయరుకు అయ్యే ఖర్చును అభివృద్ధిలెవి క్రిందవేసి, ఆ వచ్చిన డబ్బుతో నిర్మించండి. ఎకరాకు 50 రూపాయలు చొప్పున వేస్తే సుమారు 50 లక్షలు వస్తుంది. దానిని అడ్వాన్సుగా యివ్వడానికి రైతులు సిద్ధంగా ఉన్నారు. అక్కడ ఉన్న ఆ నాలుగు తాలూకాల ప్రజలు Betterment levy advance గా యివ్వడానికి సిద్ధంగా ఉన్నారు. దానితో ప్రభుత్వం ముందుకు వచ్చినట్లయితే, ఆ రిజర్వాయరు నిర్మాణం సులభతరం అవుతుంది. ఆ రైతుల సహకారం కోరడం ప్రభుత్వబాధ్యత అని అది తెలుసుకోవాలని నేను ముఖ్యమంత్రి గార్ని కోరుతున్నాను. డబ్బు లేదులేదు అంటే మిగతా ప్రాంతా

లకు ఏ విధంగా ఖర్చు పెడుతున్నామో ఒక పర్యాయం వెనక్కు తిరిగి చూచుకుంటే ప్రతి ఒక్కరికీ తెలుస్తుంది. తూర్పు గోదావరిలో మెట్ట ప్రాంతాల Scheme ను గురించి దాదాపు 15 సం॥రాల నుంచి నిర్లక్ష్యం చెయ్యడం చాలా విచారించతగ్గ విషయం. అందుచేత ఈ scheme కు పాత ఆయకట్టుదారులు 50 రూ॥లు betterment levy pay చెయ్యడానికి సిద్ధంగా వున్నారు కాబట్టి ఈ కార్యక్రమాన్ని చేపట్టి తొందరలో ముఖ్యమంత్రి గారి హస్తాలతో శంఖుస్థాపనచేసి ఈ పథకాన్ని చేపట్టి ప్రజల గౌరవమన్ననలను పొందమని ముఖ్యమంత్రిగారినికోరుతున్నాను. మేము డబ్బు ఇవ్వడానికి సిద్ధంగా వున్నా, ముఖ్యమంత్రిగారు నిర్లక్ష్యం చూపడం, మా ప్రాంతంపై ఈర్ష్య, కోపంతోవున్నారని భావించాలిగానీ, వేరే కారణంలేదు. ఈ సంవత్సరంలో ఈ కార్యక్రమం చేపట్టి ఏలేరు రిజర్వాయర్ ను, Existing ఆయకట్టు దారుల వద్ద betterment levy collect చేసి work start చెయ్యాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. వర్షాలు లేవు అటువంటి ప్రాంతాలలో డబ్బు ఎక్కువ ఖర్చు ఔతుందని ముఖ్యమంత్రి గారు బడ్జెటులో చూపించారు. గత మార్చి నెలలో ప్రవేశపెట్టిన బడ్జెటు సమయంలో కూడా call attention motion ప్రవేశపెడుతూ రెవిన్యూమంత్రిగారు తూర్పుగోదావరి జిల్లాలోని 20 గ్రామాలు కరువువల్ల పంటలు లేవని జిల్లాకలెక్టరు రిపోర్టువల్ల తెలుస్తోంది. అందుచేత 12 లక్షల రూపాయలు ఆ 200 గ్రామాలలో famine works చెయ్యడానికి కావాలని కోరగా తొందరలో sanction చేయిస్తానని రెవిన్యూ మంత్రిగారు కూడా ప్రకటించారు. కాని 12 లక్షల రూపాయలు కాదుకదా 12 వేల రూపాయలు famine work కు కూడా allot చెయ్యలేదు. అవి మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు వర్షాలుకురువని ప్రాంతాలలో నిర్మాణకార్యక్రమాలు చేపట్టాం, సమయ కార్యక్రమాలు చేపట్టాం చాలా ఖర్చుపెడుతున్నాం అని బడ్జెటులో చెప్పడం, తూర్పుగోదావరిజిల్లాలోని 200 గ్రామాలలో కరువుకు ఏవిధమైన allotment యివ్వకుండా సహాయకార్యక్రమాలు చెయ్యకుండా ఉన్నారు అంటే ఏకారణాలవల్ల ఈ రకంగా నిర్లక్ష్యభావం చూపుతున్నారో నాకు అర్థంకావడంలేదు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. చాలాకార్యక్రమాలకు చాలాడబ్బు కేటాయించారు. కరువుప్రాంతాలలో వర్షాలు పడనికారణంవల్ల కరువు ఏర్పడుతోందని చెపుతున్నారు. పంటలు బాగాపండే ఆంధ్రప్రదేశ్ లోనే బియ్యం దొరకడంలేదు. దొరికితే హెచ్చురేటుయిస్తే- 67 నయాపైసలు kg. రేటు బియ్యానికి రు 1-4-0 యిస్తేగాని దొరకడంలేదు. ఇటు రైతులవద్దనుంచి procurement చేసి కఠినంగా ధాన్యాన్ని సేకరించి ప్రభుత్వం అమ్ముతోంది. అటు వర్తకులు, మిల్లర్సు కూడా కఠినంగా దండించి ప్రభుత్వం నిర్ణయించినరేటుకు బియ్యాన్ని అమ్మించడంలేదు. ఉభయత్రా మినహాయించకుండా సామాన్య ప్రజానీకం చచ్చినా బ్రతికినా నాకు నిమిత్తం లేదు అని విడిచిపెట్టడం చాలా అధర్మం. అందుచేత ప్రభుత్వమే కొంతడబ్బు subsidy గా యిచ్చి ఆ subsidy రేటుకు రైతులు, మిల్లర్లవద్దనుంచి సేకరించి ప్రజానీకానికి supply చెయ్యడం ప్రభుత్వ ధర్మం. బియ్యాన్ని నిర్లక్ష్యభావంతో చూడటం విచారించ తగిన విషయం. ప్రతిమనిషికికూడా నిత్యావసరవస్తువు బియ్యం. ప్రత్తిపాడు, తుని, రాజమండ్రి, పిఠాపురం తాలూకాలలో బియ్యం దొరకడంలేదు.

కోటాలు తగ్గిపోయాయి. మాజిల్లాలనుంచి కొన్ని వేలటన్నులు యితరజిల్లాలకు యితర ప్రాంతాలకు ఎగుమతిచేస్తున్నారు. ఆవిధంగా జిల్లాలోని ప్రజానీకం బియ్యం దొరకక నానాయాతనలు పడుతున్నారు. మంచిబియ్యాన్ని యితరజిల్లాలకు పంపించి ఈ జిల్లాలోని ప్రజానీకానికి బియ్యం supply చెయ్యక వాళ్ళు చస్తున్నా కనుక్కోవడం లేదు. అట్లా supply చేసే పూచీ ప్రభుత్వానికి ఉండాలని, తగుచర్య తీసుకొని ప్రజలయొక్క కష్టాలలో పాల్గొనాలని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ప్రవేశించి ఇది గంగపాలుఔతుందని మనవిచేస్తున్నాను. బియ్యం సమస్యగురించి ప్రభుత్వానికి ఎన్నిసార్లు చెప్పినప్పటికీ కించితయినా పట్టించుకోకుండా నిర్లక్ష్యభావంతో ఉండటంచేత ప్రజలు మలమల మాడిపోతున్నారు. యితరజిల్లాలకు ఎగుమతిచెయ్యకపోతే మాజిల్లాకలెక్టరు వాస్తవాలను తెలుసుకొని మాజిల్లాలోని కరువుప్రాంతాలకు ఎంతెంత కేటాయించాలో తెలుసుకొని, మీరుయిచ్చే ఆర్డరు జారీచేస్తే ఒకవిధమైన న్యాయం జరుగుతుంది. అక్కడవుండే ప్రజానీకానికి కావలసిన బియ్యం సంగతి అటుంచి- ఇన్ని వేలటన్నులు కేరళకు 10 వేల టన్నులు యింకొకజిల్లాకు పంపించాలని ఆర్డర్సు జారీచేసి అక్కడి బియ్యం సమస్యను పట్టించుకోకుండా వదలిపెట్టడం అనేటటువంటిది అంతకంటే ఘోరఅన్యాయం యింకొకటిలేదని మనవిచేస్తున్నాను. కనుక ఈ బియ్యం గురించి ప్రజానీకం మలమలమాడిపోతున్నారు. ప్రజలకష్టాలు ప్రభుత్వం గుర్తించి వాటి నివారణకు కంకణంకట్టుకుంటేతప్ప లేకపోతే ప్రభుత్వం ఉందాలేదా అనే ప్రజలకు అనిపిస్తోంది. కనుక ప్రభుత్వం వెంటనే తగుచర్య తీసుకొని ఆంధ్రదేశంలోని మూడుకోట్ల 43 లక్షల ప్రజానీకం కన్నబిడ్డలవలె ముఖ్యమంత్రిగారు పరిపాలన సాగించి ప్రజలమన్ననలను పొందాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న:—అధ్యక్షా, గౌరవనీయమైన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్టును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. మనదేశం పూర్తిగా agricultural country. ప్రప్రథమంగా agriculture లో ఈ బడ్జెట్టు ప్రవేశపెట్టబడింది.Socialist పద్ధతిపైన-Socialist Budget అనుకోండి. ఈ ప్రతిపాదన మొదట agriculture లో ముఖ్యమంత్రిగారు ప్రారంభించినందువల్ల నేను చాలా సంతోషిస్తున్నాను. అది ఎట్లాఅంటే శాశ్వతంగా కరువు ఉన్నటువంటి ప్రాంతాల్లో- రాయలసీమ అనంతపురం జిల్లాలలో ఈ తరాలు ఒకటి, రెండు అణాలు. 4, 6, 8, 12 అణాలు. ఒకరూపాయి చాలాబాగాఉన్నాయి. ఇంచుమించు అనంతపూరు జిల్లాలో 10 అణాలు భాగంఉన్న తరాలు కలిగినటువంటి భూములు ఉన్నాయి. అది పనికిమాలినవి, సాగుకు లాయకీకానటువంటివి ఉన్నాయి. దాన్నిబట్టిచూస్తే ఇది Socialist Budget అంటున్నాను. రెండుఅణాలు తరంఉండే భూమికి 80 ఎకరాలు ఉండేరైతుకు శిస్తు మాఫీ యిస్తున్నారు. నాలుగుఅణాలు తరంఉండే భూమికి 40 ఎకరాలు ఉండే రైతుకు శిస్తు మాఫీ యిస్తున్నారు. 6 అణాలు తరంఉండే భూమికి $27\frac{1}{2}$ ఎకరాలు భూమిఉండే రైతుకు శిస్తుమాఫీ యిస్తున్నారు. 8 అణాల తరంఉండే భూమికి 20 ఎకరాలు ఉండే రైతుకు శిస్తుమాఫీ 12 అణాల తరం వుండి $12\frac{3}{4}$ ఎకరాలువుండే రైతుకు శిస్తు మాఫీ చేస్తున్నారు. ఒక రూపాయి తరం వుండే భూమికి 10 ఎకరాలు వుండే రైతుకు శిస్తు మాఫీ చేసున్నారు. కాబట్టి నేను ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమిటంటే-ప్రప్రథమంగా

agricultural socialist పద్ధతిని ప్రవేశపెట్టారు. కాబట్టి అన్ని రంగాలలోను స్వల్ప ఆదాయం వచ్చే ఉద్యోగులకు ఇటువంటి శిస్తు మాఫీ చెయ్యడానికి ప్రయత్నం చెయ్యాలని ముఖ్యమంత్రిగారిని cabinet ని ప్రార్థిస్తున్నాను. తుంగభద్ర ఎగువ కాల్వ రెండవ దశకు బడ్జటులో 125 కోట్లు కేటాయించారు. రెండవ stage వచ్చి ఉరవకొండ, గుంతకల్లులో 9వ distributory ని take up చెయ్యడానికి ప్రారంభించారు. కట్టలేకుండా నిలబడిపోయింది. వెంటనే కేటాయింపు చేస్తే పని ప్రారంభించడానికి నీరు సేద్యానికి యివ్వటానికి వీలు లేకుండా ప్రత్యేకంగా నీళ్ళు 12 వేల ఎకరాల నీరు ఉంచే అవకాశం ఏమవుతుంది. కాబట్టి వెంటనే కేటాయింపు చేసి speedup చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గత 1966 సంవత్సరంలో ఇదే బడ్జెటు సమావేశంలో ఒక question in time లో మంత్రిగారిని అడిగాను. శాశ్వత కరువుల నివారణకు district కు district కు వుండే imbalances పోగొట్టడానికి, రాయలసీమలోను మొత్తం state లోను దాన్ని eradicate చెయ్యాలని కోరాను. ముఖ్యమంత్రిగారు Central Delhi లో National Development Council లో దాన్ని గురించి ప్రస్తావించారు. అక్కడ యిస్తే లాభంలేదు. 5, 6 కోట్లు యిచ్చి ఒక ప్రణాళిక ద్వారా పోగొట్టడానికి అవకాశం వుంటుంది. అంతవరకు లేదని చెప్పారు.

తద్వారా ఆ విధంగా మన ముఖ్యమంత్రిగారు 1966వ సంవత్సరంలో తిరుపతిలో Southern States Chief Ministers ఆహ్వానించి, నాయకత్వం వహించి శాశ్వత కరువు నివారణ గురించి చర్చించినందుకు నేను వారిని అభినందిస్తున్నాను. ప్రధాన మంత్రితో కూడా యిదే విషయమై మన ముఖ్యమంత్రిగారు agriculture మంత్రిగారు మాట్లాడినట్లు. 30, 60 కోట్లవరకు దానికి సహాయంచేస్తే దానికి అవకాశం వున్నట్టు తెలుస్తున్నది. కాబట్టి దానిగురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను State Government Scientific people తోను, రైతాంగ నాయకులతోను కలసి 20 సంవత్సరాలకు రూ. 600 కోట్లు పెట్టి ఒక plan ను, ప్రతి సంవత్సరం agriculture ద్వారాను, Industry ద్వారాను కేటాయింపు చేసేట్లు తయారు చేయించి implement చేసి 15 యేండ్లైనా, 20 యేండ్లైనా సరే శాశ్వతంగా కరువు లేకుండా వుండేదానికి ప్రయత్నం చేయాలని నేను ఆశిస్తున్నాను. ఇప్పుడు immediate గా Bore wells ప్రారంభం చేయాలి కనీసం 100 sets అయినా immediate గా supply చేయాలి. మనం Projects క్రింద కావలసినంత డబ్బు ఖర్చు పెడుతున్నాం. కాని భూముల సాగులోనికి రాకుండా పోతున్నాయి. బుల్డోజర్సు లేక reclamation చేయలేకుండా పోతున్నారు. చెడిపోయిన బుల్డోజర్సును వెంటనే సరిచేసి యింకా ఎక్కువ తెప్పించాలి. నాగార్జున సాగరుకు, మిగతా Projects కు ఏ విధంగా special drive యిస్తున్నారో ఆ విధంగా చేసి సాగుకు లాయకీ చేసి అధికోత్పత్తికి తోడ్పడాలని నేను కోరుతున్నాను.

పోతే, కాంటూరు బండింగు విషయం వున్నది. కొద్ది వర్షాలు వచ్చేవాటికి కాంటూరు బండింగు వేస్తే నీరు నిలబడి తేమ నిలబెట్టుకోవడానికి అవకాశం

వుంటుంది కనుక వాటిని వేస్తే బాగుంటుంది. మహారాష్ట్రలో 105 ఎకరాలకు కాంటూరు బండింగు వేస్తే మనరాష్ట్రంలో 5 ఎకరాలకు చేసారు. కనుక ప్రధమంగా preference యిచ్చి immediate గా ఈ కాంటూరు బండింగ్‌ను take up చేయాలని కోరుతున్నాను. Ground water survey లో by using electrical device which is able to locate water level at the depth of 5 miles. ప్రయత్నించిరి కాబట్టి ఈ రాయలసీమలో నీళ్ళు లేని, వర్షాలు లేని ప్రాంతాలకు ప్రత్యేకంగా యిటువంటి mechinery ఉపయోగించి ఎక్కడెక్కడ ఈ ground water ను tap చేయడానికి వీలున్నదో survey immediate గా చేయించాలని నేను కోరుతున్నాను.

రైతులు అప్పులు తీసుకోవాలంటే enquiry సమితిలో వుండే ఉద్యోగులు చేసిన తరువాత Land Mortgage Bank ఉద్యోగులు కూడా చేయాలి. ఈ అప్పు తీసుకునే రైతు పరిస్థితి ఎట్లా వున్నదంటే పుట్టిన నాడు అప్పు అడిగితే చచ్చే నాటికి వస్తుంది. ఆ పద్ధతి లేకుండా—యిప్పుడు వ్యాపారస్తులు immediate గా stock పెట్టి ఒక్క దినంలో అప్పులు తెచ్చుకుంటున్నారు—ఆ విధంగా ప్రభుత్వం రైతుల ఆస్తులను లెక్కాబారం చేయించి, ఖరీదు కట్టించి ఆ రైతులకు ఒక pass-book యివ్వాలి. ఆ pass book ను బట్టి బ్యాంకులు అప్పు యిచ్చేదానికి అవకాశం కలిగిస్తే immediate గా ఈ రైతాంగం అప్పు తీసుకుని సకాలంలో విత్తనాలు, ఎరువులు తీసుకునే దానికి, ఎక్కువ ఉత్పత్తి చేసేదానికి అవకాశం వుంటుంది కనుక అట్లా చేయాలని కోరుతున్నాను.

పోయిన సంవత్సరం ఉరవకొండలో protected water scheme కు Central clearance యిచ్చారు. దానికి ప్రత్యేకంగా ఒక Division కూడా వేశారు ; tenders call for చేశారు ; Contractors కు కూడా యిచ్చినట్లు తెలుస్తున్నది అయితే అంతవరకు పని ప్రారంభించ లేదు. ఉరవకొండ వద్ద వున్న కన్నెకోట్ల tank నుంచి 16 గ్రామాలకు నీళ్ళు పోతాయి. కాబట్టి వెంటనే ఈ నీరు లేని గ్రామాలకు Central clearence వచ్చింది కనుక 2, 3 సంవత్సరాలల్లో complete చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. పోతే వెనుకబడిన ప్రాంతాల్లో industries లేకుండా పోతున్నాయి. అనంతపురం జిల్లాలో అసలు industry ప్రారంభించడమేలేదు. వున్నది కూడా పోతున్నట్లు కన్పిస్తున్నది. Oil technology industry వుంది. అది కూడా పోతోంది. శాశ్వత కరువుకు గురి అయ్యే ప్రాంతాల్లో పండే commercial crops ప్రత్తి, వేరుశనగ మొదలైనటువంటి వాటికి allied Industries పెట్టి ముడి సరుకులు పోకుండా, వస్తు రూపేణా బయటికి పోతే unemployment తీరేదానికి అవకాశం వుంటుంది, తరువాత economic development కు అవకాశం వుంటుంది గనుక అటువంటి industries కి పెట్టడానికి ప్రభుత్వం ఆలోచించాలని కోరుతూ నాకు ఈ అవకాశాన్ని యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ యమ్. వెంకటనారాయణ (ఏలూరు) :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు పెట్టిన బడ్జెటును నేను హృదయపూర్వకంగా ఆమోదిస్తున్నాను. దానిలో పేదవారిపై

పన్నులు లేవని చెప్పడానికి ప్రబల నిదర్శనాలున్నాయి. అందుచేత యిది అభివృద్ధి దాయకమైన budget అని చెప్పడానికి సాహశిస్తున్నాను, గర్విస్తున్నాను. అంతే కాకుండా ఈ budget లో అత్యధిక మొత్తం విద్యుచ్ఛక్తికి కేటాయించింది. ఏ ప్రభుత్వం అయితే తన budget లో అత్యధిక మొత్తం దీని క్రింద కేటాయించిందో అది అభి వృద్ధిదాయకమైన budget అని చెప్పడానికి ఎంత మాత్రం సందేహంలేదు. ఈ budget ను పరిశీలించినట్లయితే ఈ పద్దు క్రింద 32 కోట్ల రూపాయలు దీనికి కేటాయించింది. మిగిలిన పద్దుల క్రింద కంటె చాలా రెట్లు ఎక్కువ ప్రత్యేకించడం జరిగింది. అందుచేత యిది చాలా అభివృద్ధిదాయకమైన budget అనడంలో సందేహం లేదు. ఏ దేశంలో విద్యుచ్ఛక్తి అభివృద్ధి చెందుతుందో ఆదేశం, అభివృద్ధి చెందుతుంది. ఆ ప్రభుత్వం ప్రజల మన్ననలను ప్రశంశలను పొందుతుంది. ఈ budget లో అంకెల గారిడీ అని, అభివృద్ధి చాలా తక్కువ అని ప్రతిపక్షనాయకులు చాలామంది విమర్శించారు. అయితే దానికి సమాధానం ఈ budget ప్రసంగంలో వుంది. మూడవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభం నాటికి విద్యుచ్ఛక్తి 213 మెగావాట్లు వుంటే, ముగింపు నాటికి 292 మెగావాట్లుకు పెరిగింది. ఇది అభివృద్ధి కాదా అని అడుగుతున్నాను. అదే విధంగా నాల్గవ ప్రణాళిక అంతానికి 983 మెగావాట్లకు పెంచా లని అంచనా వేశారంటే అది కేవలం ప్రతిపక్షాలు అంకెల గారిడీ అని అనాలని అంటు న్నారనే భావం కలగకమానదు. పేద ప్రజలకు 10 రూపాయల శిస్తు Land Revenue తగ్గించామంటే దానికీ ఆక్షేపణే, stamp duty వేశామంటే దానికీ ఆక్షేపణే, Motor Vehicles మీద levy పెంచామంటే దానికీ ఆక్షేపణే. 20 వేలు పెట్టి ఎంబాసిడర్ కారు కొన్నవాడు రోజుకు 15 పైసలు భరించడం సాధ్యంకాదా అని నేను అడుగు తున్నాను. నిన్న అసమ్మతి ప్రదర్శనలవరకు పోయిందంటే—అది కేవలం చౌకబారు ప్రచారానికి కాదా అని అడుగుతున్నాను. నిర్మాణాత్మకమైన విమర్శను చేస్తే ముఖ్య మంత్రిగారు కాని కాంగ్రెసు ప్రభుత్వం గాని హర్షిస్తుంది. తాతాలు, బిర్లాలపై పన్ను విధించినప్పటికీ వారు వ్యతిరేకిస్తారనే అభిప్రాయం కలుగుతున్నది. కాని ఆ విధంగా చేయవద్దని మనవి చేస్తున్నాను. కాంగ్రెసు ప్రభుత్వమంటే - పన్నులు వేసే ప్రభుత్వ మన్నవారిలో నేను కూడా ఒకప్పుడు వున్నాను. ఈనాడు దేశంలో 9 రాష్ట్రాలలో కాంగ్రేసేతర ప్రభుత్వాలు యేర్పడినవి. ఆ ప్రభుత్వాలేమి చేస్తున్నాయో పత్రికలలో ప్రజలందరూ చదువుతున్నారు. ఆ రోజు ద్రౌపదికి అయిదుగురు భర్తలు మాత్రమే కాని యీనాడు కేరళ ముఖ్యమంత్రి, బెంగాల్ ముఖ్యమంత్రి అజయ ముఖర్జీ గార్లకు పదిమంది భర్తలు. అంతే-వారి ప్రభుత్వాలు 10 పార్టీల కలయికతో యేర్పాటు చేశారు. వారి మేధస్సునంతనుపయోగించి పన్నులు లేకుండా చేస్తారేమో అను కున్నాను.

శ్రీ సి.వి.కె. రావు:—ఒక రాష్ట్ర ప్రభుత్వంపై యిలా విమర్శ చేయవచ్చునా?

శ్రీ యం. వెంకటనారాయణ:—ఆ ప్రభుత్వాలు పన్నుల భారం లేకుండా చేస్తుందనుకొన్నాను. కేరళలో Sales Tax 3½ కోట్ల రూ.లు పెరిగింది. Sales Tax తో పాటు యితర taxes కూడా పెంచడం జరిగింది. బెంగాల్ లో భూమిశిస్తు రద్దు చేశామన్నారు. దానికి మించిన పన్ను Income Tax. అలాంటి దానిని తీసుకురా

పోతున్నామని అన్నారు. రైతులు కూడా Income tax Department చుట్టూ తిరగాలని మీ అభిప్రాయమా అని అడుగుతున్నాను. అలా జరుగుటకు వీలులేదు. కాంగ్రెసు ప్రభుత్వ హయాములో జరుగనివ్వము. బీహారులో education cess నాలుగు రెట్లు పెంచారు. కాంగ్రెసు ప్రభుత్వం ప్రజలకు అనేక విధాల సౌకర్యములు కలుగజేసినది. దానికి మాత్రమే యికమీదకూడ చేయుటకు అవకాశమున్నదని మనవిచేస్తున్నాను. అమెరికా అప్పుల కొరకు చేతులు జాస్తున్నారని ప్రతిపక్షులవారంటున్నారు. అలాంటి అమెరికానుండి రష్యా గోధుమలు దిగుమతి చేసుకొన్న సంగతి వారు చెప్పరు. చైనా వారు అమెరికానుంచి రకరకాల ముడి పదార్థాలను తెప్పించుకొని వారు వ్యాపారం చేసుకుంటున్నారు. అప్పులు తెచ్చుకొనుట అవసరం. కాని అవి సద్వినియోగమవుతున్నాయో, లేక దుర్వినియోగమవుతున్నాయో పరిశీలన చేయాలి.

పశ్చిమ గోదావరి జిల్లా భారత దేశానికి అన్నపూర్ణ వంటిది. అదిలేనిచో మరేదీ లేదని మనవి చేస్తున్నాను. అలాంటి ఆంధ్ర దేశంలో యీ రోజున అక్కడ బియ్యం కరువైనవి. ఎందువల్లనంటే — ఎగుమతి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రిగారి దాతృత్వంవల్లనో, లేక మెతకతనంవల్లనో ఆంధ్ర రాష్ట్రంలో పంచదార దొరుకుటలేదు. అయిదువేల టన్నుల పంచదార కోటా ఒకేసారి తగ్గించారని బడ్జెటు ప్రసంగంలో చెప్పారు. మనం బియ్యం పంపుతున్నప్పుడు పంచదార ఎందుకుగాను పంపించరు? ఈ విషయంలో దబాయించి అడగాలని మనవి చేస్తున్నాను. పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ రోజు బియ్యం రూ. 1.25 పైసలకు అమ్మడం జరుగుతున్నది. అన్నపూర్ణయైన మా జిల్లాను పీడిస్తే అది అసంపూర్ణమవుతుందని మనవిచేస్తున్నాను. కృష్ణా జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లాలను ఒక జోనుగా చేయాలని మనవి చేస్తున్నాను. ఏలూరుకు-కైకలూరుకు మధ్యగా కొల్లేరు పైగా రోడ్డు నిర్మాణానికి proposals ఉన్నాయి. దాని నిమిత్తం లక్ష రూపాయలు ఖర్చు చేసినట్లుకూడ విన్నాము. అదికనుక నిర్మాణం జరిగితే ప్రభుత్వానికి కావలసినంత ఆదాయం వస్తుంది. గ్రామాలలో రహదార్ల నిర్మాణానికి యెక్కువ డబ్బు కేటాయించాలని మనవి చేస్తున్నాను. అందరినీ బాధిస్తున్న రిట్రెంచిమెంటు విషయంలో ముఖ్యమంత్రిగారు House లో హామీ ఇవ్వడం జరిగింది. చిన్నవారి జోలికి పోమని చెప్పారు. కాని ఈ రోజు ఏలూరు మునిసిపాలిటీలో చిన్న ఉద్యోగస్థులను తగ్గించారు. ఆర్థిక పరిస్థితులు యేవిధంగా ఉన్నప్పటికీ విపరీతంగా రిట్రెంచిమెంటు జరుగుతున్నవి. దానికి ప్రతిపక్షములవారు వ్యతిరేకంగా వున్నారు. వారిని తగినట్లుగా ఎదుర్కోవాలి. పెద్దపెద్ద I. A. S. వారిని తీసివేయాలిగాని చిన్న ఉద్యోగుల జోలికి పోవటం న్యాయం కాదని చెబుతున్నాను. ప్రభుత్వ హస్తం యే వస్తువుపైన వేస్తే, అది బజారులో కనపడదని విమర్శ చేస్తున్నారు. కనుక controls రద్దుచేస్తే బాగుంటుందని చెబుతున్నారు. జనాభా పెరుగుతున్నది. ఉత్పత్తి తగ్గుతున్నది. ఈ సందర్భంలో control వుండడం యెంతైనా అవసరం. Controls వల్ల లంచగొండితనం పెరుగుతుందనే వాదంలో యధార్థం లేకపోలేదు. ఇది పోవాలంటే ఎప్పటికప్పుడు check చేయాలి. పిచ్చయ్యగారు ప్రతిచోట లంచగొండితనముందన్నారు. అలా అనడం వలన ప్రయోజనంలేదు. పోవాలంటే ప్రజా సహాయం కావాలి. మా జిల్లాలో ఒక

sincere officer ఒకరున్నారు. అలాంటివారికి ప్రజల సహకారం లేనందువలన వారు యేమీ చేయలేకపోతున్నారు. బియ్యం పట్టుకొంటే, దానికి సాక్ష్యం వుంటేగాని శిక్ష పడదు. సాక్ష్యం ఎవరూరారు. ఉపన్యాసాలు దంచినంతమాత్రాన లంచగొండి తనం, బ్లాక్ మార్కెట్టు పోవు. మనలాంటివారు సాక్ష్యం చెబితేగాని, శిక్షలు పడవు. కార్యాచరణవలన ఫలితం సిద్ధిస్తుందని మనవి చేస్తున్నాను. పేదలపై పన్నుల భారం లేకుండా చేసిన యీ బడ్జెటును హృదయపూర్తిగా బలపరుస్తున్నాను.

శ్రీ జి. శివయ్య:—అధ్యక్షా, ఏ దేశ చరిత్రచూచినా, ఏ దేశ ప్రభుత్వమైనా, ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా Budget ను తయారు చేసేటప్పుడు ప్రజల యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేయాలని ఆర్థిక శాస్త్రవేత్తలు చెప్పుతున్నారు. కాని మన ఆర్థికశాఖ మంత్రులు ఈ విషయాన్ని కొంతవరకు ఆలోచించినా, ప్రయత్నం చేసినా, ఆచరణలోమాత్రం పెట్టలేకపోతున్నారు. ఈ నాల్గవ ప్రణాళికలో 522 కోట్లు రూపాయలు ఖర్చుపెట్టాలని తీర్మానం చేసుకొన్నాము. అంటె, సుమారు 104 కోట్లు, 40 లక్షలు రూపాయలు పెట్టాలని దానియొక్క గుర్తింపు. అయితే గత సంవత్సరం ఎంత ఖర్చుపెట్టాము? 92 కోట్లు, 44 లక్షలు మాత్రమే ఖర్చుపెట్టాము. ఈ సంవత్సరము 74 కోట్లు మాత్రం కావాలని అంటున్నారు. ఈ సంవత్సరం, పోయిన సంవత్సరము రెండు కలిపితే 208 కోట్లో, 209 కోట్లో అవుతుంది. అప్పటికి 41 కోట్లు రూపాయలు తగ్గిపోతుంది. ఈ రెండు సంవత్సరాలలో, ఈ పంచవర్ష ప్రణాళిక దృష్టిలో పెట్టుకొన్నప్పుడు, ఇప్పుడుఉన్న ప్రణాళిక క్రింద, spill over works కే ఎక్కువ ఖర్చుపెట్టడం అవుతున్నదేగాని కొత్తగా ఏమీ ఈ ప్రణాళికలో చేర్చడంలేదు. అటువంటి పరిస్థితులలో దేశ పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని చేస్తున్నారా అనే సమస్య ఉన్నది. నిన్న రాజేశ్వరరావుగారు, నాగిరెడ్డిగారు వివరంగా చెప్పారు. నేను ఆ విషయంలోకి పోదలకోలేదు. నాది ఒకటే ప్రశ్న. మీరు ఈనాడు అనుకొన్నదైనా ఆచరణలో పెట్టగలిగారా అని, పెట్టగలిగినట్లయితే సంతోషిస్తాను. మేము కోరింది ఆచరణలో పెట్టమని చెప్పడంలేదు. అది సాధ్యంకాదు, మాకు తెలుసు మీరు చేయలేరని. కనీసం మీరు చెప్పే విషయాలైనా ఆచరణలో పెట్టితే చాలా సంతోషిస్తాము అని నా అభిప్రాయము. ఒక చిన్న ఉదాహరణ, దేశములో మొత్తంమీద ఆంధ్ర రాష్ట్రమునకు అన్నపూర్ణ అనేపేరు ఉన్నది. కాని ఇక్కడ పండుతువున్నటువంటి 75 లక్షలు టన్నులు ధాన్యం ముక్కోటి ఆంధ్రులు మూడుపూటలు కాదు కదా, ఒక పూట అయినా తినడానికి తిండిలేకుండా వున్నది. అంతేకాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా మనము పంపించవలసిన అవసరము ఉన్నది, అటువంటి పరిస్థితులలో ఎంతయినా కష్టపడి ఎక్కువ ధాన్యాన్ని ఉత్పత్తి చేయవలసినటువంటిది ప్రధానంగా మన దేశంపైన, అందులో ప్రధానంగా మన రాష్ట్రంపైన ఆధారపడి ఉన్నది. ఈ విషయం గురించి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకొంటున్నది. ఒక విషయము ఆలోచిద్దాము, 82 కోట్లు చిల్లర కేవలం agriculture కు ఈ పంచవర్ష ప్రణాళిక క్రింద allotment చేస్తే పోయిన సంవత్సరం, 14 కోట్ల చిల్లర, ఈ సంవత్సరం 12 కోట్లు చిల్లర ఈ విధంగా తగ్గిపోతువున్నది, agriculture కు. అట్లాగే power which is most important for agriculture. Power and Irrigation రెండింటికీ కలిపి 270

కోట్లు చిల్లర ఈ అయిదవ ప్రణాళిక కోసం కేటాయిస్తే, గత సంవత్సరం ఏమో 37 కోట్లు చిల్లర, ఈ సంవత్సరం ఏమో 32 కోట్లు మాత్రమే కేటాయిస్తున్నారు, 32 కోట్లు power కు, 13 కోట్లు irrigation కు. ఈ విధంగా మన ప్రణాళికలను గురించి ఆలోచించినప్పుడు, ఈ దశలో తీసుకుపోయినప్పుడు మనము మన రాష్ట్రానికి కావలసినటువంటి ధాన్యాన్ని ఉత్పత్తి చేసుకొని, మరి ఇతర రాష్ట్రాలకుకూడా ఎగుమతి చేసేటటువంటి స్తోమత మనకుఉంటుందా అనేది ఆలోచనచేయవలసిందని కోరుతున్నాను. అందుకని, కనీసం ఈ ప్రభుత్వము ఈ సంవత్సరము అయినా సరే లేకపోతే యీ అయిదు సంవత్సరాలలోనైనా సరే మన రాష్ట్రానికి కావలసినటువంటి ధాన్యాన్ని మరి ఇతర రాష్ట్రాలకు అడిగినటువంటి ధాన్యాన్ని ఉత్పత్తిచేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఈ విషయంలో ఈ ప్రభుత్వము ఒకటి ఆలోచిస్తున్నది. పెద్ద పెద్ద ప్రాజెక్టులు కడుతున్నారు. కాని వెనుకబడిన ప్రాంతము వాళ్ళ దృష్టిలోకి రావడం లేదు కాబోలు. బ్రహ్మానందరెడ్డిగారు వేరేచోటనుంచి వస్తున్నారు. రాయలసీమలో ఉండే కష్టాలు వారికి తెలియదు కాబోలు. రాయలసీమలో ప్రధానంగా ముఖ్యమైన నదులు ఏమీ లేవు, ఎక్కువగా lift irrigation పై ఆధారపడుతున్నారు. చిత్తూరు జిల్లాలో ఉన్న దాదాపు 18 లక్షల ప్రజానీకంలో, 16 లక్షలమంది కేవలం lift irrigation పైనే ఆధారపడుతున్నారు. బావులు కూడా చాలా లోతైన బావులు. ఈ విషయం గురించి ఆలోచించేటప్పుడు, ఒక చిన్న స్కీము గురించి, పుత్తూరు తాలూకా సత్రవాడి దగ్గర ఒక ఆనకట్ట కట్టాలని గత 15 సంవత్సరాలుగా చిత్తూరు జిల్లా రైతు సంఘము agitate చేస్తున్నది, అక్కడ ఒక ఆనకట్ట కట్టినట్లయితే, 20 వేల ఎకరాలు భూమి సాగుకు రావడానికి వీలున్నదని అనేకతూర్లు ప్రభుత్వానికి మెమోరాండాలు పంపించుకొన్నారు. కోటి రూపాయలు ఖర్చుపెడితే. 20 వేల ఎకరాలు అదనంగా సాగులోకి వస్తుంది. ఆ 20 వేల ఎకరాలలో పండేపంట, మిగతా పంట అంతా కలుపుకొన్నట్లయితే, చిత్తూరు జిల్లాలో ఉన్న 18 లక్షలమంది ప్రజానీకానికి సరిపోయే ఆహారధాన్యం లభించేఅవకాశం ఉంటుంది. అటువంటిది మీరు ఆలోచించడం లేదు. పోనీ, 1953 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రములో సత్యవీడు తాలూకాలో హర్నియార్ ప్రాజెక్టు తీసుకువచ్చారు. అక్కడ జమీందారీ ప్రాంతాలను మాత్రం వదలిపెట్టి కేవలం గవర్నమెంటు villages మాత్రం ఆ ఆయకట్టుక్రింద చేర్పించినారు. జమీందారీతనం పోయిన తరువాత, ప్రక్కన ఉన్నటువంటి గ్రామాదులకు హర్నియార్ ప్రాజెక్టు water extend చేయాలని ఉమ్మడి రాష్ట్రములో అడిగారు. అంతేకాకుండా 1960 సంవత్సరంనుంచి ఇప్పటివరకుకూడా ఆ రైతులు దాన్ని గురించి ఆందోళన చేస్తున్నారు. దానికి కేవలం 5, 6 లక్షలు ఖర్చుపెడితే, 4, 5 వేల ఎకరాలు అదనంగా పండుతుంది. ఆ విషయంకూడా ప్రభుత్వం ఆలోచించడంలేదు. ఆవిధంగా కనీసం ఆర్థికంగా, వ్యవసాయకంగా వెనుకబడినటువంటి ప్రాంతాలలో అయినాసరే కొంత డబ్బును ప్రత్యేకంగా కేటాయించి వాటిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వము సహాయం చేయడంలేదు. ఈ విషయాన్ని దృష్టిలోపెట్టుకొని వెనుకబడినప్రాంతాలను ఎక్కువ డబ్బును కేటాయించి వాటిని అభివృద్ధిచేయాలని, ఆవిధంగా ఆంధ్రరాష్ట్రాన్ని కొంతవరకు ముందుకు తీసుకుపోవాలని నేను కోరుతున్నాను. మా ప్రాంతములో Tamilians ఎక్కువగా వున్నారు. వారు అర్థవంతంలో ఒకసామెత చెప్పుతూ ఉంటారు.

"అన్నాదురే అక్షిలే అరసివెల ఒరు రూపాయ అచ్,
అన్నపూర్ణ అక్షిలే అరసివెల ఎన్నాచ్"

అన్నాదురే ప్రభుత్వములో ఒక సేరు బియ్యము ఒక రూపాయకు అమ్ముతున్నట్లయితే అన్నపూర్ణ రాష్ట్రములో బియ్యము ఎట్లు అమ్ముతున్నారని వన్ను question చేస్తూ ఉంటే, నాకు అవమానంగా ఉంటున్నది. కాని, మా ముఖ్యమంత్రిగారు ఈ దారిలోనే వస్తూ ఉంటారు, మద్రాసుకు పోవడానికి, అప్పుడు వారిని పట్టుకొని అడగండి అని చెప్పడం తప్ప మాకు వేరే మార్గం లేదు. Tamilnad లో బియ్యముధర తగ్గుతున్నది గాని ఇక్కడ మాత్రం ధర తగ్గడంలేదు ఎందుకు అని వారిని అడగండి. వారు సమాధానం చెప్పుతారని చెప్పాను. కనుక ప్రభుత్వము యిది ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకొని agriculture ను develop చేసి మన రాష్ట్రానికే కాకుండా, యితర రాష్ట్రాలకుకూడా సహకారంగా మనం ఉంటారని ఆశిస్తున్నాను ఈ సందర్భంలో ఒక విషయంలో మాత్రం ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. దేశానికి రాష్ట్రానికి కావలసినటువంటి current ఉత్పత్తి అవుతున్నదా లేదా అనే దాంట్లోకి నేను పోవడం లేదు గాని, ఇక్కడ మాత్రం గణనీయంగా electricity ఉత్పత్తి మాత్రం పెంచుతూ వస్తున్నారు. నాకు ఆ లెక్కలు తెలియదుఅనుకోండి. ఉత్పత్తి మాత్రం జరుగుతున్నది. ఈ ఉత్పత్తిని ఏ విధంగా distribute చేయాలో ప్రభుత్వానికి అర్థం కావడం లేదు. నాకూ అర్థం కావడం లేదు, ప్రయత్నం చేసినప్పటికీ నాకు అర్థం కావడం లేదు. ఈ 68 వ సంవత్సరం ఆఖరుకు దాదాపు 600 మెగవాట్లు electricity produce అవుతుంది. అంటె దాదాపు ఈ రోజున ఉన్నటువంటి current కంటె రెండింతలు పెరుగుతుంది. కాని దానిని distribute చేయడానికి ప్రభుత్వము యొక్క పథకాలు ఏమిటి? ఈ సంవత్సరం 32 కోట్లు ప్రణాళిక క్రింద ఈ కరెంటుకు ఖర్చు పెడుతున్నారు. కాని గతసంవత్సరం 60 కోట్లు చిల్లర ఖర్చు పెట్టారు. ఈనాడు అది తగ్గించారు. ప్రభుత్వము కావాలని కోరిందెమో 42 కోట్లు వారు అడిగిందెమో 32 కోట్లు, అంటె 10 కోట్లు తక్కువ. ఏదోవిధంగా సర్దుబాటు చేసి కనీసం electricity ని అన్ని ప్రాంతాలకు తీసుకుపోవడానికి ప్రయత్నం చేయకపోతే, ఇది ప్రజా ప్రభుత్వమని ఏవిధంగా అనుకోవాలో నా బోటివానికి అర్థం కావడం లేదు. కనుక ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకొని ఇది అభివృద్ధి చేయాలని కోరుతన్నాను. పన్నులు లేవు, డబ్బు లేదు అని ప్రభుత్వము అంటున్నారు. నేను అడిగిన దానిపైన మీరు taxes వేయకపోయినా, మీరు అనుకొన్నవాటిపైన కొత్త taxes వేయమని నేను కోరుతున్నాను. మన రాష్ట్రంలో hotels కు ఎంతో ఆదాయము వస్తున్నది. ప్రతి hotel లోను వేల రూపాయలు collect అవుతున్నది. వాటికి sales tax కట్టె విధంగా ప్రయత్నం చేస్తున్నారా ? ఇప్పుడు సినిమా హాల్సులో tickets పైన entertainment tax pay చేస్తున్నారు. అదేవిధంగా ఈ hotels లో వాళ్లు కూడా sales tax pay చేయాలని చెప్పి, అది pay చేయడానికి తగినటువంటి steps ఏమి తీసుకొన్నారు ? సినిమా tickets పైన సీలువేసి ఇస్తున్నారు. ఆవిధంగానె ఈ hotels విషయంలో కూడా sales tax compulsory గా introduce చేసినట్లయితే 4, 5 కోట్లు

రూపాయలు అదనంగా ఈ ప్రభుత్వానికి వస్తుంది. ఇంకొక చిన్న మనవి: Transport taxation గురించి ఒక చిన్న ఉదాహరణ చెప్పుతున్నాను. చిత్తూరు నుంచి నెల్లూరుకు 244 మైళ్లు_2 trips బస్ కవర్ చేస్తుంది_tax Rs. 67.50 per quarter· ఇది 'ఎ' క్లాస్ రోడ్. అట్లాగే 'బి' క్లాస్ రోడ్. చిత్తూరునుంచి తిరుపతి (Via) దేవళంపేట పచ్చికహ్నాం 126 మైళ్ళు- 3 ట్రిప్పులో వారు యిచ్చేది రూ. 67.50 అట్లాగే 'సి' క్లాస్ రోడ్- అది రోడ్డు కాదు. కేవలం earth పుత్తూరు నుంచి తిరుపతి (Via) నడవలూరు_138 మైళ్ళు కవర్ చేస్తుంది- రూ. 67.50 లు 'A' Class road కు దినానికి రూ. 12-20 లు కలెక్ట్ అవుతుంది. 'B' Class కు రూ. 6-30; 'C' Class కు 6-00 కలెక్ట్ అవుతుంది. There is inter-state transport in the Chittoor District. That is from Tirupati in the Chittoor District to R. K. pet in Chingalput District. 102 మైళ్ళు కవర్ చేస్తుంది. రూ. 67_50 లు tax యిస్తున్నారు. ఈ tax ఎందుకు పెంచారు ? 'C' Class అట్లాగే ఉంచండి. 'B' Class, 'A' Class పెంచండి. 'C' Class Bus owner కు కనీసం నెలకు వెయ్యి నికరాదాయం, 'బి' క్లాస్‌వానికి 3 వేలు 'A' Class వానికి 5 వేలు ఉంటే యీ tax ఎందుకు పెంచకూడదు ? పెంచితే కనీసం రెండు కోట్ల రూపాయల ఆదాయమైనా అదనంగా ప్రభుత్వానికి వస్తుంది. బస్ కెపాసిటీకన్న రెండింతలు ప్యాసింజర్ను పోతున్నారు. ఇంకా ఎక్కువ బస్ రూట్సు ఎందుకు open చేయకూడదు? అది public auction కు పెట్టితే చాల డబ్బు వస్తుంది. ఒక వ్యక్తి బస్ రూటుకు apply చేసి సంపాదించి దానిని రూ. 50,000 లకు అమ్మాడు. అవిధంగా auction కు పెట్టితే కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది ఆ విధంగా ఆలోచించి చేస్తే రెవెన్యూ ఎక్కువ చేయడానికి అవకాశం ఉంటుంది.

ప్రభుత్వ సేల్సు టాక్సు డిపార్టుమెంటులో చూస్తే దానిక్రింద రావలసినది అర్ధం ప్రభుత్వానికి, అర్ధం ఆఫీసర్సు జేబుల్లోకి పోతోంది. ఏ చిన్న షాపులో విచారించినా చెబుతున్నారు-మేము కట్టేది కొద్ది. ఆఫీసర్సు తీసుకునేది ఎక్కువ అంటున్నారు. ఇది strict గా enforcc చేస్తే ఇప్పుడు వచ్చే దానికన్న రెండు రెట్లు మూడురెట్లు పెరుగుతోంది. ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకొనకూడదు ?

Betterment levy ఉన్నది. హైదరాబాదుకు కెపిటల్ రాకముందు ఇక్కడ గజం స్థలం 5 రూపాయలుండేది, యిప్పుడు రూ. 150, 200 ; పెట్టితే గాని దొరకదు. అటువంటప్పుడు betterment levy strict గా enforce చేసి ఎందుకు ఎక్కువ ఆదాయం సంపాదించకూడదు ?

అట్లాగే prohibition ఉన్నది. ముఖ్యమంత్రిగారు వప్పుకోరు— తీసివేయము అంటారు. కనీసం Liquor licences—public auction కు పెట్టితే కొంత ఆదాయం వస్తుంది. ఇటువంటి చిన్న పనులు చేస్తే యీ సంవత్సరం కనీసం 15 కోట్ల రూపాయలు అదనంగా సంపాదించవచ్చును. అది electricity కి divert లేక వేరే divert చేసి అభివృద్ధిచూపండి. కొత్తగా పన్నులు లేకపోయినప్పటికీ కనీసం ఉన్నవి అయినా సరిగా చేసుకుంటే అదనంగా

ఆదాయం చూపించడానికి అవకాశం ఉన్నది. ఈ విషయాలు దృష్టిలోపెట్టుకొని ప్రయత్నం చేయండి.

Food grains Trading Corporation—food grains విషయంలో actual గా towns లో ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. గ్రామాలలో తక్కువ ధర ఉన్నది. చిత్తూరు జిల్లాలో ధాన్యం అట్లాగే ఉన్నది. చిత్తూరుకు అగ్రికల్చర్ మినిస్టరు గారు వచ్చినప్పుడు ఒక మెమోరాండం యిచ్చాము. ధాన్యం అట్లాగే ఉన్నది, కొనడం లేదు, అడిగేది తక్కువగా వున్నది. ప్రభుత్వం ధర ఎక్కువ ఉన్నది — కనీసం ప్రభుత్వం procure చేయండి అంటే సప్లయి మినిష్టరుగారిని అడిగి చెబుతామన్నారు. అక్కడ బస్తా రూ. 37, 38 కి కొంటున్నారు, టౌన్సులో రూ. 60, 70 కి అమ్ముతున్నారు. ఇది ప్రభుత్వమేచేస్తే middleman లేకుండా ఆదాయం ప్రభుత్వానికేవస్తుంది. middlemen చేసేది ప్రభుత్వమేచేస్తే లాభం వస్తుంది.

ప్రభుత్వ డిపార్టుమెంట్సు—యంత్రాంగం సరిగా పనిచేయడం లేదు. ప్రభుత్వ యంత్రాంగాన్ని చెక్‌చేయడం యీ మంత్రివర్గానికే కాదు, ఎవరికీ సాధ్యం కాదు, ఈ set-up లో అది సాధ్యం కాదు.

There are certain public men whom you belive to be having integrity and honesty. Why not you appoint them or why not you authorise them to go and have surpise checks about the working methods of these Departments? You may also authorise persons like me who can spare all these five years leaving my profession and every thing to go and check and to see whether these departments are functioning properly or not; perhaps to supervise even the Ministers whether they are properly functioning or not. By such methods, I am sure, you can improve the Administration. I am not questioning about your administration. That is a different matter. I may entirely disagree with that. But in the present set up, how best you can improve the administration is only the question. You can expect my full co-operation in such things though I defer from all the economic points and all other aspects. But in this respect. I want to give my full co-operation· Therefore, the Government may kindly consider and see that the agriculture, irrigation and power is well established in the State and try to do the maximum —

There are some publicmen.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—శివయ్యగారు వారి పార్టీతరఫున మంచి సూచనలు చేశారు— Very constructive suggestions. అంతేకాకుండ తెలుగులో చక్కగా మాట్లాడారు. ఇంగ్లీషులోకంటె తెలుగు చాలబాగుంది.

శ్రీ ఎన్. జ్ఞానేశ్వరరావు (రాజోలు) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెటును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఇప్పుడు మన రాష్ట్రంలో ఉన్న ఆర్థికమాంద్యాన్ని తట్టుకునేందుకు కొత్త పన్నులువిధిస్తారని ప్రజలు ఆందోళనపడ్డ సందర్భంలో కొత్త పన్నులులేకుండ ఉన్నవాటితో సరిపుచ్చుకొని, land revenue కు

సంబంధించికూడ రు. 10 లు మినహాయింపుచేసి బీదప్రజానీకానికి సౌకర్యాలు కల్పిస్తూ యీ విధంగా బడ్జెటు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ సందర్భములో ఒక విషయం మనవిచేస్తాను. ధవళేశ్వరంలో ఉన్న గోదావరి ఆనకట్ట 1854 లో కాటన్ మహాశయునిచే నిర్మించబడి యిప్పటికి 113 సంవత్సరాలయింది. 100 సంవత్సరాల ఆయుర్దాయమే — ఆ కట్టడమునకు కాలపరిమితి అంతవరకేనని చెప్పారు. అక్కడ బేరేజి నిర్మాణం కోసం మిత్రా కమిటీ, డచ్ కమిటీ — అటువంటి Experts ను అప్పాయింట్ చేసిన మీదట వారు రిపోర్టుకూడ యిచ్చియున్నారు. ఆనకట్ట తీసేసి బేరేజి నిర్మించాలని వారు సూచించినప్పటికి యింతవరకు ప్రభుత్వం చర్యతీసుకొనకపోవడంలో అక్కడ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దాని క్రింద 11 లక్షల ఎకరాల first crop, 5, 6, లక్షలు second crop సాగుబడి అవుతుంది. ర్యాలీ ఆనకట్ట మరమ్మతుఅవసరమైన పరిస్థితిలో ఉన్నది. ఏరోజున దెబ్బతింటుందో అన్న ఆందోళన అక్కడ డిపార్టుమెంటులోను ప్రజలలోనుకూడ ఉన్నది. రైతు సమావేశాలుకూడ రెండు మూడు జరిగినవి. అందులో ప్రభుత్వంవారు రైతుల నుంచి రూ. 50 చొప్పున contribution అడగడం, రైతులు ఒప్పుకొనడం జరిగిన తరువాతకూడ యీ బడ్జెటులో దానికి ఏ విధమైన కేటాయింపు చేయకపోవటం ఆశ్చర్యకరంగా ఉన్నవి. 'ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ' అనే పేరులేకుండా పోయేది ఉన్నది — యీ ప్రాజెక్టు లేకపోతే ఈ సంవత్సరం వెంటనే దానికి తగిన విధంగా మంజూరుచేసి యీ సంవత్సరమే పనిప్రారంభించే ఏర్పాటు చేయవలెనని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. గోదావరి డెల్టాలో కాలవ నీరు సప్లయికంటెకూడ మురుగు నీటివిడుదలసౌకర్యం కలుగజేయవలసిన అవసరం చాలవున్నది. దానిమీద ఒక డచ్ నిపుణుల కమిటీనిపంపడం వారు ఒక సమగ్రమైన రిపోర్టు అందజేసి ఆ మురుగునీటి విడుదలకు చేయవలసిన ఏర్పాట్లు అవసరం నొక్కిచెప్పడంజరిగింది. దానిమీద ఒక Drainage Division appoint చేశారు — వారు సర్వేచేసి ఒక నివేదికసమర్పించారు. ఆ డివిజన్ పనిప్రారంభించిన తరువాత funds లేక పోవడంవలన ఎత్తివేయడం జరిగింది. ఈ పరిస్థితులలో వాటర్ సప్లయిచేయడం ఎలా వున్నా ముందుగా ఈ వర్షాకాలంలో ముంపు నివారణ పథకాలను అమలుచేయకపోతే నీరు సప్లయి చేయనందువల్ల కలిగే నష్టంకంటె ముంపువల్లవచ్చే నష్టం ఎక్కువ అని మనవిచేస్తున్నాను. కనుక ముందుగా ముంపు నివారణ పథకాలను అమలు చేయాలని కోరుతున్నాను ఫుడ్ క్రైసెస్‌ను తీర్చటానికి ఎక్కువ పంట పండించడానికి రసాయనిక ఎరువులు విరివిగా చేయించాలి. డెల్టా ఏరియాస్‌లో ఎకరానికి పది కె.జి. ల ఎమ్మోనియం సల్ఫేటు సప్లయి చేస్తున్నారు. ఎకరానికి ఇంచుమించు 50 కె.జి. వేస్తే కాని సరిపోదు. ఎమ్మోనియం నైట్రేట్ ఒక బస్తా అయితే గాని సరిపోదు. అలా కాక పది కేజిలు ఇరవై కె. జి. లు సప్లయి చేస్తే రైతులు పంట పండించడానికి ఇబ్బంది పడతారు. ఏ ఏరియాస్‌లో రైతులు ఎక్కువ పండించడానికి ముందుకువస్తారో అటువంటిచోట్ల ప్రభుత్వం శ్రద్ధతీసుకొని రెట్టింపు కోటా సప్లయి చేయాలని కోరుతున్నాను. సింద్రి ఫ్యాక్టరీ, రూర్కేలా ఫ్యాక్టరీస్‌వారు 30 పర్సెంటు ఎరువులు వారి స్వంత డిస్ట్రిబ్యూషన్ క్రింద అమ్మకో వచ్చునన్నారు. వారు బయట 40 రూపాయలు బస్తా 80 రూపాయలకు అమ్మ

తున్నారు. ఇవి వారు అమ్ముకోకుండా డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ సొసైటీకి సప్లయి చేయించేటట్లు చూడాలని కోరుతున్నాను.

ఇక విద్యుచ్ఛక్తి విషయం చూస్తే ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు అయిన తరువాత విద్యుచ్ఛక్తి చాలా అభివృద్ధి అయిన మాట వాస్తవమే. రూరల్ ఎలక్ట్రిఫికేషన్ విషయంలో గవర్నమెంటు శాంక్షన్ చేసిన స్కీములు పని అయిన తరువాత కూడా లైన్స్ చార్జి చేయమని అడిగితే చార్జిచేసి లాభం ఏమిటి, లైన్ మెన్ లేడు. పోస్ట్ శాంక్షన్ చేయాలంటే మా వద్ద డబ్బు లేదంటున్నారు. రెండు మూడు లక్షలు ఖర్చు చేసి గ్రామాలలో విద్యుచ్ఛక్తి వచ్చినప్పటికి చార్జిచేయకపోతే ప్రయోజనం ఏమిటి? రైతులకు ఉపయోగం లేనిది ఐడిల్ ఇన్వెస్టిమెంట్ అవుతుంది కనుక ఎలట్రిఫికేషన్ పూర్తి అయిన గ్రామాలలో లైన్స్ చార్జిచేయించాలని కోరుతున్నాను.

శ్రీ జి. సూర్య నారాయణ (పాయకరావుపేట) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తేదలచు కొన్నాను. ఈనాడు దేశంలో ఆహారధాన్యాల ధరలేకాకుండా బీద ప్రజానీకం ఉపయో గించే అన్ని వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి విజయనగరం ప్రాంతంలో 15 రోజులనుండి ఏ దుకాణంలోనూ బియ్యం లేవు అని ప్రజలు చెబుతున్నారు. దానికి కారణం విశాఖపట్టణం, విజయనగరం, తూర్పుగోదావరిజిల్లాను ఒక జోన్ చేసినందుకు సంతోషమేకాని విశాఖపట్టణం నుండి ఒక్క గింజకూడా రానివ్వడం లేదు. అక్కడి వున్న అధికారులు అయితేనేమి, నాయకులు అయితేనేమి, ప్రజలు అయితేనేమి తూర్పు గోదావరినుండి రావడానికి తుని మొదలైనచోట్లవున్న చెక్ పోస్టులవద్ద విజయనగరం, భీమునిపట్నం షావుకార్లు వచ్చినప్పుడు అల్లరిచేస్తూ వారు ఫ్రీగా అమ్ముకోటానికి అవకాశం ఇవ్వకపోతూవుండడంవల్ల ఆషావుకార్లు సమ్మెచేస్తూవెళ్లి సరుకుతేవడం లేదు. దీనిని ప్రభుత్వంవారు విచారించి అటువంటి అడ్డులులేకుండా చేయాలని కోరు తున్నాను. మన రాష్ట్రంలోని పంట ఇతర రాష్ట్రాలకుపోకుండా సరిహద్దులవద్ద గట్టిగా కంట్రోల్ చేయండి. అప్పుడు ఫ్రీగా దొరకడానికి అవకాశం వుంటుంది. విద్యుచ్ఛక్తి అనుకొన్నంతగా సరఫరా చేయలేకపోతున్నామని మనవిచేస్తున్నాను. విశాఖపట్టణం జిల్లా పైరకాయిపేట ఏరియాలో 120 గ్రామాలలో పంచాయితీలువచ్చిన తరువాత వ్యవసాయానికి బావులు త్రవ్వుకొన్నారు, మోటార్ సెట్స్ తీసుకొన్నారు. కాని అక్కడ విద్యుచ్ఛక్తి లేకపోవడంవల్ల రైతులు వ్యవసాయికంగా ముందుకు పోలేకుండా వున్నారు. నా వద్ద 4, 5 వందల దరఖాస్తులు వున్నాయి. సూపరెం టెండింగ్ ఇంజనీరువద్దకువెళ్లి మాట్లాడితే నా వద్ద డబ్బు లేదంటారు. ఎందుకు ఈ కొరతవస్తున్నదో ఆలోచించి వ్యవసాయానికి ప్రాముఖ్యతనిచ్చి ఆ గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇవ్వాలని కోరుతున్నాను. ఇక మా ప్రాంతంలో చిన్న చిన్న ప్రాజెక్టులు వున్నాయి, తాండవ, చంపావతి, శారద మొదలైనవి వున్నాయి. ఒక్కొక్క స్కీము క్రింద 14 వేలనుండి 40 వేల ఎకరాలవరకువుంది. వీటికి ఒకకోటి రూపాయలకంటె ఎక్కువ ఖర్చుకాదు. వీటిని పూర్తి చేస్తే వ్యవసాయకంగా ముందుకు పోవడానికి అవకాశం వుంటుంది. కనుక వీటిగురించి ప్రభుత్వం శ్రద్ధతీసుకోవాలని కోరు తున్నాము.

ఇక, ఉద్యోగస్థుల తగ్గింపు విషయంచూస్తే ఒకప్రక్క బంట్రోతులను, టీచర్సును తగ్గిస్తూ మరోప్రక్క హెచ్చుజీతాలను తీసుకొంటున్నవారిని పెంచుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఓపెనింగ్ సెర్మని జరిపిన పబ్లిక్ ఇన్‌ఫర్మేషన్ డిపార్టుమెంటుకు సంబంధించి జిల్లాకు ఇద్దరు అసిస్టెంట్ డైరెక్టర్లను వేస్తున్నారు. ఇక్కడవున్న డైరెక్టరు చాలడా ? ఈనాడు ప్రజానీకం పేపరు చదువుతున్నారు. దేశంలోని కార్యక్రమాలు తెలుసుకొంటున్నారు. మరి ఇంత పెద్ద ఉద్యోగస్తులు ఎందుకు ? 100 రూపాయలను తెచ్చుకొనే వారిని తగ్గించి 1000 రూపాయలు తెచ్చుకొనేవారిని వేయడం మంచిదికాదు. సమితులలో హెల్త్ విజిటర్సు ఉన్నారు. వారికి ఏమీ పనిలేదు. ఫైర్ సర్వీస్‌వారు వున్నారు, వారికీ పనిలేదు. వీరివల్ల ప్రజలకు సుఖం వున్నదా అంటే లేదు. సిబ్బందికి జీతాలు చెలిస్తున్నాము గాని దానివల్ల ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం ఒక్క నయాపైస కూడలేదు. కొన్ని యిటువంటి చిన్న లోట్లు ఉన్నాయి. అవన్నీ జాగ్రత్తగా విచారించి ప్రభుత్వం ఎక్కువ జీతం వచ్చే జీతగాళ్ళను తగ్గించి తక్కువ జీతగాళ్ళను అట్లాగే ఉంచి ప్రభుత్వానికి రాబడి వచ్చేటట్లు చేస్తే బాగా ఉంటుంది. ఈనాడు వ్యవసాయ డిగ్రీలు, మెడికల్ డిగ్రీలు పొందినవారు ఉన్నారు. Education ముందుకు తీసుకువస్తున్నాము బాగానే ఉన్నది గాని ఈ డిగ్రీలు పొందినవారిలో డబ్బు ఉన్నవారు ఉన్నారు. డబ్బులేనివారు ఉన్నారు. అందరు ఉద్యోగాలకు దరఖాస్తులు పెడుతూ ఉంటే అంతమందికి ఉద్యోగాలు, కల్పించడానికి డబ్బు ఎక్కడ ఉన్నది. ఏ ప్రభుత్వం అయినా అలాగా చేయగలదా ? ఏదైన స్వంత practice చేసుకోడానికి ఆర్థిక సహాయం చేస్తే బాగా ఉంటుంది. ఎందుకంటే-ఈ డిగ్రీలు పొందిన వారిలో డబ్బు ఉన్నవారు, లేనివారు ఉన్నారు. అటువంటి వారికి ఏదైన సహాకారం యిచ్చినట్లయితే పల్లె ప్రాంతాలలో హాస్పటల్ నిర్మాణం చేసుకొని వారు అంతట వారే practice చేసి, 10 గ్రామాలకు అందుబాటులో ఉండడానికి అవకాశంఉన్నదేమోనని నేను అభిప్రాయపడుతున్నాను. జిల్లా పరిషత్, సమితి level లో hospitals నిర్మాణం చేశాము. హాస్పటల్‌లో డాక్టరు ఉన్నారు. సిబ్బంది ఉన్నారు. డబ్బు యిస్తున్నాము గాని మందులులేవు. నాకు తెలుసును. నిడమర్రు, నక్కపల్లి సమితులలో మూడు hospitals ఉన్నాయి. మూడు ఆస్పత్రులలో కూడ సంవత్సరము బట్టి వ్రాస్తున్నాము. సమితి general fund నుంచి డాక్టరుకు సిబ్బందికి జీతాలు యిస్తున్నారు కాని Medical department నుంచి ఒక నయాపైస మంజూరుకాలేదు. వారికి జీతాలు రాలేదు. ఈ రెండు సంవత్సరాల నుంచి అక్కడ సిబ్బందికి, డాక్టరుకు జీతాలు ఉట్టినే యిచ్చుకున్నాము. యిది విమర్శకాదు. వాస్తవంగా జరుగుతున్నది. ఇటువంటి లోట్లు ఎక్కడెక్కడ ఉన్నాయో జాగ్రత్తగా విచారించండి. మనవారు అనేకమైన సలహాలు యిచ్చేస్తూ ఉంటారు. హిమాలయపర్వతం నుంచి హైదరాబాద్‌కు ఒకటే గీత గీసేశాను నా planning అంటారు. ఆ planning ను వారు అనుభవం అయి యిస్తున్నారా యివ్వలేదా అనేది ఆలోచించాలి. ప్రతిదానికి నిర్మాణ కార్యక్రమ రూపకంగా సమితి level లో రోడ్లు పోస్తున్నాము. ఒక్క రోడును ప్రభుత్వమునకు ఆదాయంవచ్చే రోడును పోయండి. Bus routes ను ఏర్పాటు చేయండి. దానివల్ల ప్రభుత్వానికి ఆదాయాన్ని చేకూర్చేటట్లు చేయండి.

సమితి level లో అనేకమైన చిన్నచిన్న రోడ్లు పోస్తూ ఉంటారు. మట్టిరోడ్లు పోయండి అంటారు కాంక్రీటు రాకపోయేసరికి ఈ మట్టిరోడ్డు ఎగిరిపోతున్నది. అటువంటివి అనేకమైన ఖర్చులు అనవసరంగా పెడుతున్నాము అని నేను అభిప్రాయ పడుతున్నాను. గౌరవనీయులైన చీఫ్ మినిష్టర్ గారు మనకు ఆదాయం వచ్చేవి జాగ్రత్తగా ఆలోచించాలి. ఒక డిపార్టుమెంటులో చిన్నవాళ్ళను తీసివేయడము పెద్ద వాళ్ళను పెంచడం కాకుండా యిప్పుడు ఉండే ఉద్యోగస్థులను ఊరుకొని రాబోయే posts ఆపుచేస్తే బాగా ఉంటుందేమోననుకుంటున్నాను. మిమ్మల్ని తగ్గించాము అనే సరికి దేశంలో అలజడి కలుగుతున్నది. ఇంతవరకు ప్రభుత్వం డబ్బు పుచ్చుకొని ప్రభుత్వాన్నే విమర్శనచేసి వీధులవెంట తిరుగుతున్నారు. నాకు బాగా తెలుసు. ఇది అన్యాయము. అధికారులకు నేను విజ్ఞప్తిచేస్తున్నాను. ప్రభుత్వం డబ్బుతిని కాంగ్రెసు ప్రభుత్వం యిలాచేస్తున్నదని విమర్శిస్తున్నందుకు చాల విచారిస్తున్నాను. కొంతఅయినా విశ్వాసం ఉండాలని నేను అభిప్రాయపడుతున్నాను. కష్టకాలంలో ప్రతిమానవుడికికష్టం వస్తుంది. ప్రభుత్వంలో కష్టంవస్తుంది. అనేకరంగాలలో కష్టం వస్తుంది. భారీఎత్తున చేసే కార్యక్రమాలలో ఏవైనలోటుపాట్లు వస్తే, యిద్దరిని తగ్గించాము, ముగ్గురిని తగ్గించాము అనేసరికి పోలో అని జేజేలుకొట్టి వీధులవెంట తిరిగి ప్రభుత్వానికి యిటువంటి స్వాగతాలు యివ్వడం, ప్రజలలో అలజడి కలిగించడం జరుగుతున్నందుకు నేను చాల విచారిస్తున్నాను. అధికారులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వంలో వారు స్థానికంగా అధికారం చేస్తున్నారు. వారి చేతులలో planning వారి చేతులలో ఖర్చులు జరుగుతున్నాయి. ఏవైన లోటుపాట్లు ఉండవచ్చు. బహిరంగంగా చేయడం చాల విచారకరమైన విషయం. అటువంటివి రానీయకుండా ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. హరిజనుల సమస్యలు ఉన్నాయి నేను హరిజనుడను. పెద్దల దయవల్ల భగవంతుని దయవల్ల 15 సంవత్సరాలనుంచి డబ్బు లేకపోయినా ప్రజావిశ్వాసం మీద వస్తున్నాను. ఈ హరిజనుల సమస్యలు ఎప్పుడు తీరుసామో తెలియదు. ఒక ప్రక్కన Social Welfare Directors Office తీసివేస్తాము అంటున్నారు. తీసివేయండి నాకు అభ్యంతరం లేదు. తీసివేసినందువల్ల మనకు డబ్బు పొదుపు వస్తుందా అని అంటున్నాను. రాదు. గౌరవనీయులైన గౌతు లచ్చన్నగారు Social Welfare Minister గా వచ్చినది లగాయితు ప్రత్యేక హరిజన Welfare ఉండేది. దానికి ఎంత యిస్తే అంతఖర్చు పెడుతూ ఉండేవారు. హరిజన అభివృద్ధికి కొంచెం కొంచెం తోడ్పాటు అవుతున్నది. ఆ నాడు ఎక్కడా విమర్శలేకుండా జాగ్రత్తగా నడుస్తున్నది. 1956లో హరిజన Welfare తీసివేసి Social Welfare అని పేరుపెట్టి వెనుకబడిన కమ్యూనిటీ, మహిళాసంఘం, అదియిది అన్నీ కలిపివేయుడంతో ఎవరికి ఏమి చేస్తారో తెలియకుండా ఉన్నది. మహిళా సంఘం నుంచి మాకేమి జరగలేదు అని వారు, యువతుల Social Welfare Board నుంచి మాకేమి జరగ లేదు అని వీరు, వెనకబడిన కమ్యూనిటి నుంచి మాకేమి జరగలేదు వారు అంటున్నారు. ఈ మొత్తాలను ఏమి చేస్తారో ఏమో నాకు తెలియదు. కొద్దికాలంలో ఈ ప్రత్యేక అర్హతలు తీసివేస్తారని వింటున్నాము. కొన్నాళ్ళపాటు అయినా, కనీసం ఈ ప్రభుత్వం ఉన్న 5 సంవత్సరాల వరకైనా Harijan Welfare Board అని పూర్వస్థాయిలో నుంచి వారికి కొంత నిధిని ఏర్పాటుచేసి ఈ 5 సంవత్సరాలలో

అభివృద్ధి కార్యక్రమాలలో కొంచెం ముందంజవేస్తారని నేను ఆశిస్తున్నాను. దయ యుంచి నాకు time యిచ్చినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలు అర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :— అధ్యక్షా, కలిమిలేములు కావడికుండలు అని మన పెద్దలు చెపుతారు. కలిమి ఉన్నప్పుడు budget ప్రవేశపెట్టడం ఎవరికైనా సులభసాధ్యమే. లేమి ఉన్నప్పుడు దానిని నిబ్బరంగా ధైర్యసాహసాలతో దూర దృష్టి చూపించి budget ప్రవేశపెట్టడము ఒక మంత్రిగారి, statesmanship ను reveal చేస్తుంది. మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన budget చూస్తే ఆ విధంగానే కనబడుతున్నది. ఏ దేశానికైనాసరే కొన్నాళ్ళు మంచికాలము రావడము, కొన్నాళ్ళు ఏదో విధమైన అవాంతరము రావడము ఉన్నది. British వారు ఇండియాను పరి పాలిస్తున్న రోజులలోనే ఆనాటి కేంద్ర ఆర్థికమంత్రి గారు కేంద్ర అసెంబ్లిలో budget ప్రవేశపెడుతూ ఈ విధంగా అన్నారు. The Indian economy is a gamble in the clouds. బ్రిటిష్‌వారి timeలోనే It is a gamble in the clouds అయినప్పుడు కాంగ్రెసు వారి time లో యింకోరీతిగా అనడానికి ఏమి అవకాశం ఉన్నది. అయినప్పటికీ, వానదేముడు, దేముడు యింతకాలం బాగానే చూస్తూ వచ్చారు. 65-66లో మనకు, తరువాత యిప్పుడు U. P. ప్రాంతంలో, బీహారులో drought conditions వచ్చినందువల్ల ఈ అవాంతర చిక్కులు అనివార్యమైన చిక్కులు వచ్చినాయి. రెండవది, యిప్పుడు రెండు యుద్ధములు వచ్చినాయి. చైనా వారి యుద్ధం, పాకిస్తాన్‌వారి యుద్ధము. ఇది God made కాదు. man made ఈ man made దానికికూడ కారణం అంతర్జాతీయ రాజకీయాలు. అంతర్జాతీయ రాజకీయాలను ఈ శాసనసభ ఎంతవరకు control చేయగలదో తమకుతెలిసిన విషయమే. అయితే ఒకటిమాత్రం చెప్పాలి. రెండో యుద్ధానంతరం ప్రపంచం అంతా శాంతి నెలకొల్పి బడుగుదేశాలు అన్నిటిని ఆర్థికంగా అంతాఅభివృద్ధికి తీసుకురావలెనని ఆనాడు బూజువెల్టు చర్చలలో స్టాలిన్‌గారు ఎంతో తహ తహలాడి United Nations అనే దానిని సృష్టించి బ్రహ్మాండమైనటువంటి మానవలోకంకాదు, ఇంద్రలోకంలో ఉండే hearter అంతా తయారుచేసినప్పటికీ ఈనాడు ఎక్కడచూచినా ప్రపంచంలో శాంతిగాని యుద్ధం లేనటువంటి ప్రాంతం ఏమైన ఉన్నదా? మన అందరికి తెలిసినటువంటి విషయము. ఇప్పుడు మన దేశంయొక్క పరిస్థితి చూస్తే, అమెరికావారు ఎంతో ఔదార్యంతో మనకు అన్ని రంగాలలో చూస్తున్నమాట నిజమే. అనేక హాస్పటల్స్‌లో చిన్న చిన్న యంత్రాలు వారు యిస్తున్నమాట యదార్థమే. తిండిగింజలు యిస్తున్న మాట నిజమే, ఇటీవల ఒక మంత్రిగారు చెప్పారు. Indians are producing children and we are producing food for their children. అదికూడ కొంత వరకు నిజమే. అయితే రాజకీయంగా చూస్తే పాకిస్తాన్‌కు యుద్ధసామాగ్రి యిచ్చి మనం అభివృద్ధికోసం ఏర్పాటుచేసుకొన్న డబ్బునంతా defence లోకి divert చేయడానికి కారకులు ఎవరు అంటే—అమెరికావారు, ఇంగ్లీషువారు కొంతవరకు కారణమే. ఈ సందర్భంలో అవకాశం లేకపోయినప్పటికి సామాన్య విషయాలన్నీ సింహావలోకనం చేయడము అవసరమని నేను యిలా మాట్లాడడానికి సాహసిస్తున్నాను.

ఒక్క సోవియట్ యూనియన్ పాలసీమాత్రం మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఈనాటివరకు consistent గా, persistentగా Kashmir is an integral part of India అని అన్నివిధాల మన coexistence policy ని non-alignment policy ని వారు హృదయపూర్వకంగా బలపరుస్తూ శాంతి నెలకొల్పాలని చూస్తున్నారు. అదే విధంగా అగ్రరాజ్యాలవారు మిగతావారుకూడ చేసినట్లయితే బాగా ఉండేది. ఈనాడు ముఖ్యమంత్రిగారు, అటు కేంద్రవారు deficit budgets పెట్టినందుకు నాగిరెడ్డిగారు ఏమి చెపుతున్నారు అంటే-ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు దివాళాకు సిద్ధంగా ఉన్నదని మీద్వారా ఆంధ్రప్రజలను హెచ్చరిస్తున్నాను అన్నారు. హెచ్చరించితే ఏమి లాభం. ప్రతిపక్షంవారికికూడ బాధ్యత ఉన్నది. కనుక దివాళా కాకుండా ఉండే మార్గాలను యిందాక శివయ్యగారు చెప్పినట్లు కొన్ని నిర్మాణాత్మకమైనవి చేసినట్లయితే వారికి, దేశానికి కూడ లాభం కలిగి ఉండేది. దేశం పోయినతరువాత నాగిరెడ్డిగారి పార్టీ చేసేదిలేదు, యింకో పార్టి చేసేది లేదు. కొంత మాన్ మేడ్ చిక్కులవల్ల, కొంత గాడ్ మేడ్ చిక్కులవల్ల యీనాడు యీ పరిస్థితి వచ్చింది. వాటిని ఎదుర్కొని ముఖ్య మంత్రిగారు ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి అధికం చేయడానికి, వ్యవసాయానికి అభివృద్ధి చేసినందుకు వారి నభినందిస్తూ మరొకవిషయం సభవారి దృష్టికి తెస్తున్నాను. సోవియట్ యూనియన్ ప్రపంచంలో మొట్టమొదటిదిగా యీ ప్లాన్ డెవలెప్‌మెంటు, ఎకనామిక్ డెవలప్‌మెంటూ ప్రారంభించిన దేశం అని అందరూ ఒప్పుకుంటారు. మనకు మొదటి పంచవర్షప్రణాళిక అయిపోయింది. రెండు, మూడు, ప్రణాళికలుకూడా అయిపోయాయి. మన ప్రణాళికలు, వారి ప్రణాళికలు, మన ప్రణాళికల టైములో మనం ఎదుర్కొంటున్న కష్టాలు, వారి ప్రణాళికలటైములో వారు ఎదుర్కొంటున్న కష్టాలు కనుక పోల్చి చూస్తే కొంత సంబంధం వున్నట్లుగా వుంది. మొదటి పంచ వర్ష ప్రణాళికల దేశం మొత్తంమీద సత్ఫలితానిచ్చిందని అందరూ ఒప్పుకుంటున్నారు. ఆ ధైర్యముతో రెండవ ప్రణాళిక కొంచెం పెద్దది చేశారు. రష్యావారుకూడా మొదటి ప్రణాళికాకాలంలో చాల అవస్థలు పడ్డారు. మనం ఇక్కడ అమెరికావారి సహాయంతోనో మరొకరి సహాయంతోనో దేశంలో ఆకలిచావులు లేకుండా ప్రజలను రక్షిస్తున్నాము. రష్యాలో కన్స్యూమర్ గూడ్స్‌కు యాక్యూట్ షార్టేజి వచ్చి ప్రజలను దేశం వదలిపెట్టి పోతే పొండి అని కూడ వారి నాయకులు హెచ్చరిక చేసినట్లు వుంది. వారికి 5 ఏండ్ల కొకసారికాని సమావేశాలు లేవు. అపోజిషను పార్టీలే లేవు కనుక ఇంతమంది చచ్చి పోతున్నారు అంతమంది చచ్చిపోతున్నారు అనే గగ్గోలు లేదు. రెండవ ప్రణాళిక— వారి ప్రణాళిక మన ప్రణాళికకూడ చాలా బాగానే పనిచేశాయి. మూడవ ప్రణాళిక వచ్చేటప్పటికి వారికీ మనకూ కూడా చిక్కులు వచ్చాయి. మూడవ ప్రణాళిక ఆదిలోనే మనకు చైనాయుద్ధం వచ్చింది. వారికి జర్మను యుద్ధం వచ్చింది. వారు హిట్లరు పెట్టిన ప్రతి చిక్కును ఎదుర్కొని, స్టాలిన్‌గ్రాడ్‌లోని ప్రతి యింటిని, యుద్ధరంగంగా చేసి, స్త్రీలు, పురుషులుకూడ ఆ కష్టాలను ఎదుర్కొన్నారు. ఇక్కడ నిన్న ప్రతి పక్షంవారొకరు దివాళా అయిపోయిందన్నారు. ప్రణాళికాబద్ధమైన పద్ధతి పోయిందని నిన్న రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ అన్నారు. అది న్యాయమా! ప్రజలు, దేశము, కష్టములో ఉన్న యీ కాలంలో కేవలం రాజకీయ దృష్టితో ప్రజలను రెచ్చగొట్టేవిధంగా యిట్లా మాట్లాడడం న్యాయమా? ఈ కష్టకాలంలో వారుకూడ

ప్రభుత్వానికి అండదండగా వుండాలి. ముఖ్యమంత్రిగారుకూడ అందుకనే స్వపక్షం కంటె ప్రతిపక్షములవారితోనే ఎక్కువ సంప్రదింపులు జరుపుతూ శాంతియుతంగా నడపాలని చూస్తుంటే ఇటువంటి విమర్శలు తప్పడంలేదు. ముక్కు ఉన్నంతకాలం పడిశం తగ్గదన్నట్లుగా వస్తోంది ఇది. పశ్చిమబెంగాల్ సంగతి నేను చెప్పవలసిన పనిలేదు. యు. పి. లో లాండ్ శిస్తు రద్దుచేశారని చెప్పారు. టైమ్స్ ఆఫ్ ఇండియాలో చూస్తే భూమి శిస్తు రద్దు చేయాలనేదే మా వుద్దేశం కాని ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితులు ఒప్పుకోనందువల్ల రానున్న 5 ఏండ్లలో చేస్తాము అని చరణ్‌సింగ్‌గారు చెప్పినట్లు వుంది. ఈ 5 ఏండ్లలో ఈ ప్రభుత్వమే రద్దు చేస్తుందని ఎందుకు చెప్పలేదు ? అన్ని రాష్ట్రాలలోను కాంగ్రెస్‌వారే పరిపాలిస్తుంటే మోనోలితిక్ అని రాజాజీగారు అంటూ వుంటారు. 8 రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వములు వచ్చాయి. వారి బడ్జటులుకూడ చూడాలి, లెఫ్టిస్ట్స్ స్పియర్ హెడ్ అనుకున్న నంబూద్రిపాదుగారే కొత్త పన్నులు వేశారు. ఇక్కడ మనం పన్నులు వేయాలంటే విమర్శిస్తున్నారు. అన్నాదురైగారు కూడ కొత్త పన్ను వేశారు. కొత్త పన్ను వేయని కాంగ్రెసేతర ప్రభుత్వాలు లేవు. వారు కాంగ్రెసు ప్రభుత్వములను ఓడించడం లేదు, ఓడిస్తే భూతల స్వర్గం వచ్చేది, స్వర్గం భూమిమీద వుండును అనేవారు, ఇప్పుడు వారు 8 రాష్ట్రాలలో వచ్చారు, భూతల స్వర్గము వచ్చిందో, గెరావో స్వర్గం వచ్చిందో—మనిషిని మనిషిని చంపుకు తింటున్నారు. కరువుకాటకాల విషయం వుంది. గాంధిగారు ఆ రోజులలో ఫామిన్ గురించి చెప్పారు. ఆ రోజులలో చెప్పినది ఇప్పుడు వర్తించదేమో కాని జనరల్‌గా అన్ని ప్రభుత్వాలకూ వర్తిస్తుంది. Famines of India are not a calamity descendant upon us from nature but it is a calamity created by the rulers, whether through ignorance, indifference or either consciously or otherwise' 1943 లో వచ్చిన బెంగాల్ ఫామిన్‌ను దృష్టిలో పెట్టుకొని మహాత్మగాంధిగారు ఈ విధంగా చెప్పి వుండవచ్చును. ఇప్పుడు బీహారులో కరువు వుంది. ఆంధ్రప్రదేశ్‌లోనే తిరువూరు, నందిగామ మున్నగునవి మెట్ట ప్రాంతాలు. వర్షాలు కురిస్తేగాని ఇరిగేషను కావడానికి అవకాశం లేదు అక్కడ. మొట్టమొదట కమ్యూనిటీ ప్రాజెక్టు అక్కడ పెట్టినప్పుడు అండర్‌గ్రౌండు వాటర్ డేవ్. చేయడానికి శ్రద్ధ బూనితే—వానదేవుడు లాకవుట్ డిక్లేర్ చేసినా ప్రజలు కష్టపడవలసిన పని వుండదు. మన ప్రభుత్వం ముందు కరువువచ్చే వల్నరబుల్ పాయింట్స్ అన్నిటినీ దృష్టిలో పెట్టుకొని పథకాలు వేయాలి. ఇప్పుడు బాంకే వారితో సంప్రదించి ఒక పెద్ద ప్రణాళిక తయారు చేశారు. ఆ ప్రణాళిక అమలు చేసేటప్పుడు ఎవరు వుంటారో—మైనర్ ఇరిగేషను టాంక్సు వున్నచోట బెడ్స్ ఆఫ్ ది మైనర్ ఇరిగేషన్ టాంక్సులో ట్యూబ్ వెల్స్ వేసే మార్గాలు ఇప్పటినుంచే అన్వేషించినట్లయితే వాన లేక పోయినా మానవులు బాధపడవలసిన అవసరం వుండదు. బడ్జెటులో వేస్టేజస్ చాలా వున్నాయి. లేటెస్టు ఆడిట్ రిపోర్టులో చూస్తే వర్క్స్ ఎక్స్‌పెన్షన్ క్రింద, వర్క్స్ ఎక్జిక్యూటెడ్ క్రింద బడ్జెటు ప్రొవిజను లేకుండా; ఎస్టిమేట్సు శాంక్షను లేకుండా కోట్లకొలది రూపాయలు ఖర్చు చేసినట్లు వుంది. ఇట్లా చేస్తే ఓవర్‌డ్రాఫ్టు పెరగక ఏమవుతుంది ? ఓవర్‌డ్రాఫ్టు పెరగడానికి

ఇదికూడ ఒక కారణమని నేను అభిప్రాయ పడుతున్నాను. ఒక్క 66-67 బడ్జెటులోనే ఇట్లా వచ్చిందా అంటే కాదు. 1961 నుంచి ప్రతి సంవత్సరపు ఆడిట్ రిపోర్టులోకూడ యీ చాప్టర్ వుంటోంది, అనాథరైజ్డు ఎగ్జిక్యూషన్ ఆఫ్ రోడ్స్ వంటి వాటికి కోట్లకొలది రూపాయలు వుంటోంది. దీనిని అరికట్టితే బడ్జెటులో లోపం వుండదు. నేను ఈ శాసనసభకు ఎన్నికై వచ్చినప్పటినుంచి చూస్తున్నాను— ఇది ఎవరికీ తెలియనిది కాదు. పి. డబ్ల్యు. డి. చరిత్రచూస్తే ఈ నాటికికూడ వేస్టేజి వుందని పార్లమెంటు మెంబర్సుకూడ చెబుతున్నారు. ఈస్టు ఇండియా కంపెనీవారు పి. డబ్ల్యు. డి. చరిత్ర పరిశీలన చేసి రి ఆర్గనైజు చేశారు. 62 నుంచీ పి. డబ్ల్యు. డిపార్టుమెంటును రీ ఆర్గనైజు చేయడం చాల అవసరమని గగ్గోలు పెట్టినప్పుడు— దురదృష్టవశాత్తు ప్రభుత్వ దృష్టికి రాలేదు. గత సంవత్సరములో మీరు అపాయింట్ చేసిన ఎస్టిమేట్స్ కమిటీవారు క్షుణ్ణంగా పరిశీలించి ఎంతెంత వేస్టేజి అవుతున్నదో, డబ్బు ఎట్లా ఖర్చు అవుతున్నదో మూడురోజులు కూర్చుని ఒక సమగ్రమైన రిపోర్టు తయారు చేశాము. ముఖ్యమంత్రిగారు రిపోర్టులు వస్తూవుంటాయి, పోతూ వుంటాయి అనే ధోరణితో కాకుండా నిపుణులతో పరిశీలించినా సరే బాగుంటుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో వేస్టేజి లేకపోతే కేంద్ర ప్రభుత్వం డబ్బు యివ్వకపోయినా లక్షలకొలది ఏకరాలు సాగు కావడానికి అవకాశం వుంటుంది. గత సంవత్సరం 6 లక్షల ఎకరాలు సాగవుతుంది అన్నారు. గత సంవత్సరం ఆగష్టు మూడవ తేదీన జి. ఎ. నరసింహారావుగారు కాలవ ప్రారంభానికి పూజ చేస్తుంటే తిలకించే అవకాశం మాకు కలిగింది, రైట్ బాంక్ కెనాల్—గుంటూరు జిల్లావారు డాన్సులు చేసుకుంటూ, ప్రభలవలె అక్కడకు వచ్చారు. కరువు తీరిందని సంతోషించారు కాని 15 వేల ఎకరాలకంటే సాగు కాలేదని తెలిసింది. సమాచారమేమంటే—అక్కడ లో లెవెల్ టన్నెల్ వుంది. దానికి వెస్ట జర్మనీ వారొచ్చి గేట్స్ పెట్టారు. ఒక పెద్దవారి సలహా ప్రకారం తెరచి వుంచామని ఒకరు చెప్పారు, కృష్ణా డెల్టా అంతా పాడైపోయింది వర్షం లేనందువల్ల, అందువల్ల తెరిచి వుంచామని ఒకరు చెప్పారు. తరువాత తెలుసుకుంటే వచ్చినదేమంటే— Those gates refused to get closed. వాటర్ అంతా డ్రెయిన్ అయిపోయింది. 6 లక్షల ఎకరాలనుకున్నదల్లా 15 వేల ఎకరాలయింది. విజయభాస్కరరెడ్డిగారు అక్కడకు వెళ్లి రైతులకు నూతనోత్సాహం కలిగించి వచ్చారు, సంతోషమే. ఈ సారైనా ఇటువంటి టెక్నికల్ ఎరర్స్ జరగకుండా చూచుకోవాలి. Compilation of schedule rates, system of contract, standard specifications : ఒక అమెరికా రిటర్నడ్ భారతీయ ఇంజనీరుగారు ఒక ప్రాజెక్టుకు ప్రొవైడ్ చేసిన ఐరన్ అండ్ సిమెంటుతో రెండు ప్రాజెక్టులు యీజీగా కట్టవచ్చును అని చెప్పారు. చాల వేస్టే అయిపోతోంది. ఏ ప్రాజెక్టు ఏ కాంట్రాక్టువల్ల కూలి పోతుందోనని ఎక్కువ సిమెంటు పెట్టినమాట నిజమేనని అక్కడివారు ఒప్పుకున్నారు. పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటులో కోట్లకొలది ఖర్చు చేస్తున్నది వృథా అవుతుంటే రిట్రెంచిమెంటు చేస్తున్నారు. రిట్రెంచి చేసినందువల్ల వచ్చేది 5 కోట్లు అయితే ఆందోళన చాల ఎక్కువగా వుంటోంది. రిట్రెంచిమెంటు తగ్గించి, వేస్టేజస్ లేకుండా, బడ్జెటు ప్రొవిజను, ఎస్టిమేట్స్ శాంక్షను లేకుండా ఖర్చయ్యే పనులను

ముఖ్యమంత్రిగారు ప్లగ్ చేసినట్లయితే తప్పకుండా రిట్రెంచిమెంటు లేకుండానే, యీ కష్ట కాలంలోకూడ బడ్జెటును సమన్వయపరచుకోడానికి అవకాశం వుంటుంది. మరొక చిన్న విషయం wastage అనే విషయం పై నేను ఒకటేన్న చెప్పడం లేదు. 1958 వ సంవత్సరంలో ప్రధాని నెహ్రూగారు నేషనల్ డెవలప్‌మెంటు కవున్సిలులో మాట్లాడుతూ ఈ ప్రశ్న raise చేసారు. ఎంతో wastage అయిపోతోంధి, అందులో 10% save చేసినా 300 కోట్లు save అవుతాయని అన్నారు. దానిపై ఖోస్లాగారి అధ్యక్షతన ఒక నిపుణుల కమిటీని వేసారు, వారు ఒక ప్రణాళిక తయారు చేసారు. దానిని అందరు ముఖ్యమంత్రులకు పంపించారు. As early as 1962 from the Deputy Chairman, Planning Commission, May 31, 1962. దానిపై ఏమి action తీసుకున్నారు అని డిపార్టుమెంటులకు పంపాము. ఇది చాలా ముఖ్యమైన విషయం; ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావాలి. దీనిని చదివి సెలవు తీసుకుంటాను ; ఈ లోపల బెల్ కొట్టవద్దని కోరుతున్నాను.

First Question :—Is it not a fact that the Deputy Chairman Planning Commission, addressed D.O. Letter dated 31-5-1962 to the Chief Minister and advised him to constitute what are called Cost Reduction Committees not only in every project under construction but also a Committee at State level?

Answer :—Yes, Sir.

Second Question :—If so, what was the action taken on the said D.O. letter?

Answer:—In G. O. Ms. No. 2011, Public Works Department. dated 12-8-1965 a Committee has been constituted for reduction of cost of construction in the major projects in order to have periodical evaluation of the cost of construction of major and medium irrigation projects, roads and buildings, electricity, etc. మనకు వచ్చింది 1962 మే లో ; action తీసుకున్నది 1965 అగస్టులో.

3rd Question :—What is the result of the action taken thereon? If possible, a detailed note may be furnished?

Answer :—The Committee constituted by the Government is yet to meet to consider the issues connected with reduction of cost of construction of the projects.

The questions and answers speak for themselves.

1958లో ప్రధానమంత్రిగారు నేషనల్ డెవలప్‌మెంటు కవున్సిలులో wastage అయి పోతోంది అని అంటే దానిని పరిశీలించాలని expert committee ని వేయడం, వారు ప్రణాళికను తయారు చేయడానికి రెండు సంవత్సరాలు పట్టడం, తరువాత ముఖ్యమంత్రులకు పంపడానికి మరొక రెండు సంవత్సరాలు, 1965లో action తీసుకోడానికి ప్రారంభిస్తే మనం ఇపుడు 1967లో ఉన్నాము. ఇవి చాలా difficult times అంటున్నారు. ఈ రిపోర్టు తరువాత ఇప్పటికైనా ఒక కమిటీ ఏర్పడిందో లేదో తెలియదు. ఇది చాలా విచారకరమైన విషయం. ఈ విధమైన lost reduction చేయకుండా retrenchment చేసి బంట్రోతులను గుమాస్తాలను ఎంత మందిని తీసివేసినా ప్రయోజనం లేదు. నాకంటె ముఖ్యమంత్రిగారికే ఈ విషయం బాగా తెలుసు. ఇంకా అనేకమైన discrapancies ఉన్నాయి; కాని time లేదు. మరొక్క విషయం—తిండి విషయంలో ఇప్పటి విధానంవల్ల ఎవరికి తృప్తి లేదు పండించే రైతుకు incentive కావాలని ఇస్తున్నాము. ఎంతైనా మిల్లరకు ఇవ్వడం లేదు అని వారు అంటారు. అమ్మకం చేసే retailer మిల్లరునుంచి వచ్చే బియ్యంతో చస్తున్నాం అంటున్నారు. ఉరకమట్టి అన్నీ కలిసి ఉంటాయి. Consumer గోల వినేవారే లేరు. ఏదో కొంత బియ్యం సైకిల్ మీదనో రిక్షా మీదనో గాడిద మీదనో తెచ్చుకుంటున్నారు; అల్లరి లేకుండా పోతోంది అని ముఖ్యమంత్రిగారు సంతృప్తి పడితే సరిపోదు. ఈ విధానం రద్దు చేసినందువల్ల ప్రమాదం ఏమీ లేదు. Buffer stocks చేతిలో పెట్టుకుని ఎవరైనా బ్లాక్ మార్కెట్ చేస్తూంటే ఉరిశిక్ష వేయ వచ్చును; buffer stocks ను scarcity ప్రాంతాలకు కదిలిస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. ఇది పరవాలేదు అని ఉపేక్షించి ఊరుకుంటే దాని పరిణామాలు ఊహించడానికే నాకు తాహతు లేదు. మంచి మేధావి అయిన వి. బి. రాజుగారు సివిల్ సప్లయిస్ మంత్రి అయారంటే నా బోటివారము సంతోషించాము. Practical man అయిన ముఖ్యమంత్రిగారి నాయకత్వాన మేధావి అయిన వి. బి. రాజుగారు సివిల్ సప్లయిస్ విషయంలో ఆంధ్ర ప్రదేశ్‌కు అక్షరాలలోనే కాకుండా అన్ని విషయాలలోను అగ్ర స్థానం అందుకుంటుందని ఆశించాము. ఆ గడువు ఇంకా ఉంది కనుక చేయాలి అని మనవి చేస్తున్నాను. విద్యా విధానం విషయంలో ప్రభుత్వం మంచి సూచనలే చేస్తారు. No student need be turned out for want of accommodation. చాలా మంచి landable, lofty ideal కాని ఆచరణలో ఎక్కడకు వెళ్లినా చాలా బాధగా ఉన్నది. మా విజయవాడ పట్టణంలో— నేను exaggration చేయడం లేదు—వచ్చిన వాణ్ని బ్రతికించాలని అడగడం లేదు తప్ప 5వ క్లాసునుంచి M.B.B.S. వరకు సీటు ఇప్పించాలని శాసన సభ్యుణ్ని చంపుతారు. ఎక్కడకు పోయినా, 1st form కు మావద్ద ఖాళీలేదు అంటారు. ప్రవేటు మానేజిమెంట్సు వద్దకు పంపితే డొనేషన్లు ఇవ్వాలి అంటారు. దానికి రసీదు ఇవ్వరు. ఎడ్యుకేషన్ లో కూడా బ్లాక్ మార్కెటు, unaccounted money ఏర్పడుతోంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు బియ్యం ఎట్లా సప్లై కావడంలేదో ప్రభుత్వం ఉద్దేశించిన విధంగా విద్య ఎవరికీ

లభించడం లేదు. డైరక్టరుగారు డబ్బు వసూలు చేయకూడదను విధానాన్ని అడ్మిషన్ల సమయంలో గట్టిగా అమలు చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ సి.హెచ్. జంగారెడ్డి :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటులో ప్రజలపై పన్నులు భారం ఎక్కువ పడుతోంది. దానిని నేను వ్యతిరేకిస్తున్నాను.

( Mr. Deputy Speaker in the Chair )

దుడ్డు ఎవరి చేతులో ఉంటే బర్రె వానిది అన్న సామెతగా నడుస్తున్నది ప్రభుత్వం. ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ్యులందరు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని, కేంద్ర ప్రభుత్వం ఆంధ్రపై చూపుతున్న చిన్న చూపును విమర్శించినారు. చాలా సంతోషం. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య ఉన్న అవినాభావ సంబంధం గురించి వారు చేస్తున్న అన్యాయాలు గురించి చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఉక్కు ఫ్యాక్టరీ గురించి జరిగిన అలజడి గురించి మద్రాసులో కూడా అటువంటి అలజడి రేకెత్తించడం గురించి అనుభవం కలిగిన సభ్యులు చెప్పారు. కేవలం ఎవరికి బలం ఉంటే వారిదే రాజ్యం అన్నట్లు ఉన్నది. తెలంగాణానుంచి వచ్చిన శాసన సభ్యులు తెలంగాణా యొక్క వెనుక బడిన తనం గురించి చెప్పకుండా ఉండలేరు. ఏ విధంగా కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వాన్ని చిన్న చూపు చూస్తున్నదో అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణా ప్రాంతానికి ఇచ్చిన హామీలను పూర్తి చేయడం లేదని చెప్పడానికి మావద్ద కొన్ని నిదర్శనాలున్నాయి. చిన్నవాడి నెత్తి పెద్దవాడు కొడితే పెద్దవాడి నెత్తి పెరుమాళ్లు కొట్టాడన్నట్లున్నది ఈ వ్యవహారం. 1-11-1956న తెలంగాణా ఆంధ్రలో కలువ కూడదని అనుకున్నప్పుడు ఒక రీజినియల్ కమిటీని ఏర్పాటు చేసి దానికి బడ్జెటు ఉంటుంది, రక్షణలు కలుగుతాయని చెప్పడం జరిగింది. ఇపుడు తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలు పర్యటించినట్లయితే తెలంగాణా ప్రజలలో ఒక విధమైన అసంతృప్తి కనిపిస్తుంది. తెలంగాణా రివెన్యూలు తెలంగాణాకు వినియోగించవలసిన అవసరం ఉంది. బడ్జెటు లెక్కలను బట్టి ఆంధ్రలో 689.89 కోట్లు ఉంటే ఖర్చు 740.07 కోట్లు పెట్టారు. అంటే 51 కోట్లు ఎక్కువ ఖర్చు చేసారు అన్నమాట. తెలంగాణా విషయంలో 394.81 కోట్లు ఉంటే 375.11 కోట్లు మాత్రమే ఖర్చుచేసారు 19 కోట్ల పైగా బడ్జెటు ఎక్కడకు పోయింది తెలియదు. అట్లాగే మరొక సంవత్సరంలోకూడా జరిగింది. తెలంగాణా ప్రాంతంలో కేటాయించిన డబ్బు ఖర్చు కాకపోతే తెలంగాణా కుంటుపడిపోతుంది. తెలంగాణా ప్రజలకు యేదైతే రక్షణ యిచ్చారో దానికి రక్షణ యేమాత్రం లేకుండా పోతున్నది. ఒక విధముగా చూస్తే 1:3 రేషియో ఏదయితే పెట్టినారో దానిని యెంత వరకు అనులుపరుస్తున్నారో బయటపడుతుంది. ఉదాహరణకు యెడ్యుకేషను విషయం చూస్తే 1-11-56 తరువాత మెడికలు కాలేజీలు ఆంధ్ర ప్రాంతంలో రెండు పెట్టినారు. ఆ లెక్కన యిక్కడ ఒకటి పెట్టవలసి ఉన్నది. కాని పెట్టలేదు. ప్రయివేటు కాలేజీ పెట్టినారు. ప్రయివేటు కాలేజీలో యీ సంవత్సరం వేయి రూపాయలు అదనం చేశారు. గత రెండుమూడు సంవత్సరాల క్రితం 50 సీట్లు ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వం కొని

తెలంగాణా ప్రజలలో వెనుకబడిన పీద విద్యార్థులకు కేటాయించింది. కాని యీ సంవత్సరం చేయనందువల్ల 130 సీట్సు తెలంగాణా ప్రజలు సద్వినియోగం చేసుకొనే పరిస్థితి లేకపోయింది. అవిధముగా మెడికలు కాలేజీల విషయం జరిగింది. విద్య విషయములో ట్రెయినింగు స్కూల్సు విషయంలో పాలిటెక్నికు విషయంలో చూసినా చిన్నచూపు జరుగుతున్నది. ఇది యిక్కడ ఉన్నటువంటి ప్రజలకు అసంతృప్తికరంగా ఉన్నది. ట్రెజరీ బెంచీలో ఉన్నవారు దీని విషయం చెప్పలేని పరిస్థితి యేర్పడింది. యెలక్ట్రిసిటీ విషయంలో చూసినా యెక్కడయితే యింప్రూవ్మెంటు ఉందని చూస్తే 1:4 రేషియోలో ఉంది. అక్కడ 4 ఊర్లకు యిస్తే యిక్కడ ఒక ఊరుకు యిచ్చినట్లు కనిపిస్తున్నది. అదే విధముగా సర్వీసెసు విషయంలో చూస్తే రిట్రెంచిమెంటు గురించి కాలెన్సనులో చెప్పాను. తీసివేయడంలో 1:1 తీసివేసినారు. దాని గురించి రిప్రజెంటేషను చేసినతరువాత యింటిగ్రేటెడు సీనియారిటీలిస్టు పబ్లికుసర్వీసు కమీషను తయారుచేసినది టాపు టు బాటం చేస్తారని చెప్పినారు. చెప్పేవరకు బాగానే ఉంది. విని పట్టించుకుని యెంతవరకు చేస్తారనేది చూడవలసి ఉన్నది. మంత్రుల విషయంలో 1:2 ఉన్నదానిని 1:1 చేయడంవల్ల సంతృప్తిచెంది ఊరుకుంటున్నారనే పరిస్థితి ప్రజలలో కలిగింది. దీని గురించి ఒక్కొక్కప్పుడు మూవుమెంటు తెస్తారేమో, తరువాత యేమి జరుగుతుందోననిపిస్తుంది. అందుచేత యిక్కడ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాన్ని చిన్నచూపు చూస్తున్నారు కనుక మన రాష్ట్రమును కేంద్రం చిన్నచూపు చూడడంలో ఆశ్చర్యంలేదు. అచ్యుతరెడ్డిగారు ఒక విషయం చెప్పినారు. చెన్నారెడ్డిగారి నియోజకవర్గంలో 50 పర్సెంటు గ్రామాలకు యెలక్ట్రిసిటీ ఉంటే వారి నియోజకవర్గంలో 2 పర్సెంటు గ్రామాలకు కూడా లేదని అన్నారు మంత్రివర్యులు యే నియోజకవర్గం నుంచి వచ్చారో వారు తిరిగి యెన్నికలలో రావడానికి వీలుగా ప్రయత్నంచేస్తారని తత్ఫలితంగా అధికారంలో ఉన్నవారి నియోజకవర్గాలకే యెక్కువ పనులు జరుగుతున్నాయని ఐటమువారీగా చూస్తే తెలుస్తుంది. అందుచేత యీ సందర్భంలో కొన్ని విషయాలు మీముందు ఉంచక తప్పదు. గత సంవత్సరం యెన్నికల ముందు తెలంగాణా ప్రాంతంలో అదిలాబాదు జిల్లాలో 25 గ్రామాలకు యిచ్చినారు. వరంగల్లులో 11 యిచ్చినారు. 11 కె.వి. లైన్సుయిచ్చి కరెంటు పరిస్థితి యేర్పడింది. ఆ విధముగా యెన్నికల సందర్భంలో దుర్వినియోగం అయినదని చెప్పకతప్పదు. పర్సెంటేజి చూస్తే దానినిబట్టి క్లియర్గా ఒకటి కనిపిస్తుంది. బలం ఉన్నవారికీ వస్తున్నది ఖమ్మంలో 5, వరంగల్లులో 11, అదిలాబాదు 25, కరీంనగరు 12 యీ విధముగా వరంగల్లు డివిజనులో యిచ్చారు. యెలక్ట్రిసిటీ విషయంలో అన్రెమ్యూనరేటివుగా ఉన్న గ్రామాలకు యివ్వడం వల్ల యెలక్ట్రిసిటీ బోర్డుకు నష్టం వస్తున్నది. మంత్రివర్యుల దగ్గర పైరవీకారులకు అన్రెమ్యూనరేటివుగా ఉన్నప్పటికీ ఆ గ్రామాలకు 12% చూపించి దొంగ సంతకాలు చేయించి యెలక్ట్రిసిటీ యిప్పించడంవల్ల నష్టం వస్తున్నది. అలా జరగడం సమంజసముగా లేదు. యెక్కడైతే అగ్రికల్చరలు నీడ్సు ఉన్నాయో యెక్కడయితే పండించడానికి సిద్ధంగా ఉన్నారో అక్కడ యివ్వకుండా అదిలాబాదులో అడివి ప్రాంతంలో 10 గుడిసెలు ఉన్నటువంటి చోట కరెంటు యిస్తే దానివల్ల దుబారా అవుతుంది. అన్రెమ్యూనరేటివు అవుతుంది. ఇదే సందర్భంలో గత యెన్నికలలో కాంగ్రెసువారు యెట్లా వినియోగించుకున్నారో మనవి చేస్తున్నాను.

ఇందిరా గాంధీగారి పర్యటన సందర్భంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సీక్రెటు సర్క్యులరు అన్ని డిపార్టుమెంటులకు యిచ్చినారు. నాదగ్గర ఉన్నది. దానిలో యెలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో 2 కె. వి. పెట్టి మైకు చెడకుండా మైక్సు అరేంజి చేయాలని చెప్పినారు. యెన్నికల టూరింగులో పర్యటనకు పోలీసు సిబ్బంది మాత్రమే కాకుండా ప్రధానమంత్రిగారికి రక్షణ కల్పించి, యెన్నికల ప్రచారానికి సాధన సామగ్రి సమకూర్చవలసినదని ప్రభుత్వం సీక్రెటు సర్క్యులరు యిస్యూచేసినది. దానినిబట్టి యెంత దుబారా అయినదో అర్థమవుతుంది. బలం ఉన్నవారికే పనులు జరుగుతున్నాయి. అదే విధముగా చూస్తే స్పీకరుగారు 1:2 రేషియోలోనే పేర్లు పిలుస్తున్నారు. బలం ఉంది కాబట్టి యెన్నికల సందర్భంలో పెట్టిన ఖర్చు చూస్తే ప్రధాని ఇందిరా గాంధీగారికి యెంత ఖర్చుయిందని ఒక ప్రశ్నవేస్తే దురదృష్టవశాత్తు స్పీకరుగారు డిసెలౌ చేయడం జరిగింది. ఈ విధముగా దుబారా ఖర్చు జరగడం అన్యాయం. ఐటంవారీగా చూస్తే పోచంపాడు విషయంలో 1968 నాటికి నీళ్లు యిస్తామన్నారుకాని 1979 నాటికైనా నీరు యిచ్చే పరిస్థితిలేదు, 17 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. దానికి కావలసినది 41 కోట్లు చిల్లర ఉంది. ఒక్కొక్క సంవత్సరం బడ్జెటు చూస్తే యీ ప్రాజెక్టును యీ ప్రాజెక్టును మనం చూస్తామా అని అనుమానం కలుగుతుంది 1959 లో 5 లక్షలు, 1960-61లో 20 లక్షలు, 1961-62 లో 21 లక్షలు యీ విధముగా చూస్తే యెక్కువకు యెక్కువ యిచ్చింది 1965-66లో 2 కోట్ల 93వేలు యిచ్చారు. ఈ సంవత్సరం ఒకకోటి 80 లక్షలు యిచ్చారు. దానిలో 50 లక్షలు వరకు క్వార్టర్సుకు వెచ్చించి ప్రాజెక్టు పని పూర్తికావాలంటే పూర్తికావడంలేదు. ఇదంతా చూస్తే యేమనిపిస్తుందంటే 1947లో విప్లవం వచ్చినట్లు అప్పుడప్పుడు వస్తుందేమోనని అనుమానం కలుగుతున్నది. అటువంటి అనుమానానికి దారితీయకుండా యిప్పటికైనా ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతం అయిన తెలంగాణాలో ఉన్న ప్రజలకు 1956 వ సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వం యేర్పాటు చేసిన సందర్భంలో చేసిన అగ్రిమెంటు తప్పకుండా తూ.చ తప్పకుండా పాటించాలని తమద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తూ శలవుతీసుకుంటున్నాను

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు):—అధ్యక్షా, మన ముఖ్యమంత్రిగారు శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉన్న రిసోర్సెసుతో ఒక బెస్టు బడ్జెటును ప్రవేశపెట్టినారు. దానికి వారికి నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ముఖ్యంగా ఉన్న రిసోర్సెసును అగ్రికల్చరు, యిరిగేషను యిటువంటి వీటికి మాత్రమే యెక్కువగా కేటాయించడం జరిగింది. అభివృద్ధి పనులకు మాత్రమే యెక్కువగా శ్రద్ధ యివ్వడం జరిగింది. ఇది చాలా సంతోషకరమైన విషయము. ఈ బడ్జెటును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. అయినప్పటికిని యీ దేశంలో మన రాష్ట్రంలో ఉన్న ప్రజల స్థితిగతులు చూస్తుంటే రోజురోజుకు బీదవారు మరింత బీదవారుగాను ధనవంతులు మరింత ధనవంతులుగాను మారిపోతున్నారనే విషయం మరువరాని విషయం.

బీదవారు బ్రతకడమే చాలకష్టమై పోతున్నది. చిన్న ప్రభుత్వ ఉద్యోగులు తిండి గింజలు కొనాలన్నా, ఇతర వస్తువులు కొనాలన్నా కష్టముగా వుంటున్నది వీటన్నింటిని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. వ్యవసాయానికి top priority ఇచ్చారు

సంతోషించతగ విషయమే. Credit facilities రైతులకు సరిగా లేవు. ఈ credit facilities విషయంలో చాల వాగ్వివాదాలున్నవి. చాలమంది మిత్రులు సలహాలు ఇచ్చారు. Pass books రైతులకు ఇవ్వాలనే సలహా మంచిదే. రైతులు pass books అడుగుతున్నారు. ఆ రైతుయొక్క ఆస్థి ఎంత వున్నదీ pass book లో నమోదు చేస్తే దానిప్రకారం రైతులకు సులభముగా అప్పు దొరకడానికి అవకాశము కలుగుతుంది. దీనిని కూడ ప్రభుత్వము గుర్తించి అమలు జరపాలని కోరుతున్నాను. Small Scale Industries medium industries కి అప్పు యిచ్చి waste చేస్తున్నాము. 5, 6 నెలల క్రింద ఢిల్లీ నుంచి ఒక కమిటీ వచ్చి on the spot applications తీసుకొని 10 కోట్ల రూపాయలు sanction చేయడము జరిగింది. అంతకంటెముందు అప్పు యిచ్చిన ఒక పరిశ్రమ స్థాపించడము జరగలేదు. ఆ పెట్టుబడి అంతా దుబారా జరుగుతోంది. వ్యవసాయ రంగములో అప్పులు ఇస్తే అధికోత్పత్తి చేసి మన రాష్ట్ర ప్రజల అవసరాలకేగాక ఇతర రాష్ట్రాలకు కూడ పంపడానికి అవకాశము వుంటుంది. వ్యవసాయానికి top priority యిచ్చాము కాదనడము లేదు. ఖర్చులు చాల పెరుగుతున్నవి. ఇదివరకు రూ. 60 లు వున్న డీసెల్ ఇంజను ఇప్పుడు రూ. 122 లు అయినది. 1956 కి ఇప్పటికి మూడింతలు, నాలుగింతలు ధరలు పెరిగినవి. కిర్లోస్కర్ 1500 రూపాయలు వుండేది 3000 రూపాయలు అయినది. Electricity రైతులకు యిచ్చే రేటు 8 పైసలనుంచి 12 పైసలకు పెంచారు. ఇది దురదృష్టకరమైన విషయము. అధికోత్పత్తి చేయాలంటూ పేద రైతాంగముపైన భారము వేయడము భావ్యము కాదు. ఈ విషయములో ముఖ్యమంత్రిగారు శ్రద్ధ వహించవలసినదిగా కోరుతున్నాను ఎరువుల ధర పెరిగినది అగ్రికల్చరల్ లేబర్ పైన రైతు ఎక్కువ investment పెట్టవలసి వస్తున్నది.

పంచాయతీరాజ్ డిపార్టుమెంటుద్వారా మైనర్ ఇర్రిగేషన్ వర్క్సు, ఇతర వ్యవసాయపు పనులు చేస్తున్నాము. పంచాయతీరాజ్ పూర్తిగా fail అయినది. అందువల్ల పంచాయతీరాజ్ డిపార్టుమెంటును అతిత్వరలో రద్దుచేసి దాని స్థానే ఇంకొక మెషీనరీని ప్రవేశపెడితే బాగుంటుంది. వివరాలలోకి ఇప్పుడు పోదలచుకోలేదు పంచాయతీరాజ్ డిమాండుపైన స్పీకరుగారు నాకు టైము ఇస్తే, ఏ విధముగా fail అయినదీ పూర్తిగా చెబుతాను. ఆంధ్రప్రదేశ్ లో 3 భాగాలున్నవని అందరికి తెలిసినదే. (1) కోస్తా జిల్లాలు (2) రాయలసీమ జిల్లాలు, (3) తెలంగాణా జిల్లాలు, ఈ మూడు ప్రాంతాలలో రాయలసీమ, తెలంగాణా జిల్లాలు వెనుకపడ్డ ప్రాంతాలు అని అందరికి తెలిసినదే. సంజీవరెడ్డిగారి దయవల్ల అయితేనేమి, బ్రహ్మానందరెడ్డిగారి దయవల్ల అయితేనేమి, ఈ 10 సంవత్సరాలలోను కెనాల్సు ద్వారాను, ప్రాజక్టుల ద్వారాను చాల అభివృద్ధి చెందినది. తెలంగాణా రోజు రోజుకు వెనుకపడి పోతున్నామా, అభివృద్ధిని సాధిస్తున్నామా అనే సందేహము కలుగుతున్నది. తెలంగాణాలో population 36%, area 42% వున్నది. 3rd plan లో 4?% resources మేము సాధించి వున్నాము. తెలంగాణా రీజినల్ కమిటీ function చేస్తున్నదో లేదో నాకు అర్థ కావడం లేదు. రీజినల్ కమిటీ ఏదైనా

తీర్మానము pass చేసినప్పటికి అమలు జరగడము లేదని భావిస్తున్నాను Balance of finances 5 కోట్ల 87 లక్షలు 3rd Plan లో release చేస్తున్నాము అన్నారు ఇంతవరకు release చేయలేదు. మొత్తము 10 సంవత్సరాలలో ఆంధ్రలో 88 కోట్లు ఎక్కువ ఖర్చు పెట్టాము. తెలంగాణాలో 22 కోట్లు తక్కువ ఖర్చు పెట్టాము అని తెలుసు. కోట్ల రూపాయలు తెలంగాణా ప్రాంతములో ఖర్చు పెడితేగాని తెలంగాణాకు న్యాయము చేసిన వారముకాము. కాబట్టి తగిన శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

ఇర్రిగేషను విషయములో చూస్తే తెలంగాణా ప్రాంతము చాల వెనుకబడి వున్నది. సాగుకు లాయకీ అయిన భూమిలో 16% భూమి మైనరు ఇర్రిగేషను క్రింద వుంది దానిలో 60% బావులు, చిన్న చిన్నకాల్వల ద్వారా సాగుఅవుతున్నది. ఆంధ్రలో 48% సాగుఅయ్యే భూమి వున్నది ప్రభుత్వము కొంత శ్రద్ధ వహించి తెలంగాణాకు వున్న 25 కోట్ల రూపాయల నుంచి ఖర్చు పెట్టి అభివృద్ధి చేయవలసి వున్నది. పోచంపాడు ప్రాజక్టు క్రింద 1969 లో నీరు ఇస్తామని అన్నారు. 1969 కాదుకదా 1989 నాటికయినా పూర్తి చేస్తామనే నమ్మకము నాకు లేదు. 1 కోటి 80 లక్షలు ప్రతి సంవత్సరము ఇస్తూవుంటే ఎన్ని సంవత్సరాలు పడుతుందని అడుగుతున్నాను. ఈ ప్రాజక్టును త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను.

Electricity ని యిచ్చిన గ్రామాలు ఆంధ్రలో 10 ఉంటె తెలంగాణాలో 3 గ్రామాలు వున్నవి. ఎలక్ట్రిసిటీ యివ్వవలసిన గ్రామాలు 4 గ్రామాలు ఆంధ్రలో వుంటే తెలంగాణాలో 3 వున్నవి. 3rd plan 4:1 నిష్పత్తిలో electricity వి విస్తరణ చేశాము. ఆంధ్రలో electrification అయిపోయిన 10 సంవత్సరాలకు గాని తెలంగాణాలో పూర్తికాదని భావిస్తున్నాను. తెలంగాణాలో గ్రామాలు దూర దూరముగా వున్నవి. సర్వే చేసినపుడు పూర్తిగా సర్వే మంజూరు కావడము లేదు. 10 సంవత్సరాల బదులు 12 సంవత్సరాలు పెడితే బాగుంటుంది. మెడికల్ ఫెసిలిటీస్ విషయములో కూడ తెలంగాణా చాల వెనుకపడి వున్నది. ఒక లక్ష జనాభాకు 54 బెడ్స్ ఆంధ్రలోవుంటే తెలంగాణాలో 18 బెడ్స్ వున్నవి. యువకుల సంక్షేమానికి, విద్యార్థుల సంక్షేమానికి ఎక్కువ బడ్జెటును కేటాయించలేదు. యువకులకు మినిస్ట్రీ create చేయాలన్న ఉద్దేశ్యము వుంటే ఆంధ్రరాష్ట్రములోవున్న youth directorate ని abolish చేశాము Information Department లో యువకుల గురించి కొన్ని ముఖ్యమైన ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేస్తాము అంటున్నారు. యువకుల సంక్షేమానికి బడ్జెటు ఎక్కువగా కేటాయించి వారి సంక్షేమానికి ఎక్కువ బాధ్యత వహించవలసినదిగా కోరుతున్నాను.

దుబారా ఖర్చు పంచాయతీ సమితులలోను, జిల్లా పరిషత్తులలోను జీప్స్ చాల వున్నవి. హైదరాబాదు సిటీలో ప్రభుత్వ వెహికిల్సు చాల ఎక్కువగా కన్పిస్తాయి. సాధ్యమైనంతవరకు గవర్నమెంటు వెహికిల్సును withdraw చేసుకొని గవర్నమెంటు ఆఫీసర్సు వెహికిల్సు కొనుక్కోడానికి డబ్బు అప్పు రూపముగా యిచ్చి recovery చేసుకొంటె బాగుంటుంది. పంచాయతీ సమితులలో జీపులను

withdraw చేసుకోవాలని మనవి చేస్తున్నాను. ఆఫీసర్సుకు సైకిలు మోటార్లు కొనుక్కోడానికి loans ఇస్తే బాగుంటుంది. ఇప్పుడు ఇంతకంటె భరించలేము అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (తిరుపతి):—అధ్యక్షా! ఈ బడ్జెటు ప్రసంగం చూస్తే గర్వించవలసిన విషయంగాని, సంతోషించవలసిన విషయంగాని, కనీసం తృప్తిపడ వలసిన అవసరంగాని ఏమీ కనిపించటంలేదు. మొత్తం వర్షాభావంవల్ల మన ఆర్థిక పరిస్థితి తలక్రిందులైందని, మనం ఏమీచేయలేని నిస్సహాయస్థితిలో ఉన్నామని, కాబట్టి కొత్తస్కీములు, అభివృద్ధికార్యక్రమాలు ఏమీ చేపట్టే స్థితిలో లేమని ముఖ్యమంత్రిగారు తమ ప్రసంగంలో చెప్పారు. వర్షాభావంవల్ల మనం ఏమీచేయలేని పరిస్థితిలో పడిపోయామనే వాదన ఏమాత్రం సబబుగా కనబడటంలేదు. 74 కోట్ల రూ.లతో ఒక ప్రణాళికను ప్రవేశపెట్టారు. కాని యీ సంవత్సరం 100 కోట్ల రు. ఇస్తేగాని పోయినసంవత్సరం చేపట్టిన కార్యక్రమాలు పూర్తిచేయటానికిగాని, ఇంకా కొత్త కార్యక్రమాలు కొద్దోగొప్పో చేపట్టటానికిగాని వీలుపడదు. ఈ విధంగా 100 కోట్ల రూ. కావలసిఉండగా, ప్రభుత్వం యీ సంవత్సరం ప్రారంభించవలసిన ప్రణాళికను 74 కోట్ల రూ.లకు దించారు. కనీసం ఆ 74 కోట్ల రూ.లు అయినా మనదగ్గర లేవు. కేంద్రప్రభుత్వం 57 కోట్ల రూ.లు ఇస్తేతప్ప మనం ఆ ప్రణాళికను చేపట్టే స్థితిలోలేము. కాబట్టి యీ పరిస్థితిలో మనకు ప్రణాళిక ఉన్నది అని అంటే చాలా హాస్యాస్పదము. అసలు ప్రణాళికను కేంద్రమే ఇంకా ఫైనలైజ్ చేయలేదు అంటున్నారు. ప్రణాళికకు తుదిరూపం కేంద్రప్రభుత్వం ఇవ్వనపుడు— మనకు కేంద్రప్రభుత్వం 57 కోట్ల రూ.లు ఇస్తుందని, మనం ఇంకా అదనంగా 17 కోట్ల రూ.లు సమకూర్చుకోవలసి ఉంటుందని చెప్పటం యీ అసెంబ్లీని, ప్రజలను భ్రమలపాలు చేయటంతప్ప వేరుకాదని మనవిచేస్తున్నాను. అసలు గతసంవత్సరం ప్రణాళికలేకుండానే పరిపాలన సాగించాము. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులుగాని, మైనర్, మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టులుగాని, వెనుక బడిన ప్రాంతాల్లో అభివృద్ధికి అవసరమైన ఎలక్ట్రిసిటీ ఇచ్చే విషయంగాని చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నదా అంటే అటువంటిది ఏమీ కనుపించదు. కాని యీ బడ్జెట్ ప్రజలకు పన్నులభారం ఇస్తున్నది. స్టాంప్ డ్యూటీ పెంచుతున్నారు. సుప్రీమ్‌కోర్టు వద్దని తీర్పుయిచ్చినా, యీ లాండ్ రెవిన్యూ వేయటం తప్పని 65లో ప్రతిపక్షాలు బ్రహ్మాండమైన ఆందోళన వెలిబుచ్చినా, అయినా ప్రభుత్వం విధిస్తే, సత్యాగ్రహాలు చేసినా, సత్యాగ్రహం విఫలమైతే, సుప్రీంకోర్టు వరకుపోయి ఇది సబబుకాదని తీర్పుతెచ్చినా— యీనాడు మరల వేరొకరూపంలో లాండ్ రెవిన్యూ వేయబోతున్నారు. సోషలిస్టిక్ ప్యాటర్న్ ఆఫ్ సొసైటీ పద్ధతిలో యీ ప్రభుత్వం పోతున్నదని ప్రజలను నమ్మించటానికి, మభ్యపెట్టటానికి పది రు.ల లోపు శిస్తు తగ్గించి చిన్నరైతులకు ఏదో మేలుచేస్తున్నామని చెప్పటం చాలా హాస్యాస్పదంగా ఉంటున్నది. 1955వ సంవత్సరంలో— పన్నులు బాగా పెంచని రోజుల్లో, ప్రతిపక్షం బలంగా ఉన్నరోజుల్లో ప్రకాశంపంతులుగారు 10 రు.ల లోపు పన్ను తగ్గిస్తామన్నారు. ఆ తర్వాత అనేక రూపాల్లో పన్నులు పెరిగాయి. ఇప్పుడు

10 రు.ల లోపు శిస్తు చెల్లించేవారు చాలాతక్కువ మంది ఉంటారు. ఊరికి ఏ ఒకరో ఇద్దరోతప్ప పన్నులు బాగాపెరిగిన యీ రోజుల్లో 10 రు.ల లోపు శిస్తు చెల్లించేవారు చాలా తక్కువగా ఉంటారు. ఒకవైపున రకరకాలుగా పన్నులు విపరీతంగా పెంచి 10 రు.ల లోపు శిస్తు రద్దుచేస్తామని చెప్పటం ప్రజలను ఏదో చిన్నగా తృప్తిపర్చటం తప్ప వేరుకాదు. కేంద్రప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు యీ సంవత్సరం 8.5 కోట్ల రు.లు ఇవ్వకపోతే ఇంకా ఒక నెలరోజులుతప్ప తర్వాత అక్కడ పని జరగదు అంటున్నారు. కేంద్రప్రభుత్వం 57 కోట్ల రూ లు ఇవ్వకపోతే, మనం 17 కోట్ల రూ.లు అదనంగా సమకూర్చుకోలేకపోతే యీ సంవత్సరం మనప్రభుత్వం మీడియమ్ ఇరిగేషన్ స్కీమ్ముగాని. మైనర్ ఇరిగేషన్ స్కీమ్ముగాని, లిఫ్టుఇరిగేషన్ స్కీమ్ముగాని సబ్సిడీబావులుగాని ఏ కార్యక్రమాలు అమలుజరపలేదు అన్నమాట. ఇపుడు యీ ప్రణాళికలో అమలుజరుపుతామని పేర్కొన్న నీటిపారుదల స్కీములు పనులు జరగవు అన్నమాట. కేవలం వర్షంమీద ఆధారపడి వర్షంరాకపోతే-మొత్తం అభివృద్ధికార్యకలాపాలు కుంటుపడిపోయాయి. మొత్తం కార్యక్రమాలు స్థంభించి పోయాయి అని చెప్పేమాట సబబుకాదు. ఏ 50 లక్షల రూపాయల స్కీము తీసుకోవాలన్నా మన రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వంవైపు చేతులుచాపటం సహజమై పోయింది. మనకు డబ్బుఉంది. కాని అనేకవిధాల దుబారాచేస్తున్నాం., అనేక రకాల డిపార్ట్‌మెంట్స్‌ను-పనిలేనటువంటి డిపార్టుమెంట్సును సృష్టించి వాటికోసం ప్రజలడబ్బు దుర్వినియోగం దుబారాచేస్తున్నాము. జనంమీద పన్నులు వేస్తున్నాము. ఆ విధంగా సంపాదించిన ఆదాయం ప్రజల అవసరములకు. ఎలక్ట్రిసిటీ సరఫరా చేయటానికి, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు అమలుజరపటానికి బావులు త్రవ్వించ టానికి ఖర్చుపెట్టకుండా అవహేళనకు గురయ్యే అనవసరమైన డిపార్టుమెంట్సు ఏర్పాటుచేసి వాటికి ఖర్చుపెడుతున్నారు. ఉదాహరణకు వుమన్ వెల్‌ఫేర్ డిపార్టు-మెంట్స్-స్త్రీ జన సంక్షేమశాఖ ఉంది. స్త్రీ పురుషుల సంక్షేమం చూడటానికి సోషల్‌వెల్‌ఫేర్ డిపార్టుమెంట్ ఉండనేఉన్నది. ఈ వుమెన్ వెల్‌ఫేర్ డిపార్టు-మెంట్ స్త్రీలకు ప్రత్యేకంగా చూడవలసిన సంక్షేమం ఏమిటో అర్థంకాదు. దీనికి కొన్ని లక్షల రూ.లు ఖర్చుపెడుతున్నారు. బెగ్గర్స్‌కు-బిక్షుకుల వసతిగృహం అని ఒకటి పెట్టారు. మనం 20, 30 లక్షల రూ.ల ప్రజాధనాన్ని అక్కడ కుప్పించి వృథాచేయటం తప్పితే, అందువల్ల బిక్షాటనం మనదేశంలో నిర్మూలనం అవుతుందా? మనదేశంలో దారిద్ర్యం నిర్మూలన అయినపుడే యీ బిక్షాటనం కూడ నిర్మూలన అవుతుందికాని. ఏ 20 లక్షల రు.లో, కోటి రూ.లో- ప్రజాధనం ఉన్నదికదా అని దానికి ఒక డైరక్టరేట్ ఏర్పాటుచేసి, ఎస్టాబ్లిష్‌మెంట్‌కు జీతభత్యాలు ఇచ్చి చేసినంత మాత్రమున బిక్షాటన పోతుందా? చిల్‌రన్ ప్రొటక్షన్ ఎస్టాబ్లిష్‌మెంట్ అని ఉంది. దానికి కొన్ని లక్షల రూ.లు ఖర్చుపెడుతున్నాము. హోమ్ ఫర్ బెగ్గర్స్‌కు 61 లక్షల రూ.లు ఖర్చుపెడుతున్నాము. కాటేజ్ ఇండస్ట్రీస్ అని పెట్టారు భారీపరిశ్రమలవల్ల ఉత్పత్తి వస్తుంది. 10 లక్షలు పెట్టుబడిపెట్టి భారిపరిశ్రమపెడితే ఒక లక్ష రూ.లో, 50 వేల రూ.లో దానినుండి ఉత్పత్తి కావాలి. ఈ కుటీరపరిశ్రమలు అంటే, కొన్ని ఊరికే మనకు కావలసినవారికి కొందరికి పోషం ఇవ్వటం అన్నమాట;- ఖాదీబోర్డు ఉన్నట్లు. తమకు కావలసిన మిత్రులను కొందరిని సంపాదించి ప్రజాధనాన్ని వారికి

దానం ఇచ్చి కుటీరపరిశ్రమలు అని బోర్డు తగిలించుకొని దానిద్వారా ప్రభుత్వం డబ్బు తీసుకోమని చెప్పటంతప్ప దానివల్ల దేశానికి జరుగుతున్న అదనపు మేలు ఏమైనా ఉన్నదా? దానివల్ల దేశాభివృద్ధి, దేశప్రగతి జరుగుతున్నదా? వాటివల్ల పారిశ్రామిక ఉత్పత్తి ఏమైనా జరుగుతున్నదా? ఏమీలేదు. ఈ 10 ఏండ్లుగా 1 కోటి 12 లక్షల రూ.లు వీటికొరకు ఖర్చుపెడుతున్నాము. ఈ పదేండ్లలో అయిన యీ 10 కోట్ల రూ.లు ఖర్చుపెడితే మనకు ఒక ఎరువుల ఫ్యాక్టరీ వచ్చేది. వ్యవసాయరాష్ట్రమైన మనరాష్ట్రంలో వ్యవసాయం బ్రహ్మాండంగా వృద్ధిలోకి వచ్చేది. మనం ఇటువంటి అనవసరమైన డిపార్టుమెంట్స్‌పై డబ్బు దుర్వినియోగం చేయకుండా పొదుపు చేసుకొంటే ప్రతి 50 లక్షల రూ.ల స్కీముకు కేంద్రప్రభుత్వం వద్దకు పోకుండా మనమే పనులు చేసుకోగలుగుతాము. మనకు ఉన్న రాష్ట్రవనరులను పొదుపుగా వాడుకొంటే చిన్నతరహా నీటిపారుదల స్కీములను, మనమే అమలుజరుపుకోగలము, గ్రామాలకు ఎలక్ట్రిసిటీ ఇవ్వగలము. పంచాయితీరాజ్య వ్యవస్థలో డబ్బు ఎంతో దుబారా జరుగుతున్నది. పంచాయితీరాజ్‌వ్యవస్థ యీ కాంగ్రెస్- తామే అధికారంలో ఉండేదానికి ఏర్పాటుచేసుకొన్నటువంటి అనధికారపార్టీ ఆరగ్నైజేషన్ అని చెబుతున్నాను;- అన్‌ఆఫీషియల్‌పార్టీ ఆర్గనైజేషన్ ఆఫ్ ది కాంగ్రెస్‌పార్టీ ఆర్గనై-జేషన్; తప్ప అది నిజమైన ప్రజోపయోగకరమైన సంస్థ కాదని నేను మనవిచేస్తున్నాను. పంచాయితీసమితులలోని ముఖ్యసేవికలు, ఎస్.ఇ.ఒ. గారు ఏమిచేస్తున్నారు? వి.ఎల్.డబ్ల్యు.ల పనిఏమిటి? వీరు ఇచ్చే తక్కావి సబ్సిడీలు రెవిన్యూ డిపార్టుమెంట్ వారు ఇస్తున్నారుకదా. ఈ బి.డి.ఒ.లు సమితి అధ్యక్షులు మొత్తం గ్రామజీవితమంతా తమపిడికిట్లో ఉంచుకోవటానికి యీ పంచాయితీరాజ్య వ్యవస్థను ఏర్పాటుచేసుకొన్నారు. తక్కావి అప్పులు కావాలన్నా, బావులుకావాలన్నా, వెల్ సబ్సిడీ కావాలన్నా, టీచర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేయాలన్నా, చిన్న పాఠశాల కావాలన్నా సమితి అధ్యక్షుని దగ్గరకు పోవాలి. ప్రతివిషయానికి సమితి అధ్యక్షుని దగ్గరకు పోవాలి. కోళ్ల పెంపకం ఆఫీసర్ ఎందుకు? ముఖ్యసేవికలు ఎందుకు? గ్రామాలలో వెటర్నరీ డాక్టర్స్ ఇద్దరు- ఒకరు గవర్నమెంట్ డాక్టర్, ఒకరు సమితి డాక్టర్- ఉంటారు. వాళ్ళు చేసేపని ఏమీలేదు. అసలు ఇపుడు చేయటానికి సమితిలో ఫండ్స్‌కూడ లేవు. ఆ స్టాఫ్ టేబుల్‌మీద కాళ్ళుపెట్టుకొని కబుర్లుచెప్పుకోవటంతప్ప చేసే పనిలేదు. పంచాయితీరాజ్ వ్యవస్థలో నిరుపయోగంగా డబ్బు ఖర్చు పెట్టబడుతున్నది. ఖర్చు పొదుపుచేస్తే కొన్ని కోట్ల రూ.లు పొదుపుచేసుకోవచ్చును. ఆ డబ్బుతో మన రాష్ట్రాభివృద్ధికి అవసరమైన ప్రణాళిక కార్యక్రమాలు అమలుచేసుకోవచ్చును. రాయలసీమ కర్నూలుజిల్లాలో పత్తికొండ తాలూకా ఉంది ప్రభుత్వం ఆ తాలుకాను విస్మరించారు. అక్కడ గాజులదిన్నె ప్రాజెక్టు ఉంది. అది మధ్యతరగతి ప్రాజెక్టు 20 సం.లనుండి దానికోసం ఆందోళన చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ఎలక్షన్ ముందువచ్చి దానికి పునాదిరాయి వేశారు. బడ్జెట్ ప్రసంగంలో వారు గాజులదిన్నె గురించి చెప్పారు. అది మా గాజులదిన్నె అని భ్రమపడ్డాము. అది పత్తికొండ తాలుకాకు సంబంధించింది కాదు. వ్యవసాయశాఖామంత్రి తిమ్మారెడ్డిగారు కర్నూలు వచ్చినపుడు వ్యవసాయదారుల సదస్సు గోష్టి ఏర్పాటుచేశారు. రైతులందరు వచ్చినారు. హంద్రీనదికి రెండువైపులా లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అమలుజరిపితే

రైతులకు చాలా ఉపయోగంగా ఉంటుందని, వ్యవసాయం అభివృద్ధి అవుతుందని అధికోత్పత్తి జరుగుతుందని- వారు రైతులతో సమాలోచన చేసినపుడు- చెప్పాము. ఇట్లా శాశ్వతకరువు నివారణ సదుపాయాలు కలుగజేస్తే, లిఫ్ట్ ఇరిగేషన్ బావుల నిర్మాణం చేపట్టితే బాగుంటుంది; అని చెప్పాము. ఆయన అప్పనని- అంగీకరించారు. రాయలసీమలో ఎక్కడ లిఫ్ట్ఇరిగేషన్‌కు వసతిఉంది, ఎక్కడ చిన్నచెరువులు కుంటలు కట్టవచ్చును, ఎక్కడ చిన్న నీటివసతులు కల్పించవచ్చును, ఎక్కడ ఆనకట్టలు కట్టవచ్చును- అన్నది సమగ్రంగా సర్వేచేయించి అందుకు మొత్తం ఎంత డబ్బు కావలసివస్తుందో ఎస్టిమేషన్ వేయించి ఒక ప్రణాళిక వేసుకొని ఎందుకు శాశ్వత కరువునివారణ చర్యలు తీసుకోకూడదు? కేవలం వర్షంమీద ఆధారపడి, వర్షం రాకపోతే మనం చేతులెత్తి, మనం ఏమీచేయలేము, కొత్తస్కీములు చేపట్టలేము అని మన నిస్పృహాయత తెలియచేసేబదులు- అటువంటి సర్వే జరిపి, మొత్తం మనకు ఉన్న నీటివనరులన్నీ ఉపయోగంలోకి తెస్తే ఎందుకు మనం అభివృద్ధిలోకిరాము? అని అడుగుతున్నాను. మనం పొదుపు గురించి మాట్లాడుతున్నాం. మొదట పంచాయతీ రాజ్యవ్యవస్థలోనే ఆ పొదుపును అమలుజరపాలి. ఆంగ్లేయపరిపాలననాటి బ్యూరోక్రాటిక్ పద్ధతి యింకా మన పరిపాలనలో సాగుతునే ఉంది. దానిని మార్చాలని కోరుతున్నాను అధ్యక్షా ! మనం మాటలు చెబుతున్నామేగాని పనులు సరిగా చేయడం లేదు. ప్రతి డిపార్టుమెంటులోను కరప్షన్ పెరిగిపోయింది. ఈ మాట నేను అంటున్నది కాదు, బజారులో ప్రజలు అనుకొంటున్న మాట. దీనిని నేను ఇక్కడ చెప్పక తప్పదు. P.W.D., ఎలక్ట్రిసిటీ, పంచాయితీ రాజ్ ఏ డిపార్టుమెంటులోనికి వెళ్లినా, న్యాయం జరుగడం లేదు. ఏ డిపార్టుమెంటు వారి విధులను సక్రమంగా నిర్వహించడం లేదు. ప్రభుత్వ యంత్రాంగం విఫలమై పురుగులు పట్టిపోయింది. ఈ యంత్రాంగాన్ని సక్రమంగా సరిదిదుతేగాని, పరిపాలన సక్రమంగా జరుగదని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. రామకృష్ణ చౌదరి (అనపర్తి) :—అధ్యక్షా ! 1967-68 సంవత్సరానికి గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్టును హృదయపూర్వకంగా బలపరస్తూ ఒకటి రెండు విషయాలు మనవిచేయదలచుకొన్నాను. ముఖ్యంగా ఇరిగేషన్‌ను-తీసుకొంటే ఈ 20 సంవత్సరాలలో మేజరు, మైనరు ఇరిగేషన్ స్కీములను ఎన్నిటినో అభివృద్ధి చేశాము. వాటి ఫలితాలను అనుభవిస్తున్నాము. ఇంకా కొన్నింటి రిజల్ట్సు రావలసి ఉంది. ఈ బడ్జెట్టులో నాగార్జునసాగర్, శ్రీశైలము, పోచంపాడు, తుంగభద్ర ప్రాజక్టులకు డబ్బు కేటాయించడం జరిగింది. గౌరవ సభ్యులు ఒకరు యింతకు ముందే ప్రస్తావించారు. ఆంధ్ర రాష్ట్రము భారత దేశానికి అన్నపూర్ణ అని ; అటువంటి అన్నపూర్ణ అయిన గోదావరి ఆనకట్ట నేడు ప్రమాద పరిస్థితులలో ఉంది. దానిమీద బారేజి కట్టడం అనే సమస్య గురించి ఈ బడ్జెట్టులో ప్రస్తావనే జరగలేదు. గతములో కృష్ణ ఆనకట్టకు ప్రమాదం సంభవించిన తరువాతనే బారేజి నిర్మాణానికి పూనుకోవడం జరిగింది అప్పట్లో కొందరు ఇంజనీర్లు తమ ప్రాణాలనుకోల్పోవడం జరిగింది. అటువంటి ప్రమాదమేగనుక, దీనికి జరిగినట్లయితే మిగులు రాష్ట్రం తరుగు రాష్ట్రంగా మారి, ఇతరులపై ఆధారపడవలసి వస్తుంది. ముఖ్యంగా ఈ ధవళేశ్వరం

ఆనకట్ట క్రింద 10, 12 లక్షల ఎకరాలు సాగుబడి అవుతున్నది. బారేజి నిర్మాణము అయితే, అదనంగా యింకొక నాలుగు లక్షలు సాగులోనికి వస్తుంది. అంటే 6, 7 లక్షల టన్నుల ధాన్యం అదనంగా వృద్ధి అవుతుంది. ఈ 1967 ఏప్రిల్ లోగా ఆరు లక్షల టన్నుల ఆహార ధాన్యాలు, సేకరించి కేంద్రానికి పంపిస్తామని చెప్పాము ; కాని 5 లక్షల టన్నులే ప్రొక్యూర్ చేయకలిగామని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఈ బేరేజ్ నిర్మాణమే కనుక జరిగినట్లయితే ఇంకో 5 లక్షలు అదనంగా పంపవచ్చు. ప్రభుత్వం ప్రొక్యూర్ చేసే మొత్తం ధాన్యం, ఉభయ గోదావరి జిల్లాల నుంచే సగానికి కంటె ఎక్కువగా ప్రొక్యూర్ చేస్తున్నారు. అటువంటి ముఖ్యమైన గోదావరి బారేజ్ గురించి ప్రస్తావించకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ప్రభుత్వం వెంటనే కొంత డబ్బు కేటాయించి, సత్వరంగా నిర్మాణానికి చర్యలు తీసుకొంటారని ఆశిస్తున్నాను. కాని చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకోవడం చందంగా మాత్రం ఉండకూడదని మనవి చేస్తున్నాను. ఆనకట్ట బాగున్నప్పుడే, బారేజి కట్టినట్లయితే ఖర్చు ఎక్కువ కాదు. లేకపోతే ఖర్చు ఎక్కువ అవుతుంది.

ఇక ఆహార పరిస్థితి ఉంది ప్రొక్యూర్‌మెంటు ఉంది. పెద్ద రైతుల వద్ద తప్ప చిన్న రైతులను ముట్టుకోవద్దని, వారిని హెరాస్‌మెంటు చేయవద్దని ఆర్డర్సు యిచ్చామని ముఖ్యమంత్రిగారు అన్నారు. కాని తూర్పు గోదావరి జిల్లాలో చిన్న రైతులే చాల యిక్కట్లు అనుభవిస్తున్నారు. ప్రొక్యూర్‌మెంటు అనేది ఒక నిర్దిష్టమైన పద్ధతిలో, ఎకరానికి ఏ ఐదు బస్తాలు చొప్పున levy చేసి—అది పంట వచ్చిన కాలంలోనే వసూలు చేసి మిగిలిన కాలంలో రైతులు తమ యిష్టం వచ్చినట్లు అమ్ముకొనే పరిస్థితి కలుగజేయవచ్చునని నా అభిప్రాయము.

ఆహార ఉత్పత్తి కంటె జనాభా ఉత్పత్తి పెరిగిపోతోంది. జనాభా ఉత్పత్తి యొక్క రేషియోతో ఆహార ఉత్పత్తి జరుగడం లేదు. కుటుంబ నియంత్రణ కార్యక్రమం కూడ సరిగా అమలు జరుగడం లేదు. ఆస్తులు ఉన్న పెద్ద కుటుంబీకులు, తమ ఆస్తులు డివైడు కాకుండా, ఉండాలనే ఉద్దేశ్యంతో ఎవరో కొందరు, కుటుంబ నియంత్రణ అమలు జరుపుతున్నారు కాని, సామాన్య ప్రజానీకంలో, ఆ కార్యక్రమము అంటే ప్రోత్సాహం లేదు. కార్మిక వర్గంలో, కుటుంబ నియంత్రణ అంటే ఆశక్తి లేదు. ఆహార పరిస్థితిని చక్కబెట్టడానికి, కుటుంబ నియంత్రణ కూడ చాలా అవసరమని నా అభిప్రాయం. ముఖ్యమంత్రిగారు తమ బడ్జెట్టు ప్రసంగంలో ఆహార పరిస్థితిని బాగుచేయుటకు, హల్లర్ మిల్సుపై taxes లేవు: దానివల్ల జాతీయంగా నష్టం వస్తుంది. దానిని అదుపులోకి తేవాలని ఆలోచిస్తున్నామని అన్నారు. పూర్వం దంపుడు బియ్యం ఉండేది. ఇప్పుడు దంపేవారు ఎవరూ లేరు. పెద్ద మిల్లులలో ఒకటి, అర బస్తాలు రావు. చిన్న చిన్న రైతులు ఈ హల్లర్ మిల్లులపైనే ఆధారపడి ఉన్నారు. దానిని మూసి వేస్తే చిన్న రైతులకు, మధ్య తరగతి ప్రజానీకానికి యిబ్బందిగా ఉంటుంది అందుచేత ముఖ్యమంత్రిగారు ఈ విషయం గురించి బాగుగా ఆలోచించాలని కోరుతున్నాను.

ఇక భూమి శిస్తు విషయం ఉంది. పది రూపాయలు, పది రూపాయలు లోపు శిస్తు చెల్లించే వారిని exempt చేశారని రెవిన్యూ మంత్రిగారు చెప్పారు. ప్రకాశం

గారు మెట్ట పల్లపు ప్రాంతం అని అనలేదు. అన్ని ప్రాంతాలకు యిచ్చారు. ఇప్పుడు మెట్ట ప్రాంతానికి మాత్రమే యిస్తున్నారు. ఇది అన్ని ప్రాంతాలకు యిస్తే బాగుం టుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా : మా జిల్లాలో అగ్ని మాపకదళాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఈ మధ్య మా జిల్లాలో అనేక అగ్ని ప్రమాదాలు జరిగాయి. అగ్ని మాపకదళాలు చాలా తక్కువగా ఉన్నందువలన అవి వచ్చేలోపుగానే ప్రమాదాలు చాలా జరిగి పోయాయి. అందుచేత ప్రతి తాలూకాకు ఒకటి చొప్పున, మునిసిపల్ పట్టణాలలోను, కొన్ని ప్రత్యేకమైన సెంటర్లలోను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

భూమి శిస్తు గురించి ఒక్కమాట చెప్పదలచుకొన్నాను. 1962లో చేసిన legal aspect లో చెల్లదని సుప్రీము కోర్టు అన్నది కాని, అసలు భూమి శిస్తే వసూలు చేయకూడదని చెప్పలేదు. భూమి మీద పన్నులు వేయవద్దని చెప్పలేదు. పన్నులు వేయకపోతే ప్రభుత్వం నడిచేది ఎట్లాగ? భూమి శిస్తు తప్పకుండా వేయ వలసినదే. పన్నులు వేయటంతో పాటు, రైతులకు రసాయనిక ఎరువులు వరి విత్తనాలు సకాలంలో సప్లయి చేయాలని కోరుతున్నాను. అలా రైతుకు కావలసిన ఎరువులు వగైరా సకాలంలో సప్లయి చేసినట్లయితే, రైతు హృదయ పూర్వకంగా పన్నులు యిస్తారు. నాకు ఈ అవకాశం యిచ్చినందులకు అధ్యక్షులవారికి నా హృదయ పూర్వక నమస్కారములు అర్పిస్తున్నాను.

శ్రీ ఎ. రామిరెడ్డి :—అధ్యక్షా, ఈవాళ మన బడ్జెట్టును చర్చించుకొనే సందర్భ ములో ఈ బడ్జెట్టు ప్రతిపాదించినట్టి ముఖ్యమంత్రిగారు చాలా దూరదృష్టిలో ప్రవేశ పెట్టారనేది స్పష్టం. కారణం ఏమంటే ఒకవైపున పన్నులు కట్టటంలేదు. మీ మీద భారం భరించలేదనటువంటిది, కాదని ప్రచారంలోనికి తీసికొని వచ్చే ఉద్దేశ్యమే కానివ్వండి మొత్తం ఈ సంవత్సరంలో వేసే పన్నులు మాత్రం చాలావరకు ఇదివర కటి బడ్జెట్టులో వుండేటటువంటి అంచనాలు వాటి అన్నిటికంటె అధికంగా వుందనే టటువంటిది మాత్రం స్పష్టం. ముఖ్యంగా మనమీ బడ్జెట్టును చూచుకొన్నట్లు అయితే దీనిలో ఒక లోపం మనకు కొట్టవచ్చినట్లు కన్పిస్తుంది. రెవిన్యూ తీసికొంటాం. దానిని ఖర్చు పెట్టుచున్నాం. సద్వినియోగం అవుతున్నదా లేదా అనేది మనం చూట్టం లేదు. మన ప్రణాళికలలోనే "Basic Defect" వుందని మాత్రం నాకు కన్పించు చున్నది. కారణం ఏమిటంటే మనం Expenditure చేస్తున్నాం. అనేక పద్దులపై చేస్తున్నాం వాటి మీద Net results ఏ విధంగా వస్తున్నాయి వాటిని మనం చూడ వలసిన అవసరం వుంది. కారణం ఏమిటంటే "Electricity" Department కానియ్యండి, minor irrigation శాఖ, కానియ్యండి, ఏ విధమైనటువంటి చిన్నవి చూసుకొన్నట్లయితే సుమారు నాలుగు వేల గ్రామాలకి యింత ఖర్చు పెట్టాలని వుంటుంది. కాని మనము ఈ సంవత్సరం నాల్గువేల గ్రామాలకు అంతా ఖర్చు పెట్టామా, లేక ఏ వెయ్యి గ్రామాలకో సరిపెట్టి మళ్ళీవచ్చే బడ్జెట్టులో కేటాయించటం జరుగుతుంది. ఈ విధమైన లోపం జరుగుతోంది అంటే లోపం ఎక్కడవుంది. అన్ని గ్రామాలకు సరఫరాచేసే విధంగా వుండాలి. Minor irrigation వల్ల అయ్యే

కటు అభివృద్ధిఅయ్యే సదుపాయాలు చేయలేకపోవుచున్నారు ఈ విధమైన "Basic" లోపమువల్ల ప్రజలకు ఎంతో లోటు జరుగుతోంది. ప్రభుత్వధనం దుబారా జరుగుతోంది. గారడీ అంకెలు కన్పించుచున్నాయి. నిర్మాణాత్మకమైన అభివృద్ధి ఎంత ఏ విధముగా జరిగిందో దానికి ఎంతఖర్చు పెట్టబడిందో మాత్రం స్పష్టంగాలేదు. మన రాష్ట్రంలోను, మన దేశంలోను, ప్రణాళికా బద్ధమైనటువంటి ఈ ప్రణాళికలలోనే ఈ లోపం వుందనేది స్పష్టం. ఈ లోపం సవరించుకొన్నప్పుడు మన ప్రణాళికలను మనం సక్రమముగా అమలు జరిపి, సద్వినియోగం చేయగలుగుతాం. నిర్మాణాత్మకమైన సూచనలు చేయటానికి అవకాశం వుంటుంది. ఏ ప్రభుత్వమైనా. కేంద్ర ప్రభుత్వమైనా, రాష్ట్ర ప్రభుత్వమైనా అందరూ కూడా ఆ విధంగా వుండవలసిన అవసరం, బాధ్యత, వుంది. "Minor irrigation" లో దుబారా జరుగుతోంది. 'Electricity' లో హెచ్చుగా దుబారా జరుగుతోంది. ఈ సంవత్సరం ఎక్కడికి వెళ్లినా, ప్రజలు పన్నులు కట్టలేక ఒకప్రక్క అవస్థపడుతూ, పెరుగుతున్న ధరలను గురించి ఆందోళన చెందుచున్నారు. కారణం ఏమిటి, ఈ ఆందోళన సామాన్య రైతూ కూలీలలోనే కాకుండా, వుద్యోగస్థులలో కూడా కన్పిస్తోంది. రైతుల విషయం ఆలోచిద్దాం, Land tax విధిస్తున్నాం. నిజంగా ఎవరికి భూమివుందో వారు పన్ను కట్టాలి అంటున్నాం. కాని రైతుకు కావలసినటువంటి marketing facilities కానియ్యండి, ఎరువుల సప్లై విషయం కానియ్యండి, ఇంకా ఏ విధమైనటువంటి సదుపాయములు–నిత్యావసర వస్తువులు చింతపండు, పప్పు, ఉప్పు సక్రమమైన ధరలకు సప్లై చేయగలుగుచున్నామా ? ఆ విధంగా సప్లై చేయలేనప్పుడు వారి దగ్గర ధాన్యాన్ని మాత్రం సరియైన రేటుకు తీసుకొని రాష్ట్రములోనే కాకుండా యితర రాష్ట్రాలకు మనం సప్లై చేస్తున్నాం. వారి బాధలను గూర్చి మాత్రం ఆలోచించుటలేదు. Land కు Tax వేస్తున్నాం "Levy" వసూలు చేస్తున్నా వారికి కంట్రోలు రేటులో వస్తువులు సప్లై చేయుటలేదు. ఉద్యోగులకు జీతాలు పెంచుతున్నాం 10, 20, 50 రూపాయలు పెంచుతున్నాం. వారికి దైనందిన వస్తువులనన్నిటిని సక్రమమైన పద్ధతిలో Marketing Basis లో సప్లై చేయగల్గుతున్నామా అని ఆలోచించాలి. ఆవి కలుగచేసినపుడే వారికి కలుగచేసినప్పుడే వారికి పెంచినటువంటి జీతానికి ఒక విధమైన రూపం వస్తుంది తప్ప అవి సప్లై చేయకుండా ఏదో విధంగా జీతాలు పెంచినట్లు అయితేకాదు. తలసరి ఆదాయం దేశంలో 240 నుంచి 270 రూపాయలకు పెరుగవచ్చు. ఈ ముప్పయి రూపాయల పెరుగుదల మనం ఆలోచించుకుంటే పెద్ద విషయంకాదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టువుంది. సుమారు 437కోట్ల రూపాయలు "Public debt" వుంది. దీనిని ఎట్లా ఖర్చు పెట్టుతున్నాం అని ఆలోచించాలి. Major Project అయినటువంటి నాగార్జునసాగరును National Project క్రింద take up చేయలేని పరిస్థితులలో వున్నాం. దానికి సుమారు 20 కోట్లవరకు ప్రతి సంవత్సరం కేంద్రానికి వడ్డీ కట్టవలసివుంది. మద్రాసు చూసుకొంటే నైవేలీ ప్రాజెక్టుకుగాను కేంద్ర ప్రభుత్వం 40 కోట్లు ఖర్చు పెట్టింది. వాళ్ళ రాష్ట్రానికి తప్పితే మిగతా రాష్ట్రాలకి, వుపయోగంలేదు. నాగార్జునసాగర్ జాతీయ పథకం చేస్తే ఆహారం కొరకు ఇతర దేశాలమీద ఆధారపడవలసిన అవసరంలేకుండా వుంటుంది. అన్నపూర్ణ అయినటువంటి యావద్భారత దేశానికి ఆహారం సప్లయి

చేయగలుగుతుంది. మన కష్టకాలంలో అనవసరమైన ఖర్చు పెట్టడం జరుగుతోంది. దీని ఫలితం వచ్చేసరికి Central debt ఖర్చు అవుతుంది. ఇది Anti etement కాదా? మూడు రాష్ట్రాలలో-మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్రా కాంగ్రేసు ప్రభుత్వాలు వున్నాయి వీటిని కలువనీయకుండా Divide and rule policy apply చేయటం వల్ల అన్యాయం కలుగుతోంది. ఎవరి యిష్టము వచ్చినట్లు వాళ్ళు మాట్లాడుచున్నారు. వీటిని గురించి ఎక్కువగా మాట్లాడకుండా తక్కువగా మాట్లాడటమే మంచిదనే వుద్దేశ్యంతో మన ముఖ్యమంత్రిగారు వున్నారు. సంతోషమే. ఆంధ్రరాష్ట్రములో ఏదో జరుగబోతోంది అన్నట్లు మాత్రం ప్రజలు అనుకొంటున్నారు. ఆ బాధను తీర్చవలసిన అవసరం, బాధ్యత ఉంది. Central Government దగ్గరకు deputation వెళ్ళి రాష్ట్రముయొక్క సమస్యలను తీర్చేలాగాను, Central Government నాగార్జునసాగరును Take up చేయవలసిన అవసరం ఎంతైనావుంది. Technical education కోసం 1.74 కోట్లు ఖర్చు పెట్టుతున్నాం. 34 కోట్లలో 1-74 చాలా తక్కువ అని మనవి చేస్తున్నాను మనం graduates ను produce చేయటానికి ఎక్కువగా ఖర్చు పెట్టుచున్నాం. Technical education కు చాలా తక్కువ ఖర్చు పెటుచున్నాం. క్రాఫ్ట్సమెన్, మోటారు ఫిట్టర్స్ యిటువంటి వాళ్ళకు హైస్కూలులో provision కలుగజేస్తే వాళ్ళు గవర్నమెంటు మీద ఆధార పడకుండా సొంతముగా చేసికొనుటకు అవకాశం వుంటుంది. మా గుంటూరుజిల్లా విషయం చెప్పాలి అంటే విజయవాడ, గుంటూరు, తెనాలి రైలురోటును "రింగు" రూటుగా చేసి విజయవాడ నుంచి గుంటూరుకు, గుంటూరు నుంచి తెనాలికి, తెనాలి నుండి విజయవాడకు వెళ్ళే రైల్వేరూటు ఏర్పాటుచేస్తే అక్కడ వుండేటటువంటి ప్రజలకు ప్రయాణ సౌకర్యములకు అవకాశాలు వుంటాయి. ఇదే విధంగా R. T. C. Bus Conductors గుంటూరు జిల్లాలో ఒక్క ticket కూడా యివ్వకుండా బస్సు నడపడం జరిగింది. అదృష్టవశాత్తు గవర్నమెంటు చక్కటి నిఘావేసి ఆ విధంగా చేసిన conductor ను తీసివేయడం జరిగింది. దానితో యిప్పుడు ఎవరైనా ticket కొట్టవద్దని అంటే నా ఉద్యోగం పోతుంది నాకు నెలకు వచ్చే రు 112 -లు పోతుంది, నేను వీధిలో వుండవలసివస్తుందని conductor express చేస్తున్నారు. అదే విధంగా అన్ని departments లోను నిఘాలను వేసి అక్కడ జరుగుతున్నాటువంటి అక్రమాలను తొలగించిన అవినీతి పోతుంది, departments కు income వస్తుంది కనుక చిత్త శుద్ధితో ప్రభుత్వం ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట):—అధ్యక్షా, ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టిన విధానం, ముఖ్యంగా రంగాలవారికి పెట్టిన ఖర్చు చూస్తే [illegible]వంగా ఎన్ని తప్పులు చేశారని తెలుస్తుంది. పన్నులకు పెంచుతూ అవసరంలేని వాటికి ఎన్నో ఖర్చులు పెట్టారు పోయినసారి వ్యవసాయం క్రింద రూ 300 -లక్షలు వుంటే రూ 208 లక్షల మాత్రమే ఖర్చు పెట్టారు. 94 లక్షల రూపాయల ఖర్చు పెట్టకుండా మిగిచి పెట్టారు, ఆంధ్ర రాష్ట్రం వ్యవసాయం మీద ఆధారపడే రాష్ట్రం అని చెబుతూ, ఆహార ధాన్యాలను పెరిగేగా [illegible] చెబుతూ రూ. 94 లక్షలు

ఎందుకు ఖర్చు పెట్టలేదని కనుక ఆలోచిస్తే సరిగా శ్రద్ధ తీసుకోలేదని చెప్పడానికి వారు యిచ్చిన అంకెలే నిదర్శనం అని మనవిచేస్తున్నాను. అదే విధంగా Animal Husbandry లో cattle development క్రింద రూ 3 లక్షలు మాత్రమే వుంటే రూ 24 లక్షలు ఖర్చు పెట్టారు. ఇది ఉత్పత్తి సాధనమా? రూ 24 లక్షలు ఎందుకు ఖర్చు పెట్టారు? ఈ scheme కు importance వున్నదా? అది నిజంగా ఉత్పత్తికి అవసరమా అని ఆలోచిస్తే యిది కేవలం ఎవరికో interested persons కోరకు ఖర్చు పెట్టబడిందిగాని, శ్రద్ధలో ఆలోచించ లేదు అని మనవిచేస్తున్నాను. అదే ప్రకారంగా Feed and fodder development క్రింద 2 లక్షల, 63 వేలు వుంటే మీరు 14 లక్షల 27 వేలు ఖర్చు పెట్టారు. వాస్తవంగా చెప్పాలంటే మీకు సంబంధంవున్న వ్యక్తులకు సహాయం చేయడానికి, machines కావడానికి తప్ప యిది development కొరకు చేసింది కాదని మనవిచేస్తున్నాను. అదే విధంగా minor irrigation పథకం క్రింద పంచాయితీరాజ్ క్రింద రూ 50 లక్షలు యిస్తే కేవలం 15 లక్షలు మత్రమే ఖర్చు పెట్టారు. ఒక వైపున పంచాయితీ సమితిల్లో జిల్లా పరిషత్తుల్లో minor irrigation క్రింద Bills యివ్వడానికి డబ్బు లేదంటున్నారు. Minor Irrigation లో నడుస్తున్నదంటే మీరు ఎందుకు 53 లక్షల రూపాయలు ఖర్చు పెట్టలేదని అడుగుతున్నాను. అదే విధంగా ఎన్నో పద్దుల్లో P.W.D. లో, జిల్లా పరిషత్తుల్లో, పంచాయితీ సమితిల్లో, యే విధంగా ఆయినా డబ్బు ఖర్చు పెట్టాలనే ఉద్దేశంతో తొందరపాటులో ఖర్చు పెట్టారుగాని, వాస్తవంగా అవసరం వున్న minor irrigation లో డబ్బు ఖర్చు పెట్టకుండా విడిచి పెట్టారు. 1963 వ సంవత్సరలో మా Warangal జిల్లాలో అనకట్టలు తీసుకున్నారు. కాని వాట యొక్క పని యింతవరకు మొదలు పెట్టలేదు. ఎందుకు ఈ విధంగా జరుగుతున్నదని అడుగుతున్నాను. పనుల విధానం చూసినా revised estimates supplementary estimates చూచినా పెద్దలు contractors అనే agents ను పెట్టుకుని వారు లాభా పడడానికి ఈ విధంగా చేస్తున్నారని అర్థం అవుతుంది. 1955 లో Sultanabad లో నక్కల వాగు project ను రూ 2 లక్షల, 30 వేలు ఖర్చు పెట్టి పూర్తి చేసారు. ఆనాడే అక్కడ వున్న రైతాంగం యిది అక్కరకు రాదని చెప్పారు. దాని క్రింద 150 ఎకరాలు మునుగుతుందని, దీని యొక్క estimated ఆయకట్టు 380 ఎకరాలు మాత్రమే అని చెప్పారు. అయినా కాని అది ఎందుకు తీసుకున్నారో తీసుకున్న వారికి మాత్రమే అర్థం కావాలి కాని అక్కడ వున్న ప్రజలకు అది ఎందుకు తీసుకున్నరో అర్థం కావడం లేదు. ఇప్పుడు దీని పరిస్థితి ఏమంటే ఈనాటి వరకు కాలవల పని మొదలు పెట్టలేదు. కేవలం ఆ project క్రింద 15 ఎకరాలు మాత్రమే సాగు అవుతున్నది. 1955 లో యింత ఖర్చు పెట్టి project కట్టి ఈ రోజువరకు దానిని సద్వినియోగం చేయలేకపోయారంటే యిది ప్రభుత్వం యొక్క దుబారా పద్ధతా? ప్రభుత్వం యొక్క శ్రద్ధ లేని పద్ధతా? లేక ప్రభుత్వం రాజకీయంగా ఆశిస్తున్నదా అని అడగవలసివస్తున్నది ఈనాడు

డబ్బు సద్వినియోగం చేయకుండా, యేవిధంగా ఖర్చు అవుతున్నదో సమీకరణ చేయకుండా మీరు చేస్తున్నారు. Revenue శిస్తు ఎక్కువ చేశామంటున్నారు. వాస్తవంగా ఆంధ్రలో కానీయండి, దేశంలో కానీయండి, ఆర్థికమైన సంక్షోభంలోనుంచి ముందుకు పోవాలంటే మనం కష్టపడవలసిన అవసరం వున్నది. ఎన్నో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవలసివున్నది. దానిని ఈనాడు మీరు గమనించేయిది ఎక్కువ చేస్తున్నారా అని అడుగుతున్నాను. ఇది Supreme Court judgment యిచ్చిన దానికి తిరిగి ఏ విధంగానైనా వసూలు చేయాలని మీరు ఆలోచిస్తే అది రైతాంగానికి చాలా నష్టం వస్తుంది. అందులో తెలంగాణా రైతాంగానికి తీవ్రమైన నష్టం అని చెబుతున్నాను. ఈ పన్ను హెచ్చింపువిధానం కనుక ఆలోచిస్తే 5 ఎకరాలు వున్న కుంటలక్రింద ఈనాడు 18,192 వరకు రకం వున్నది. చిన్న చిన్న కుంటల క్రింద రకం మీరు రూ. 35 లు ఎక్కిస్తున్నారు. కాని Krishna barage క్రింద వున్నవాటికి 6 నుంచి 9 రూపాయలు చేస్తే, అది న్యాయమా అని అడుగుతున్నాను. 50, 60 సంవత్సరాలనాటి అనావారీ పద్ధతి ప్రకారం ఈనాడు తిరిగి మీరు హెచ్చిస్తే అది న్యాయం కాదు. ఆనాడు భూమికి రైతుకువున్న సంబంధం ఇప్పుడు లేదు. ఆనాడు భూమి రైతుకు జీవనాధారంగా వుండేది. ఈనాడు మాత్రం భూమి పలువిధాలుగా మాత్రం వుంటున్నదని మనవి చేస్తున్నాను. మీరు భూమియొక్క పద్ధతిని ఆలోచించండి. Hyderabad లో మంత్రులు, పెద్దపెద్ద అధికారులు అంగూరు తోటలువేసి 30, 20 వేలు సంపాదిస్తున్నారు. Delta ప్రాంతంలో మాగాణీ భూముల మీద బాగా సంపాదిస్తున్నారు. గుంటూరు జిల్లాలో పొగాకు, మిర్చి పండించి ఎకరాకు 5 వేలు, 6 వేలు సంపాదిస్తున్నారు. మా తెలంగాణాలో పూర్తిగా బీద భూములు, యిద్దుం జొన్నలైనా పండనటువంటి భూములు వున్నాయి. అక్కడ నల్ల భూముల్లో ఎకరాకు 8 అణాలు, 10 అణాలు, 12 అణాలు రకం వున్నది. కాని తెలంగాణాలో బీద భూములపైన యిప్పటికీ రక్కం రూపాయి, రెండు రూపాయిలు వున్నదని మనవి చేస్తున్నాను. కాబట్టి ఈ శిస్తు హెచ్చింపు యేమాత్రం న్యాయం కాదని మనవి చేస్తున్నాను.

ఈ సంవత్సరం Medical and Public Health క్రింద, leprosy క్రింద 75 survey and educatiooal Centre ను తీసుకుంటున్నారు. ఈ 75 Centres ఆంధ్ర region కు మాత్రమే యిచ్చారు. మా తెలంగాణాకు ఒక్క సెంటరుకూడా యివ్వలేదు. దీనికి కారణం ఏమిటి అని అడుగుతున్నాను. తెలంగాణాలో Mahaboobnagar, Warangal జిల్లాల్లో leprosy and fileria ఒక problem గా తయారైంది. ఈ ఘోరమైన జబ్బుకు ప్రాకుతున్నది. వీటి నిర్మూలనను జాగ్రత్తగా

ఆలోచించాలి. మా వర్ధన్నపేట సమితిలో సుమారు 10, 15 గ్రామాల్లో leprosy and fileria వల్ల ప్రజలు భయానకమైన పరిస్థితుల్లో వున్నారు. ఈ విషయం ప్రభుత్వానికి, Director కు ఎన్నోసార్లు వ్రాశాము. దానికి సమాధానంరాలేదు. మలేరియా ఎరాడికేషన్ ప్రోగ్రామ్ను గురించి తీవ్రంగా ఆలోచించాలి. దాని నిమిత్తం 102 లక్షల రూపాయలు ఖర్చు చేయబడుతున్నది. ఈ శాఖను పునః వ్యవస్థీకరణ చేయాలి. 10, 15 సంవత్సరములలో యీ శాఖ కొంత అభివృద్ధి సాధించిందని చెప్పక తప్పదు. మలేరియా ఎరాడికేషన్ డిపార్టుమెంటు ప్రత్యేకముగా లేకుండ, వానిని హెల్తు డిపార్టుమెంటులో చేరిస్తే మంచిదని చెబుతున్నాను. ఈ రెంటిని జిల్లా స్థాయిలో జిల్లా హెల్తు ఆఫీసరు కంట్రోలులో వుంచాలి. అంతే కాకుండ కలరా, స్మాల్‌పాక్సు వేక్సినేషన్ మరియు రూరల్ డ్రింకింగ్ వాటర్ స్కీముకూడ జిల్లా హెల్తు ఆఫీసరు కంట్రోలులో వుంచాలని మనవి చేస్తున్నాను. అలా చేసినపుడే మలేరియా శాఖ సిబ్బందిని తగ్గించుటకు వీలుంటుందని మనవి చేస్తున్నాను.

The House then adjourned till Half-past-Eight of the Clock on Saturday, the 1st July, 1967.